

జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ పరిటాల శ్రీరామ్
యువ నాయకులు
శింగనమల నియోజక వర్గము
జనహృదయ నేతలు
శ్రీమతి శమంతకమణి,
MLC గారి కుమారుడు,
శ్రీమతి యామినిబాల
MLA గారి తమ్ముడు
మా ప్రియతమ నాయకుడు
శ్రీ బలపనూరు అశోక్ గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ...
శ్రీ బలపనూరు
అశోక్ గారు
శింగనమల
నియోజక వర్గ
సమన్వయకర్త
గుర్రం లక్ష్మీనారాయణ
మారుతినాయుడు
SVS Earth Movers
Suresh Charitable
Trust, Peravali
TNTUC
TNSI
శింగనమల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ప్రజలు


60వ జయంతి
నాన్న...
మీరంటే ఏమిటో తెలుసుకోలేని వయస్సులో మాకు దూరమైనారు.
మేడి పండు ముసుగులో ఉన్న ఈ సమాజంలో మీతో కలసి నడిచిన వాళ్ళ
అభిప్రాయాలు, ఆవేశాలు, ఆందోళనల మధ్య మేము ఎదిగాము.
మీరేమిటో ... ఇంతటి ప్రజాభిమానం ఎలా సాధ్యమో తెలుసుకోవడానికి
మా జీవిత కాలం సరిపోదు.
మీ జ్ఞాపకాలను నెమరు వేసుకోవడంతోనే కాదు ...
మీ స్ఫూర్తిని మా అణువణువునా నింపుకొని ...
మీ ఆశయ సాధనలో మీరు ఆశించిన సమాజం కోసం మేము సాగించే
యత్నాలకు మీ దీవెనలు అందిస్తూ ముందుకు నడిపిస్తారు కదా ... నాన్న
భార్య : శ్రీమతి పరిటాల సునీత
సెర్ప్, స్త్రీ శిశు సంక్షేమ శాఖామాత్యులు
కుమారుడు : పరిటాల శ్రీరామ్
కుమార్తె : డా॥ పరిటాల స్నేహలత కుమారుడు : పరిటాల సిద్ధార్థ

ఆంధ్రజ్యోతి ◆ అనంతపురం
www.andhrajyothy.com
బుధవారం 30 ఆగస్టు 2017


శింగనమల చెరువులో నిమజ్జనం

● కోలాహలం నడుమ గణనాథుడి నిమజ్జనం ● నృత్యాలు చేస్తూ యువత సందడి ● వేషధారణల్లో అలరించిన కళాకారులు ● ఊరేగింపులో మార్మోగిన సౌండ్ సిస్టం, డీజేలు, డప్పు వాయిద్యాలు.. ● భారీ ఎత్తున బాణసంచా పేలుళ్లు.. పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు..

వీడ్కోలు


భక్త జన సంద్రం.. అనంతపురంలోని సప్తగిరి సర్కిల్

అనంతపురం నగర వీధులు మంగళవారం జనసంద్రమయ్యాయి. జై బోలో గణేశ్ మహరాజ్‌కీ జై.. నినాదాలతో మార్మోగాయి. వినాయక చవితి పండుగ రోజు కొలువు దీర్చిన గణనాథులను మంగళవారం ఆటోలు, ట్రాక్టర్లపై ఊరేగించారు. సాయంత్రం నుంచి రాత్రి దాగా కోలాహలంగా సాగిన శోభాయాత్ర అనంతరం వినాయకులను శింగనమల చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు.

సెంటర్‌స్ప్రెడ్‌లో....

నేడు హెచ్చెల్సీకి
నీరు విడుదల

500 క్యూసెక్కుల ప్రకారం ఆంధ్రా వాటా మాత్రమే..

మూడు చోట్ల నిల్వకు ప్రణాళిక

సెప్టెంబర్ 5 నుంచి కర్ణాటక వాటా..

తాగునీటి అవసరాలకే వాడాలని నిర్ణయం

ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి అమలు..

జిల్లాలో ఓ వైపు తాగునీటికి గండం పొంచి ఉంది. మరోవైపు సాగుకు సమయం ఆసన్నమయింది.. వరుణుడు కరుణ చూపలేదు.. తుంగభద్ర జలాశయం నుంచి హెచ్ఎల్‌సీకి బుధవారం నీరు విడుదల చేయనున్నట్లు బోర్డు అధికారులు ప్రకటించారు.

వివరాలు 12లో...



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, చిత్రంలో మంత్రి పరిటాల సునీత, కలెక్టర్ వీరపాండ్యన్

ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరులో
అవకతవకలు

- సాగు విస్తీర్ణానికి పరిహారం ఇవ్వలేదు
- కొందరికి తక్కువ.. మరికొందరికి ఎక్కువ జమ..
- తాగునీరు, పశుగ్రాసం ఇబ్బందులు తొలగించండి
- శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో అక్రమాలు
- ఇన్‌చార్జి మంత్రి ఎదుట పలువురు ప్రజాప్రతినిధుల ఏకరువు

6లో

6 నుంచి జలహారతి

ప్రజల వద్దకు పార్టీ పథకాలు

- మూడో వారం నుంచి ఇంటింటికీ టీడీపీ
- జన్మభూమిలో ప్రజాసమస్యల పరిష్కారం
- పేరూరు, బీటీపీ పూర్తి చేస్తాం

- జిల్లా సమన్వయ కమిటీలో ఇన్‌చార్జి మంత్రి దేవినేని ఉమా
- హాజరైన మంత్రి పరిటాల సునీత, ఇతర ప్రజాప్రతినిధులు

6


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు దేవినేని, సునీత తదితరులు

కారులో ప్రియురాలి హత్య
తనకల్లు పోలీసు స్టేషన్‌లో లొంగిపోయిన ప్రియుడు.. తనలాగా ఇతరులు మోసపోకూడదని చంపినట్లు వెల్లడి 7

నేడు రాప్తాడు నియోజకవర్గంలో ముగ్గురు మంత్రుల పర్యటన

పేరూరు ప్రాజెక్టు సందర్శన
పరిటాల రవీంద్రకు నివాళులు..
పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు



మంత్రులు దేవినేని ఉమ, కాలవ, పరిటాల సునీత

అనంతపురం అర్బన్: రాప్తాడు నియోజకవర్గంలో బుధవారం ముగ్గురు మం త్రులు సుడిగాలి పర్యటన చేయనున్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, భారీనీటిపారుదలశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు, స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీతతో పాటు ఎంపీ నిమ్మల కిష్టప్ప, పార్టీ జిల్లా అధ్యక్షుడు, పెనుకొండ ఎమ్మెల్యే బీకే పార్థసారథి, జడ్పీ చైర్మన్ చమన్‌సాబ్ పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. పేరూరు డ్యాంను సందర్శించడంతో పాటు రామగిరి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఎగువపల్లిలో రూ. 5 లక్షలతో ని ర్మించిన ఆర్‌ఓ వాటర్ ప్లాంటు , నసనకోటలో రూ. 2 కోట్లతో నిర్మించిన రోడ్డు, ఆర్. కొత్తపల్లిలో రూ. 90 లక్షలతో నిర్మించిన రెండు రోడ్లు, పీర్ల చావిడి ప్రారంభించనున్నారు. అక్కడే కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తారు. రామగిరి టీడీపీ కార్యాలయంలో పరిటాల రవీంద్ర 60వ జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు. రూ. 50 లక్షలతో రామగిరిలో నిర్మించిన కార్మిక భవనాన్ని ప్రారంభిస్తారు. రామగిరి, కందికుంట, ముక్తాపురం గ్రామాల్లో రూ. 21 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించనున్నారు. ముక్తాపురంలో రూ. 50 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ భవనం ప్రారంభిస్తారు. ముక్తాపురంలోని ఎన్‌టీఆర్ విగ్రహం ఎదుట ఆ కాలనీ ప్రజలు ఏర్పాటు చేస్తున్న పరిటాల రవీంద్ర జయంతి వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయనున్నారు. ఇలా రాప్తాడు నియోజకవర్గంలో బుధవారం మంత్రుల బృందం సుడిగాలి పర్యటన చేయనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి సునీత, పరిటాల శ్రీరామ్ పర్యవేక్షిస్తున్నారు.

మంత్రి కాలవకు సీఎం అభినందనలు





కాలవకు స్వీట్లు తినిపిస్తున్న నారా లోకేష్, చంద్రబాబునాయుడు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: సమాచార, గ్రామీణ గృహనిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందనలు తెలిపారు. నంద్యాల ఉప ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసి పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయానికి కృషి చేసినందుకు సీఎం ఆయనను అభినందించారు. అమరావతిలో మంగళవారం ఆయన మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆయనకు స్వీటు తినిపించి అభినందించారు. ఇదే సందర్భంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడా మంత్రి కాలువకు స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం సప్తగిరిసర్కిల్: సెప్టెంబర్ 12న హిందీ దివస్ (హిందీ భాషా దినోత్సవం)ను పురస్కరించుకుని జిల్లాలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు హిందీలో వ్యాసరచ న పోటీలు నిర్వహించనున్నట్లు డీఈఓ లక్ష్మీనారాయణ మం గళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 6,7,8,9,10 తరగతుల విద్యార్థినీవిద్యార్థులకు జూనియర్, సీనియర్ వి భాగాల్లో పోటీలు నిర్వహించనున్నామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు సెప్టెంబర్ 3వ తేదీలోగా హిందీసేవాసదన్ కార్యాలయంలో నేరుగా గానీ, 9848783787, 991285 8009 నెంబర్ల ద్వారా పేర్లు నమోదుచేసుకోవచ్చునన్నారు. జూనియర్ , సీనియర్ విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచి న వారికి రూ.1016, ద్వితీయ స్థానంలో నిలిచినవారికి రూ. 816, తృతీయస్థానంలో నిలిచిన వారికి రూ.516లతోపాటు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

జగన్ ఆత్మవిమర్శ చేసుకోవాలి

ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి



మాట్లాడుతున్న ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్: నంద్యాల ఓటమితోనైనా ప్రతిపక్షనేత వైఎస్ జగన్ ఆత్మవిమర్శ చేసుకోవాలని ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి హితబోధ చేశారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జగన్ ఆలోచన, వ్యవహారశైలి వల్లనే ప్రజల్లో మార్పు వచ్చిందన్నారు. బహిరంగ సభల్లో జగన్, రోజా, శిల్పాసోదరులు మాట్లాడిన తీరు ప్రజలను ఆలోచింపజేసిందన్నారు. అలాంటి వారికి ఓట్లేసి గెలిపిస్తే తరువాత మన సంగతేమిటని ప్రజలు ఆందోళన చెందారన్నారు. పార్టీ అధినేతగా ఉన్న జగన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదిరిగా నంద్యాలలో ప్రచారానికి తెరలేపారన్నారు. అయినా ప్రజలు ఆయనను తిరస్కరించారన్నారు. ఓడిపోయిన తర్వాత కూడా నంద్యాలలో డబ్బు ప్రభావంతో ఓడిపోయామంటూ ప్రజలను చిన్నచూపు చూడడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. వైసీపీ తరపున డబ్బు ఖర్చుపెట్టలేదని గుండెమీద చేయివేసుకుని చెబుతారా అని ప్ర శ్నించారు. విద్వేషంతో మాట్లాడడం సరికాదన్నారు. ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు. గెలిస్తే ఒక మాట.. ఓడితే మరో మాట మాట్లాడి ఇతరులపై నిందలు వేయడం మంచిది కాదన్నారు. అభివృద్ధి పథకాలు, సీఎంపై నమ్మకం, భూమా కుటుంబంపై సానుభూతి టీడీపీ భారీ మెజార్టీతో గెలుపొందడానికి కారణాలని చౌదరి తెలిపారు.

గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి

అనంతపురం కలెక్టరేట్: కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి జేసీ రమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్, డీఆర్‌ఓ మల్లీశ్వరి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ రమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్ మాట్లాడుతూ గ్రాంధిక భాషలోని తెలుగును అందరికీ అర్థమయ్యే విధంగా వ్యవహారిక భాషలో అందించిన మహానీయుడు గిడుగు రామ్మూర్తి అని కొనియాడారు. ఆయన కృషి వల్లనే ప్రస్తుతం అందరూ సరళంగా తెలుగు చదివేందుకు వీలు కలుగుతోందన్నారు. అనంతరం కలెక్టరేట్ ఉద్యోగి, కవి మధురశ్రీని జేసీ,జేసీ-2,డీఆర్‌ఓ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ విజయలక్ష్మితో పాటు కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మారెమ్మ జాతర

గుత్తిరూరల్: మండలంలోని ధర్మాపురం గ్రామంలో మంగళవారం ఘనంగా మారెమ్మ అమ్మవారి జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని 11 రోజుల తరువాత జాతర నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అమ్మవారకి బోనాలతో ఊరేగింపుగా వెళ్లి పుసుపు, కుంకుమ, గాజులను సమర్పించి ప్రత్యేక పూజలుచేసి మొక్కులు తీర్చుకున్నారు. మ ధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిచారు. భక్తులు పెద్ద పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.


మారెమ్మ అమ్మవారు

తాగునీటి సరఫరాపై గరంగరం

సమావేశంలో కౌన్సిలర్ల ధ్వజం..

గుత్తి: వార్డుల్లో తాగునీటి సరఫరా సక్రమంగా జరగటం లేదని అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ కౌన్సిలర్లు అధికారులపై మండిపడ్డారు. స్థానిక పురపాలక సంఘం సాధారణ సమావేశం మంగళవారం కమిషనర్ ఇబ్రహీంసాబ్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ తులశమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాను చదివి వినిపిస్తుండగా వార్డుల్లోని ప్రజలకు తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని ప్రజలకు సమాధానం చెప్పలేక పోతున్నామని కౌన్సిలర్లు కళ్యాణి, జరినా, రాజేశ్వరి అధికారులను నిలదీశారు. ప్రస్తుతం తరచూ పైప్‌లైన్లకు పగుళ్లు ఏర్పడటం, బోర్లలో నీటి శాతం తగ్గుతుండటంతో సమస్య ఉత్పన్నమైందని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని ఏఈ శ్రీకాంత్ సమాధానం ఇచ్చారు. 4వ వార్డు సూరసింగనపల్లిలో నీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారని, బోర్లను ఎందుకు మరమ్మతు చేయడం లేదని కౌన్సిలర్ రమేశ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అక్కడ ఎనిమిది బోర్లు ఎండిపోయాయని ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని సమాధానం ఇస్తుండగా పంపుతున్న రెండు ట్యాంకర్లు ప్రజలకు సరిపోవడం లేదని అదనపు ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ డిమాండ్ చేయడంతో సత్వరమే చర్యలు చేపడతామని డీఈ సమాధానం ఇచ్చారు.


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ తులశమ్మ,కమిషనర్ ఇబ్రహీంసాబ్

14వ వార్డులో ఉర్దూ పాఠశాల వద్ద రూ. 9 లక్షలు వెచ్చించి ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించారు, ఇం త వరకు ట్యాంకు ద్వారా నీటిని సరఫరా చేయక పోవడంతో అది నిరుపయోగంగా మారింది ఏమీ చర్యలు తీసుకుంటున్నారని కౌన్సిలర్ షఫి ప్రశ్నించారు. ఓవర్‌హెడ్‌కు సరఫరా చేసేటంత నీళ్లు రావడం లేదని, త్వరలోనే ట్యాంకు నీటిని నింపి ప్రజలకు సరఫరా చేస్తామని డీఈ శేఖర్ సమాధానం ఇచ్చారు. పందుల నివారణపై తీసుకున్న చర్యలు చెప్పాలని కౌన్సిలర్లు రాజేశ్వరి, హసినా అధికారులను ప్రశ్నించారు. పందుల య జమానులకు నోటీసులు జారీ చేశామని శాఖా పరం గా త్వరలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఇబ్రహీంసాబ్ సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో ఆర్వో మంజునాథ్‌గౌడ్, టౌన్ ప్లానింగ్ అధికారి మాబుజాన్, ఆర్ఐ ఎర్రిస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బాచుపల్లిలో పొలం పిలుస్తోంది

గుత్తిరూరల్: మండలంలోని బాచుపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏడీఏ వెంకటసుబ్బారెడ్డి, ఏఓ వెంకటరాముడు నిర్వహించారు. గ్రామంలోని వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. వేరుశనగకు పచ్చదోమ, పచ్చ పురుగు ఆశించిందన్నారు. పచ్చపురుగు నివారణకు ఇమామెక్సిన్, ఎన్జోమేట్ ఒక లీటరు నీటిలో ఒక మిల్లీలీటర్ మందును కలిపి పిచికారి చేయాలన్నారు. పచ్చదోమ నివారణకు ఒక గ్రాము అస్ఫేట్‌ను ఒక లీటర్‌లో కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

గుంతకల్లుటౌన్: స్థానిక రాజేంద్రనగర్‌లోని అనురాగ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, అమృతవర్షిణి బాల కల్యాణ ఆశ్రమంలోని విద్యార్థులకు పట్టణానికి చెందిన యువకులు రామాంజినేయులు, చంద్రమౌళి మంగళవారం సాయం త్రం దుప్పట్లను అందజేశారు. రు. 10 వేల విలువ చేసే వృద్ధులకు దుప్పట్లను, విద్యార్థులకు నోటు పుస్తకాలు, దు ప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెం దిన యువకులు పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్లకు సన్మానం

గుత్తి: పట్టణంలోని సిండికేట్ బ్యాంకు మేనేజర్ నాగేంద్రను మంగళవారం ఖాతాదారులు, రైతులు ఘనంగా సన్మానించారు. సకాలంలో అన్ని రకాల ప్రభుత్వ రుణాలతో పాటు రైతులు పంట రుణాలను అందజేశారని పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఖాతాదారులు శ్రీనివాసులు, అమర్, జయరాముడు, వెంకటేశ్వరరెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

వాడుక భాషా పితామహుడు గిడుగు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

గుంతకల్లు: తెలుగు వాడుక భాషను సర్వ వ్యాప్తం చేయడానికి నిరంతరం కృషిచేసిన మహానుభావుడు గిడుగు రామ్మూర్తి పంతులని వక్తలు పేర్కొన్నారు. గిడుగు జయంతిని పురస్కరించుకుని గుంతకల్లు, గుత్తి పట్టణాల్లో వివిధ సంఘాలు, కళాశాలల్లో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాలను నిర్వహించారు. పట్టణంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో గిడుగు చిత్రపటానికి పూల మాలను వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాధికారి పీ లక్ష్మినారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవహారిక తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులని శ్లాఘించారు. గ్రాంధిక భాషలో నిష్ణాతుడైనప్పటికీ పామరులకు సైతం అర్థమయ్యే వ్యవహారిక భాషను ఆయన ప్రోత్సహించారన్నారు. ఆయన కృషి కారణంగానే తెలుగు భాష ప్రస్తుతం ఇంత సరళంగా ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో రిటైర్డు ఎంఈఓ చెన్నారెడ్డి, లైబ్రరీ సిబ్బంది హేమలత, ప్రభాకర్, పాఠకులు పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: స్థానిక శ్రీ శంకరానంద గిరిస్వామి డిగ్రీకళాశాలలో మంగళవారం తెలుగుభాష దినోత్సవాన్ని నిర్వహించారు., ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్కే నాయుడు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి తెలుగుభాషకు చేసిన సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. అలాగేశారదా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీ భారతీసాహితి సమితి ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సమితి అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.


గిడుగు చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

గుంతకల్లురూరల్: మండల పరిధిలోని నరసాపురం, జడ్పీఉన్నత పాఠశాలలో తెలుగుభాష దినోత్సవాన్ని, జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీఈటీ విజయ, తెలుగు ఉపాధ్యాయులు గోవిందప్ప, ఇంటర్‌నేషన్ అథ్లెట్ రామచంద్రను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుత్తిరూరల్: మండలంలోని ఊటకల్లు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కుళ్లాయిబాబు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పామిడి: స్థానిక టంగుటూరి చిన్నప్ప శెట్టి ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాషదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుపండితులు తిరుపతయ్య మాట్లాడుతూ పక్క రాష్ట్రాల్లో మాతృభాషకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మాతృభాష తెలుగుకు ప్రాధాన్యం కొరవడటం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుత్తి: రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో గుత్తి ఆర్‌ఎస్‌లో గుడ్‌విల్ పాఠశాలలో మంగళవారం గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా రాయలసీమ విమోచన సమితి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగులెస్సా అన్నారు. దేశంలో హిందీ భాష తరువాత అత్యధికంగా మాట్లాడేది తెలుగ భాష అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఎస్ నాయకులు సీతారాం, శ్రీకాంత్, పాఠశాల నిర్వాహకులు యోగేందర్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్

localguide



కూరగాయల ధరలు

కిలో.. టమోట రూ. 30, మిరప రూ. 20, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 30, బెండకాయ రూ. 20, క్యారెట్ రూ. 40, ఉల్లిగడ్డ రూ. 30

సినిమా గైడ్

గుంతకల్లు

వాసవి : జయ జానకి నాయక
చైతన్య : అర్జున్‌రెడ్డి
కేపీఎస్: నేనే రాజు నేనే మంత్రి

గుత్తి

అమృత్: నేనే రాజు నేనే మంత్రి
కేపీఎస్ : జయ జానకి నాయక

పామిడి

మంజు: ఆనందో బ్రహ్మ
హనుమాన్ : జయ జానకి నాయక

ఘనంగా అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలు

గుంతకల్లుటౌన్: సినీనటుడు అక్కినేని నాగార్జున 58వ జన్మదిన వేడుకలను మంగళవారం అక్కినేని నాగార్జున టౌన్ వైడ్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మస్తానయ్య దర్గాలో అక్కినేని నాగార్జున పేరట ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో అక్కినేని నాగార్జున టౌన్ వైడ్ అభిమానుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం శివాజీరావు, టీఎస్‌కే బాష, అధ్యక్షుడు వీరేష్‌బాబు, ఉపాధ్యక్షుడు దస్తగిరి, కార్యదర్శి నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.

రికార్డుల తయారీలో బీజీబీజీ

గుంతకల్లురూరల్: మండల పరిధిలో ఎన్‌ఆర్‌ఈ జీఎస్ కింద జరిగిన వివిధ పనులకు సంబంధించిన రికార్డులను తయారీ చేయడంలో ఉపాధిహామీ సాంకేతిక నిపుణులు, క్షేత్ర స్థాయి సిబ్బంది స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బీజీ బీజీగా ఉన్నారు. మూడేళ్ల నుంచి జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించిన రికార్డులను తయారీ చేయడంలో బీజీ బీజీగా ఉన్నట్లు క్షేత్రస్థాయి సిబ్బంది తెలిపారు.

1 నుంచి పింఛన్ల పంపిణీ

గుంతకల్లురూరల్: మండల పరిధిలో ప్రతి నెల వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పంపిణీ చేసే పింఛన్లు సెప్టెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకూ పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ శంకర్ మంగళవారం తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ 24 పంచాయతీ పరిధిలలోనూ 24 మంది అధికారులను నియామకం చేసినట్లు తెలిపారు.

అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలి

గుంతకల్లురూరల్: అర్హులైన నిరుపేదలందరికీ ఎన్టీఆర్ గృహాల నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా నాయకుడు శ్రీనివాసరాజ్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఒక్క పేదవాడికి ఎన్టీఆర్ గృహ నిర్మాణం పూర్తి చేసి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. అనంతరం డీటీ రమేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం మహేంద్ర, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు మ హేశ్, పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పొట్టేలు మాయం: పోలీసులకు ఫిర్యాదు

గుంతకల్లురూరల్: మండల పరిధిలోని దోసలుడికి గ్రామానికి చెందిన నాగభూషణం తాను ఆటోలో ఉంచిన పొట్టేలును ఎవరో దొంగిలించారంటూ కసాపురం పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. సోమవారం పత్తికొండ సంతకు వెళ్లిన నాగభూషణం రూ. 4,300లకు ఓ పొట్టేలును కొని స్వగ్రామానికి తరలించడానికి దోసలుడికి గ్రామానికి చెందిన ఆటోలో ఉంచాడు. తాను అల్పహారం తినడానికి వెళ్లి వచ్చే సరికి పొట్టేలు లేక పోవడంతో ఆటో డ్రైవర్‌ను అడిగితే తనకు తెలియదన్నాడని ఆటో డ్రైవర్‌పై ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.



రేపు మండల మీట్

పామిడి: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రమేశ్‌నాయక్ మంగళవారం ఒక ప్రకటలో తెలిపారు. మండలంలోని పలు శాఖల ప్రగతి, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి అధికారులు సమావేశానికి తప్పక హాజరుకావాలని కోరారు.



పోరాడైనా నీటిని సాధించుకుందాం..

- సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్

గుంతకల్లుటౌన్: పోరాడైనా కృష్ణాజలాల నీటిని సాధించుకుని మండలంలోని చెరువులను నింపుకుందామని సీపీఐ జిల్లా కార్యదర్శి డీ జగదీష్ పేర్కొన్నారు. పట్టణంలోని బీరప్ప కల్యాణ మండపంలో మంగళవారం కృష్ణా జలాలను మండలంలోని చెరువులకు, ఆయకట్టుకు ఇవ్వాలని రైతు సదస్సు నిర్వహించారు. రైతు నాయకుడు మందాలప్ప అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు సీపీఎం జిల్లా కార్యదర్శి జగదీష్, మండలంలోని రైతు నా యకులు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మా జీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హంద్రీనీవా కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి హ యాంలో కాలువ నిర్మాణ పనులు ప్రారంభించారన్నారు. దోనిముక్కల గ్రామం నుంచి అయ్యవారిపల్లి గ్రామం వరకు ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలోని చెరువులకు నీరు ఇవ్వాలని హంద్రీనీవా కార్యాలయం, అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కొనకొండ్ల రోడ్డులోని మారెమ్మకట్ట వద్ద గాని, రాగులపాడు వద్ద లిఫ్ట్ ఏర్పాటుచేసి చెరువులకు నీ రు ఇవ్వాలని డిమాండ్ చేశా రు. పార్టీలకు అతీతంగా ఉద్యమించాలన్న ఉద్దేశ్యంతో ఈ సదస్సు ఏర్పాటు చేశామన్నారు. హామీల అమలు కోసం సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్షలు, నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బీ గోవిందు, పట్టణ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేశ్, నాయకులు ఎస్ఎండీ గౌస్, అబ్దుల్ వాహాబ్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఓబులేశు, రైతు నాయకులు టీసీ నారాయణరెడ్డి, పాలమల్లికార్జున, కదిరప్ప, జయరామిరెడ్డి, జయన్న, కొట్టాల సురేష్, బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీ జగదీష్

'బాల్య వివాహాలను అరికట్టేందుకు పాటుపడాలి'

గుత్తి: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని తహసీల్దారు విజయకుమారి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం ఉదయం బాల్య వివాహాల నిరోధక చట్టం-2006పై మండల స్థాయి అధికారులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సుగుణమ్మ, ఎంపీఈఓ జలజాక్షి, వైద్యుడు శ్రీనివాసబాబు, ఎంఈఓ వేణుగోపాల్, డిప్యూటీ తహసీల్దారు మునివేలు తదితరులు పాల్గొన్నారు.

జిప్సం పంపిణీ

గుత్తిరూరల్: మండలంలోని కరిడికొండ, బాచుపల్లి గ్రామాల రైతులకు మంగళవారం జిప్సంను ఏడీఏ వెంకట సుబ్బారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు వంద శాతం రాయితీతో జొన్న, పెసరను అందిస్తోందన్నారు. 50 మంది రైతులకు ఉచితంగా పంపిణీ చేశామన్నారు.

సిబ్బందిని తగ్గించే యోచన మానండి

రైల్వే డీజిల్ షెడ్‌లో కార్మికులు, ఉద్యోగుల ధర్నా

గుంతకల్లు: రైల్వే డీజిల్ షెడ్లలో పోస్టులను సరండర్ చేసే ఆలోచనను పక్కనపెట్టాలని రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు డి మాండ్ చేశారు. మంగళవారం ఉదయం స్థా నిక రైల్వే డీజిల్ షెడ్‌లో కార్మికులు, ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ డివిజన్ అదనపు కార్యదర్శి మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ గుంతకల్లు-నంద్యాల లైన్ విద్యుద్దీకరణ పూర్తయినందున గుత్తి డీజిల్ షెడ్‌లో తొమ్మిది, గుంతకల్లు షెడ్‌లో ఎనిమిది పోస్టులను రద్దుచేయడానికి రైల్వే బోర్డు సిద్ధపడిందని ఆరోపించారు. విద్యుద్దీకరణ జరిగినంత మాత్రాన డీజల్‌షెడ్‌లో పని తగ్గిపోదని, పోస్టులను రద్దుచేస్తే ఉద్యోగులు, కార్మికులపై పనిభారం పెరిగిపోతుందని తెలిపారు. వెంటనే ఈ ఆలోచనను ఉపసంహరించుకోకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డీజిల్ షెడ్ బ్రాంచ్ చైర్మన్ సుధాకర్, కార్యదర్శి శ్రీనివాస శర్మ, శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ, ఆలం, ర మణారెడ్డి, ఓబు శపతి, తదితరులు పాల్గొన్నారు.



కసాపురంలో లడ్డూ కౌంటర్ గంటపాటు మూసివేత


భక్తులకు అసౌకర్యం: స్టాక్ లేకపోవడం వల్లే: ఈఓ

గుంతకల్లురూరల్: కసాపురం నెట్టి కంటి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న లడ్డూ ప్రసాదం కౌంటర్‌ను మంగళవారం ఉదయం గంటసేపు మూసివేశారు. దీంతో భక్తులు లడ్డూ కోసం చాలాసేపు ఎదురు చూసి వెనుదిరిగిపోయారు. మరికొందరు అలాగే వేచి చూశారు. లడ్డూ స్టాక్ లేదని చెప్పిన ఆలయ ఉద్యోగి కౌంటరును మూసివేయడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

ఈ విషయంగా ఆలయ ఈఓ ముత్యాలరావును అడుగ్గా లడ్డూ స్టాక్ అయిపోయినందుకే ఉద్యోగి కౌంటరును మూయడం జరిగిందని, వెంటనే తెరిపిస్తామన్నారు. గంట తరువాత లడ్డూ కౌంటర్‌ను తెరవడంతో భక్తులు యథాప్రకారంగా ప్రసాదాలను కొనుగోలుచేశారు.


కౌంటర్ వద్ద వేచివున్న భక్తులు





ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరులో అవకతవకలు

సాగు విస్తీర్ణానికి పరిహారం ఇవ్వలేదు

కొందరికి తక్కువ.. మరికొందరికి ఎక్కువ జమ..

తాగునీరు, పశుగ్రాసం ఇబ్బందులు తొలగించండి

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో అక్రమాలు

ఇన్‌చార్జి మంత్రి ఎదుట పలువురు ప్రజాప్రతినిధుల ఏకరువు





సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమా, హాజరైన ప్రజాప్రతినిధులు,

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలో గత ఏడాదికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరులో అవకతవకలు జరిగాయని జిల్లా ఇన్‌చార్జి మంత్రి దేవినేని ఉ మామహేశ్వరరావు దృష్టికి పలువురు ప్రజాప్రతినిధులు తీసుకువెళ్లారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లకుండా జాబితా తయారుచేయడం మూలంగానే ఇదంతా జరిగిందని ఆరోపించారు. తాగునీరు,పశుగ్రాసం ఇబ్బందులు తొలగిందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత, విప్ యామినీబాల, కలెక్టర్ వీరపాండ్యన్‌తోకలిసి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల్లో సంక్షేమ పథకాలు, వివిధ రకాల పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... జిల్లాకు గతఏడాది రూ.1032 కోట్ల ఇన్‌పుట్‌సబ్సిడీ మంజూరు చేవామన్నారు. కష్టకాలంలోనూ అంతటి స్థాయిలో సీఎం చంద్రబాబునాయుడు సొమ్ము మంజూరు చేశారన్నారు. అదే రీతిలో అర్హులైన రైతులకు పరిహారం మంజూరు చేసేలా చూడాలన్నారు. మిస్‌మ్యాచ్చెస్‌పై రెండు వారాల్లో సమగ్ర విచారణ చేసి అర్హులకు న్యాయం చేయాలన్నారు. జిల్లాలో తాగునీటి కి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇందు కోసం ఎంత ఖర్చయినా భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పశుగ్రాసం కొరత లేకుండా ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకుని తగు చర్యలు చేపట్టాలన్నారు. పేదోడి సొంతింటి కల నేరవేర్చేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో అనంత అగ్రస్థానంలో ఉండేలా చేయాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వీడాలన్నారు. జిల్లాలో నీటితో నిండిన 24వేల ఫారం పాండ్స్ వద్ద జలహారతి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి ప్రజలను భాగస్వామ్యులను చేయాలన్నారు. రాయదుర్గం తరహాలోనే జిల్లా అంతటా మొక్కలు నాటి వాటిని బతికించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ.... జిల్లాలో ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరులో అనేకమంది అర్హులైన రైతులకు అన్యాయం జరిగిందన్నారు. నిర్దేశించిన మొత్తంలో కొందరికి తక్కువ, మరికొందరికి ఎక్కువ మొత్తం జమయిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేసి అర్హులైన రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీఏబీఆర్ నుంచి అనంతపురం అర్బన్‌కు వచ్చేనీటిని అనంతపురం రూరల్ ప్రాంతాల ప్రజలకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో కొన్నేళ్లుగా తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విప్ యామినీబాల మాట్లాడుతూ... శింగనమల గత తహసీల్దార్ చేసిన అక్రమాలపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత మూలంగా పనులు ముందుకు సాగడం లేదన్నారు. ఇళ్ల పట్టాల మంజూరు కోసం చర్యలు తీసుకోవాలన్నారు. హిందూపురం ఎంపీ నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ... శ్రీరామిరెడ్డి పథకం ఒక పనికిరాని పథకమన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాసిరకంగా పైపులైన్లు వేసినందునే గ్రామాలకు నీరు సరఫరా కావడం లేదన్నారు. శ్రీరామిరెడ్డి పథకం కింద పలు గ్రామాలకు నీరు సరఫరా చేస్తున్నామని సంబంధిత అధికారి చెప్పడంపై స్పందిస్తూ..క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళదామని, నెల, పక్షం రోజులకోసారి కూడా నీరిచ్చే పరిస్థితి లేదన్నారు. మరికొన్ని గ్రామాలకయితే అసలే నీళ్లిచ్చే పరిస్థితి లేదన్నారు. ఇందుకు ఇన్‌చార్జి మంత్రి స్పందిస్తూ... శ్రీరామిరెడ్డి పథకం కింద రూ.400 కోట్లు ఏఏ పనులకు ఖర్చు పెట్టారో లెక్క లు చూపాలన్నారు. గత అక్రమాలపై ఇంకెన్ని సంవత్సరాలు విచారణ చేస్తారని సంబంధిత అధికారిని ప్రశ్నించారు. విచారణ పూర్తి చేసి సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సీజన్‌లోనూ జిల్లాలో తాగునీరు, పశుగ్రాసానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఆయన ఆరోపించారు. పశువులకు అవసరమైనంత పశుగ్రాసం సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ వీరపాండ్యన్ జోక్యం చేసుకుని సీఆర్ఎఫ్,నాన్‌సీఆర్ఎఫ్ కింద అడిగిన నిధుల కంటే తక్కువగా మంజూరు చేయడం మూలంగా సమస్య వస్తోందన్నారు. సీఆర్ఎఫ్ కింద రూ.20 కోట్లకు గాను రూ.11 కోట్లు, నాన్‌సీఆర్ఎఫ్ కింద రూ.26 కోట్లకు గాను రూ.4.55కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. ఆ నిధులన్నీ ఖర్చు చేశామన్నారు. నిధుల మంజూరుకు ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఆ మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి మంత్రి హామీ ఇచ్చారు. గత ఏడాది 67 మంది గోపాల మిత్రలను అనవసరంగా తొలగించారన్నారు. సంబంధిత అధికారి ఏకపక్షంగా వ్యవహరించి 15 ఏళ్లుగా పనిచేస్తున్న వారిని రికార్డులు సరిగా లేవనే కారణం చూపుతూ నిర్దాక్షిణ్యంగా తొలగించారన్నారు. ఆ అధికారి ప్రజాప్రతినిధులనుకూడా లెక్కచేయకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. త్రిసభ్య కమిటీ సభ్యులు కూడా గోపాల మిత్రలను అన్యాయంగా తొలగించారని స్పష్టం చేసిందన్నారు. విచారణ దశలోనే వారి స్థానంలో 30 మంది కొత్త వారిని నియమించి కొత్తసమస్యలు తెచ్చారన్నారు. ఇందుకు ఇన్‌చార్జి మంత్రి స్పందిస్తూ... చిన్న చిన్న ఉద్యోగులను అనవసరంగా ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. మరోమారు ఆరోపణలు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. ఎమ్మెల్యే బీకే పార్థసారథి మాట్లాడుతూ... చిత్తూరు, హైదరాబాద్‌లో మంచి జాతిపశువులు ఉండగా... హర్యానా, తమిళనాడు నుంచి పశుసంవర్ధక శాఖ అధికారులు మేలురకం పశువుల పేరుతో తీసుకువస్తున్నారని ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అంతదూరం నుంచి తీసుకురావాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఆ విధానానికి స్వస్తి చెప్పాలని జేడీని మంత్రి ఆదేశించారు. పెనుకొండలో సర్‌ఫేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించినా ఇప్పటివరకు మంజూరు చేయలేదన్నారు. సంబంధిత అధికారులు అనవసరంగా ఏదో ఒక కొర్రీ పెడుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. నీరు-చెట్టు నిధుల కింద వెంటనే ట్యాంకు మంజూరు చేయాలని ఇన్‌చార్జి మంత్రి కలెక్టర్‌ను ఆదేశించారు. జిల్లాలో ఆరునెలల చిన్న మొక్కలు నాటినందునే అవి బతకడం లేదన్నారు. సిరికల్చర్ రైతులకు షెడ్లు మం జూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభు త్వం ఆధ్వర్యంలో ఇళ్ల మంజూరు కోసం సర్వే చేస్తున్నారని, అందులో ద్విచక్రవాహనం, సెల్ ఫోన్లు తదితర వస్తువులు ఉన్న వారు అర్హులు కారని చెబుతున్నారని, ఇది ఎంతవరకు వాస్తవమన్నారు. ఇందుకు కలెక్టర్ వీరపాండ్యన్ స్పందించారు. ప్రజాసాధికారసర్వే ఆధారంగా ఇళ్లులేని వారికి కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేసేందుకు సీఎం ఆదేశించారన్నారు. ప్రస్తుత కాలంలో సెల్ ఫోన్, ద్విచక్రవాహనం వాడకం సర్వసాధారణమని, ఆ నిబంధలు సడలించేలా చూస్తామని సీఎం చెప్పారన్నారు. మరో రెండు రోజులు సర్వేలో ఇంటి కోసం పేర్లు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. అర్హులైన వారి పేర్లు ఎక్కించేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లోని తాగునీటి సరఫరా బిల్లులు చెల్లించేలా చూడాలన్నారు. తన నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికే పరిహారం జమ చేశారన్నారు. మిగతా వారికి అన్యాయం చేశారన్నారు. ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి మాట్లాడుతూ.. బీడు భూములున్న రైతులకు వేలాది రూపాయలు పరిహారం ఇచ్చారని, నిజంగా పంటలు వేసిన వారికి ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. అధికారుల కాకి లెక్కల మూలంగానే ఇదంతా జరిగిందన్నారు. దీన్ని సరిచేసి అర్హులైన రైతులకు పరిహారం ఇప్పించేలా చూడాలన్నారు. చంద్రన్న బీమా కింద తమ నియోజకవర్గంలోని ఆంధ్రా బ్యాంకులో పరిహారం సొమ్ము ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు. ఎమ్మె ల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ... అనంతపురం అర్బన్‌కు రైతు రథం కింద ట్రాక్టర్లు మంజూరు చేయలేదన్నారు. అనంతపురం అర్బన్ పరిధిలో కూడా గ్రామీణ ప్రాంతాలున్నాయనే విషయాన్ని గమనించి తగిన ట్రాక్టర్లు మంజూరు చేయాలన్నారు. గత ఏడాది అన్యాయంగా 67 మంది గోపాలమిత్రలను సంబంధిత అధికారి తొలగించారన్నారు. వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు.అనంత చెరువుకు నీరు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మెల్సీ శమంతకమణి మాట్లాడుతూ... పశుసంవర్ధక శాఖ అధికారుల నిర్ణయాల మూలంగా ఎస్సీ రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. దీన్ని సరిచేసుకొని అర్హులైన రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ రమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్, జేడీఏ శ్రీరామమూర్తి, డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ జేడీ సన్యాసిరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ హరేరాంనాయక్, యువజన సంక్షేమ శాఖ అధికారి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి జలహారతి

అనంతపురం అర్బన్: తెలుగుదేశం పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసేలా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని, ఇందులో భాగంగా సెప్టెంబర్ 6 నుంచి జలహారతి, మూడవ వారం నుంచి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి, భారీ నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా అధ్యక్షుడు, పెనుకొండ ఎమ్మెల్యే బీకేపార్థసారథి స్వగృహంలో టీడీపీ జిల్లా సమన్వయకమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన హాజరయ్యారు. జిల్లాకు చెందిన మంత్రి పరిటాల సునీత, ఎమ్మెల్యేలు బీకే పార్థసారథి, యామినీబాల, వైకుంఠం ప్రభాకర్ చౌదరి, ఉన్నం హనుమంతరాయచౌదరి, చాంద్‌బాషా, ఎమ్మెల్సీ శమంతకమణి, జడ్పీ చైర్మన్ చమన్‌సాబ్, మేయర్ మదమంచి స్వరూప తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని పార్టీ పరిస్థితి, పథకాల అమలు, బూత్ కమిటీల నియామకం, సాగు,తాగునీటి పథకాల పరిస్థితి, నీటి ఎద్దడి తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఇందుకు సంబంధించిన వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ.. జిల్లాతో పాటు రాయలసీమలో తాగు,సాగునీటి నిర్వహణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఏవిధంగా ముందుకు సాగితే సాగుచేసిన పంటలు కాపాడుకోవచ్చునో, తాగునీటి సమస్యను పరిష్కరించవచ్చునో ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. అలాగే జిల్లాలో ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అవి పూర్తయితే జిల్లాలో తాగు, సాగునీటి సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అందుకే ముఖ్యమంత్రి సైతం నిత్యం ప్రాజెక్టుల గురించి సమీక్షిస్తూ ఆదేశాలు జారీ చేస్తున్నారన్నారు. జిల్లాలోని పేరూరు డ్యాం, భైరవానితిప్ప ప్రాజెక్టులను పూర్తి చేసి నీటిని అందించేందుకు చాలెంజ్‌గా తీసుకుని పనిచేస్తానన్నారు. ఎన్ని ఆర్థిక కష్టాలున్నా.. నీటి ప్రాజెక్టుల పూర్తికి కంకణం కట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ ప్రాజెక్టుల ప్రగతిని ప్రజలకు వివరించడానికే వచ్చే నెల 6,7,8 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా జలహారతి నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారన్నారు. ఈ జలహారతి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి స్థాయి నుంచి గ్రామసర్పంచ్ వరకూ అందరు ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. చేసిన, చేపడుతున్న ప్రాజెక్టులు, వాటి వల్ల కలిగిన, కలుగుతున్న ప్రయోజనాల గురించి ప్రజల చూపించి వివరించనున్నామన్నారు. ఇంకోవైపు ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందుకోసం వచ్చే నెల మూడోవారం నుంచి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుని ఆ తరువాత జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో పరిష్కరించనున్నామన్నారు. అర్హులందరికీ పథకాలు అందకపోతే గుర్తించి అందిజేస్తామన్నారు. నంద్యాల ఫలితంపై జగన్ మూర్ఖంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇది మంచిపద్ధతి కాదని, అహంకారంతో మిడిమిడి జ్ఞానంతో మాట్లాడడం పనికిరాదని హితబోధ చేశారు. వైసీపీ ఆగడాల గురించి ప్రజలకు తెలియజేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రావని, చివరకు ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకరని ఎద్దేవా చేశారు. మరో మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ...ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. టీడీపీని ప్రజలు ఆదరిస్తున్నారని, ఇందుకు నంద్యాల ఘన విజయమే నిదర్శనమన్నా రు. వైఎస్ జగన్ సైకో కన్నా దారుణంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నోటికొచ్చినట్లు మాట్లాడినందుకే నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పారన్నారు. రాబోయే ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లోనూ టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, పెనుకొండ ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతూ.... ప్రజల్లోకి మరింత చేరువగా పార్టీని ఎలా తీసుకెళ్లాలి?, సమస్యలు ఏ విధంగా తెలుసుకుని పరిష్కరించాలి అనే విషయమై ఈ సమావేశంలో చర్చించామన్నారు. కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆలోచించామన్నారు. జలహారతి, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించే విషయమై చర్చించామన్నారు. ఈకార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పా ల్గొని ప్రభుత్వం చేసిన, చేపడుతున్న అభివృద్ధి, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరముందన్నారు.

కారులో ప్రియురాలి హత్య

పోలీసు స్టేషన్‌లో లొంగిపోయిన ప్రియుడు.. తనలాగా ఇంకెవరూ ఆమె బారిన పడకూడదనే చంపేసినట్లు వెల్లడి..



మల్లీశ్వరి (ఫైల్ ఫొటో)





కారులో నిర్జీవంగా పడివున్న మల్లీశ్వరి, ఆమెను చంపింది ఈ కారులోనే..



పోలీసు స్టేషన్‌లో లొంగిపోయిన అశోక్

తనకల్లు: కారులో ప్రియురాలిని హత్య చేసి, మృతదేహం, కారు సహా ప్రియుడు పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. కదిరికి చెందిన వివాహిత బోయ మల్లీశ్వరి (40)ని హత్య చేసి, ఆమె ప్రియుడు అశోక్ మంగళవారం రాత్రి తనకల్లు పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి క్వార్టర్స్‌కు చెందిన మల్లీశ్వరికి 20 ఏళ్ల క్రితం ఉత్తప్ప అనే వ్యక్తితో వివాహమైంది. పెళ్లయిన ఐదేళ్లకు మల్లీశ్వరి.. భర్తను వదిలేసి, కదిరి పట్టణానికి చెందిన కుమార్‌ను పెళ్లి చేసుకుంది. ఇతడు సిమెంటు తొట్టెలు తయారు చేసి, విక్రయిస్తున్నాడు. వీరికి ఇంటర్మీడియట్ చదువుతున్న కుమారుడు, ఏడో తరగతి చదువుతున్న కుమార్తె ఉన్నారు. ఈ కుటుంబం ఎన్‌జీవో కాలనీలో నివాసముంటోంది. ఎన్‌జీవో కాలనీలో గతంలో నివసించిన డ్రైవర్ అశోక్‌తో మల్లీశ్వరికి వివాహేతర సంబంధం ఏర్పడింది. కొంతకాలం ఈ సంబంధం సజావుగా సాగింది. ఇద్దరూ ఇతర ప్రాంతాలకు వెళ్లి, జీవనం సాగించారు. 60 రోజుల క్రితం వరకు వీరు వైజాగ్‌లో ఉన్నారు. 15 రోజుల క్రితం మల్లీశ్వరి కదిరికి చేరుకుంది. ఇక్కడ భర్త కుమార్‌తో కలిసి, జీవనం సాగిస్తోంది. రెండు రోజుల క్రితం అశోక్ కదిరికొచ్చాడు. ఈ నేపథ్యంలో మంగళవారం మల్లీశ్వరి వినాయక నిమజ్జనానికి వెళ్తున్నట్లు భర్తకు చెప్పి, వెళ్లింది. అశోక్‌తో ముందుగా ఫోన్‌లో మాట్లాడుకున్న ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ఇంటి నుంచి బస్టాండ్‌కు వచ్చింది. బస్టాండ్‌లో పిల్లలను వదిలేసి, అక్కడే ఉన్న అశోక్‌తో కలిసి కారులో బయల్దేరింది. మార్గమధ్యలో ఎందుకు గొడవ తలెత్తిందో తెలియదు కానీ, తనకల్లు మండలం మండ్లిపల్లి వద్దకు చేరుకోగానే.. అశోక్ కారును పక్కకు తీసుకెళ్లాడు. వెంట తెచ్చుకున్న కొడవలితో మల్లీశ్వరి తల వెనుక భాగాన నరికి, చంపేశాడు. కారులోనే శవాన్ని వేసుకుని, తనకల్లు పోలీసుస్టేషన్‌లో లొంగిపోయాడు. దీనిపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. అశోక్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. తన లాగా ఇంకొందరు మల్లీశ్వరి బారిన పడి మోసపోకూడదనే ఆమెను హత్య చేశానని పోలీసుల ఎదుట చెబుతున్నాడు. మల్లీశ్వరితో వివాహేతర సంబంధం విషయమై భర్త కుమార్‌తో అశోక్ ఇదివరకు గొడవ పడినట్లు తెలుస్తోంది.

విద్యార్థులకు త్రుటిలో తప్పిన ప్రమాదం

ఊడిపడిన తరగతి గది పైకప్పు పెచ్చులు..



ఊడిపడిన తరగతి గది పైకప్పు పెచ్చులు

గుంతకల్లుటౌన్: స్థానిక పోర్టర్ లైన్‌లోని జగ్జీవన్‌రామ్ ఆది ఆంధ్ర మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తరగతి గది పైకప్పు పెచ్చులు ఊడిపడ్డాయి. ఆ సమయంలో విద్యార్థులు పాఠశాల వరాండలో భోజనం చేస్తుడటంతో పెను ప్రమాదం తప్పింది. మధ్యాహ్నం 12:30 గంటలకు విద్యార్థులు వరండాలో భోజనం చేస్తున్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా గది పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడ్డాయి. నెల కిందట పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడి పడుతున్నాయని మున్సిపల్ కమిషనర్, ఎంఈఈ దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రాధానోపాధ్యాయుడు బీలు నాయక్ తెలిపారు. పాఠశాల గదులకు మర్మమత్తులు చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనీ, తమ పిల్లల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారని విద్యార్థుల తల్లితండ్రులు వాపోయారు. ఈ విషయమై కమిషనర్ సత్యనారాయణ, మున్సిపల్ ఇంజనీర్ ఈశ్వరయ్యకు ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు హెచ్‌ఎం తెలిపారు.

13 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: మద్యం తాగి వాహనాలు నడిపినందుకు 13 మందిపై ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. వీరిని మంగళవారం సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కృష్ణమూర్తి ఎదుట హాజరుపర్చగా... ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ట్రాఫిక్ డీఎస్పీ నరసింగప్ప ఆధ్వర్యంలో ఎస్‌ఐలు లక్ష్మీనారాయణ, సతీష్, ఏఎస్‌ఐ అజయ్‌కుమార్ సిబ్బందితో కలిసి నడిమివంకలో సోమవారం రాత్రి వాహన తనిఖీలు చేపట్టారు. వాహనదారులను బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించారు. నగరానికి చెందిన దుర్గాప్రసాద్, ముత్యాలప్ప, వెంకటేష్, మదన్‌నాయక్, షేక్ మొహిద్దీన్, రామాంజనేయులు, రజాక్‌వలి, బాషా, అంజి, కుమార్, నాగేంద్ర, రామాంజనేయులు మద్యం తాగి, వాహనాలు నడిపినట్లు నిర్ధారణయింది. వారిపై కేసులు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

గుంతకల్లురూరల్: భర్త దాడిలో తీవ్రంగా గాయపడిన మండలంలోని కసాపురానికి చెందిన లక్ష్మి (30) మంగళవారం కర్నూలులో చికిత్స పొందుతూ మృతిచెందింది. కసాపురం వాసి ఆనంద్‌కుమార్‌కు కర్నూలు జిల్లా అంకిరెడ్డిపల్లికి చెందిన లక్ష్మితో 11 ఏళ్ల కిత్రం వివాహమైంది. ఆ తరువాత కట్నం కోసం లక్ష్మిని వేధించసాగాడు భర్త. ఈ నేపథ్యంలో ఆమెను తీవ్రంగా గాయపరచడంతో కుటుంబ సభ్యులు కర్నూలు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ లక్ష్మి మృతిచెందింది. ఆమె తల్లి రామసుబ్బమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

కదిరిటౌన్ /ముదిగుబ్బ/వజ్రకరూరు: జిల్లా వ్యాప్తంగా వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మంగళవారం ముగ్గురు మరణించారు. కదిరి మండలం పట్నం గ్రామానికి చెందిన వీఆర్‌ఏ ఆంజనేయులు కుమార్తె కార్తిక (3) మంగళవారం నీటి ట్యాంకర్ కింద పడి మృతిచెందింది. పట్టణానికి రోజూ ఆటోలో నీటి ట్యాంకర్ తీసుకొచ్చేవారు. పట్నంలో రాధ ట్యాంకర్ నీరు పట్టుకుని, ఇంట్లోకి వెళ్లింది. ఆమె కుమార్తె కార్తిక అక్కడే ఉండిపోయింది. దీనిని గమనించని ట్యాంకర్ డ్రైవర్ రివర్స్ వెళ్తుండగా కార్తిక దాని కింద పడింది. తీవ్రంగా గాయపడిన చిన్నారిని కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించి, చికిత్స చేసేలోపు మృతి చెందింది. శవాన్ని కదిరి ఆస్పత్రికి తరలించారు. పట్నం పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కగానొక్క చిన్నారి మృతిచెందడంతో తల్లి, బంధువులు బోరున విలపించిన తీరు అక్కడున్న వారిని కలచివేసింది.

ఆటోను టిప్పర్ ఢీకొని వృద్ధుడు..

ముదిగుబ్బ మండలంలోని మల్లక్క కొట్టాల వద్ద హంద్రీనీవా టన్నల్ సమీపంలో ఆటోను టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో డేరంగుల ఆంజనేయులు (60) మృతిచెందాడు. కదిరి మండలం మాసిరెడ్డిపల్లికి చెందిన ఇతడు టన్నల్ పనులకు వెళ్లి, తిరిగి గ్రామానికి వెళ్లడానికి ఆటోలో కూర్చొన్నాడు. ఆ ఆటోను టిప్పర్ ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆంజనేయులు అక్కడికక్కడే మృతిచెందాడు. పట్నం పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

బైక్‌ను ఆటో ఢీకొని మరొకరు..

వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామ సమీపంలోని ఐటీఐ కళాశాల వద్ద బైక్‌ను ఆటో ఢీకొన్న ప్రమాదంలో సుబ్బరాయుడు (45) మృతిచెందాడు. ఇతడు గుంతకల్లు నుంచి ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి వెళ్తుండగా కొనకొండ్ల వైపు నుంచి గుంతకల్లు వస్తున్న ఆటో ఢీకొట్టింది. దీంతో సుబ్బరాయుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఇతడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని, విచారణ చేపట్టారు.

రూ.2.50 కోట్ల విలువైన

పురాతన విగ్రహం, నాణేల స్వాధీనం

గుప్తనిధుల వేటగాడి అరెస్టు



పురాతన విగ్రహాలు, నాణేలను చూపుతున్న సీఐ శ్యాంరావు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు మంగళవారం గుప్తనిధుల వేటగాడిని అరెస్టు చేసి, రూ.2.50 కోట్ల విలువైన పురాతన విగ్రహాలు, నాణేలను స్వాధీనం చేసుకున్నారు. నాలుగో పట్టణ పోలీస్టేషన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్‌ఐ సత్యనారాయణతో కలసి సీఐ శ్యాంరావు.. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. నగరంలోని సోమనాథ్ నగర్‌లో నివాసముంటున్న కరుణాకర్‌బాబు గుప్తనిధులు తీయడంతో సిద్ధహస్తుడు. కొంతకాలం క్రితం కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ కోటలో గుప్తనిధుల కోసం తవ్వాడు. ఆ తవ్వకాల్లో పురాతన కాలంనాటి అమ్మవారి విగ్రహంతోపాటు మత్తుపానీయం పాత్ర, 832 ఈస్ట్ ఇండియా కంపెనీ కాలం నాటి నాణేలను దాచిన బిందె బయటపడింది. వాటిని గుట్టుచప్పుడు కాకుండా అనంతపురానికి తీసుకొచ్చాడు. ఇంట్లోనే దాచుకున్నాడు. సోమవారం రాత్రి ఆ పురాతన విగ్రహాలు, నాణెలను అమ్మేందుకు బ్యాగులో పెట్టుకుని, తపోవనం సర్కిల్‌కు వచ్చాడు. ఆ సమయంలో వాహన తనిఖీలు చేస్తున్న సీఐ శ్యాంరావుకు కరుణాకర్ బాబుపై అనుమానం రావడంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. చేతిలో ఉన్న బ్యాగును తనిఖీ చేశారు. అందులో పురాతన విగ్రహాలు, నాణేలు ఉండటంతో అతడిని స్టేషన్‌కు తరలించారు. తమదైన శైలిలో విచారించడంతో గుప్తనిధుల తవ్వకాల్లో బయటపడిన విగ్రహాలు, నాణేల గుట్టు రట్టయింది.

అప్పుల భాదతో అన్నదాత ఆత్మహత్య



చెట్టుకు ఉరేసుకున్న భాస్కర్‌రెడ్డి

ఆకులేడు (శింగనమల): ఆకులేడు గ్రామానికి చెందిన రైతు నిమ్మల భాస్కర్‌రెడ్డి (45) అప్పుల బాధ భరించలేక మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడు తనకున్న ఒకటిన్నర ఎకరా భూమిలో వ్యవసాయం చేసుకుంటుండేవాడు. ఇతడికి ముగ్గురు కుమార్తెలు, కుమారుడున్నారు. భాస్కర్‌రెడ్డి ఇటీవలే అప్పు చేసి, పెద్ద కుమార్తె వివాహం చేశాడు. రుణదాతలు ఒత్తిడి తేవడంతో మనస్తాపం చెంది, గ్రామ సమీపంలో చెట్టుకు ఉరేసుకుని, మరణించాడు. దీనిపై సమాచారం అందుకున్న శింగనమల పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆత్మహత్యపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

అనంతలో యువకుడు..

ఆంధ్రజ్యోతి, అనంతపురం: నగరంలోని సూర్యానగర్‌కు చెందిన గిరిధర్ (36) కుటుంబ, వ్యక్తిగత కారణాలతో మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ, వ్యక్తిగత కారణాలతో మనస్తాపం చెంది, ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని, మరణించాడు. శవాన్ని వన్‌టౌన్ పోలీసులు అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాము కాటుతో రైతు మృతి

రొద్దం: మండలంలోని గౌరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు తిప్పారెడ్డి (45) మంగళవారం పాము కాటుతో మృతిచెందాడు. ఇతడు సోమవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా.. పాము కాటేసింది. మేల్కొన్న అతడు పామును చంపి, నిద్రపోయాడు. ఉదయం పరిస్థితి విషమించడంతో అనంతపురం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఇతడికి భార్య శకుంతలమ్మ, ఇద్దరు చొప్పున కుమార్తెలు, కుమారులున్నారు.

ఉరవకొండలో రెండు డెంగీ కేసులు నమోదు

ఉరవకొండ: మండల కేంద్రంలోని సీవీవీ నగర్ 10వ వార్డులో ఇద్దరు డెంగీ జ్వరం బారినపడ్డారు. పదో వార్డులో నివాసముంటున్న జగన్నాథ్ కుమారుడు కృష్ణకు డెంగీ జ్వరం వచ్చింది. అనంతపురం ఆసుపత్రికి తరలించారు. సీవీవీ నగర్‌కు చెందిన జ్యోతి డెంగీ బారిన పడింది. ఉరవకొండలో నెల రోజుల వ్యవధిలోనే ఐదు డెంగీ కేసులు నమోదవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

పిచ్చికుక్క దాడిలో ఐదుగురికి గాయాలు

ధర్మవరంఅర్బన్: మండలంలోని మల్కాపురం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున పిచ్చికుక్క దాడిలో నాగేంద్ర, పెద్దక్క, నారాయణస్వామి, రామాంజినమ్మ, నరసింహామూర్తి గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన నాగేంద్రను మెరుగైన వైద్యం నిమిత్తం అనంతపురం తరలించారు. మిగిలిన వారు ధర్మవరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

జై.. జై..


అనంతపురంలో వేషధారుల నృత్యాల హోరు...


శింగనమల చెరువులో.. గణేశుడి నిమజ్జనం

కోలాహలం నడుమ గణనాథుడి నిమజ్జనం..

నృత్యాలతో యువత సందడి.. వేషధారణల్లో అలరించిన కళాకారులు.. ఊరేగింపులో మార్మోగిన సౌండ్ సిస్టం, డీజేలు, డప్పు వాయిద్యాలు.. భారీ ఎత్తున బాణసంచా పేలుళ్లు.. పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు..


నిమజ్జనానికి తరలిన సప్తగిరి సర్కిల్ వినాయకుడు


కదిరిలో గణనాథుల ఊరేగింపు..


నిమజ్జనాన్ని కనులారా చూద్దామని....


రఘువీరా టవర్స్ ముందు క్రెయిన్‌తో భారీ వినాయకుడిని తరలిస్తూ..


యువత.. కేరింత..


రారండోయ్.. వేడుక చేద్దాం: అమ్మాయిల హోరు..


జనసంద్రమైన సప్తగిరి సర్కిల్






కదిరిలో భారీ గణనాథుడు..


అనంతపురం సప్తగిరి సర్కిల్ సభకు తరలివచ్చిన భక్తజనం


ఎటు చూసినా జనమే...


మాట్లాడుతున్న వీహెచ్‌పీ నాయకుడు యల్లారెడ్డి

అనంతపురం టౌన్: జిల్లావ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథుడి ప్రతిమలను మంగళవారం కోలాహలం నడుమ నిమజ్జనానికి తరలించారు. భక్తుల సందడి, బాణసంచా పేలుళ్ల, డప్పు వాయిద్యాలు, కీలుగుర్రాలు, చెక్కభజనలు, కోలన్నలు, విచిత్ర వేషధారణలు, నృత్యాల నడుమ ఆదిదేవున్ని ఆటోలు, ట్రాక్టర్లు, లారీలపై ఉంచి పురవీధుల్లో నేత్రపర్వంగా ఊరేగించారు. చిన్నారులు, పెద్దలు అంతా ఉత్సాహంగా డప్పు వాయిద్యాలు, డీజే మ్యూజిక్‌లకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సాగారు. ఈ ఏడాది తుంగభద్ర ఎగువ కాలువలో నీరు లేని కారణంగా గణనాథులను శింగనమల చెరువుకు తరలించారు. అనంతపురం నగరంతోపాటు చుట్టుపక్కల సమీప గ్రామాల నుంచి సైతం వినాయకుడి విగ్రహాలను అనంతపురం నగరం గుండా ఊరేగిస్తూ శింగనమలలో నిమజ్జనం గావించారు. అనంతపురం నగరంలో భారీగా సాగే గణనాథుల ఊరేగింపును తిలకించేందుకు నగరంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలి వచ్చారు. సప్తగిరి సర్కిల్, క్లాక్‌టవర్ కూడళ్లలో జనం పెద్ద ఎత్తున గుమిగూడి ఊరేగింపుగా వస్తున్న గణనాథులను చూస్తూ, బై బై గణేశా అంటూ నినదించారు. కదిరి, ధర్మవరం తదితర పట్టణాలు, పలు మండల కేంద్రాల్లో సైతం వినాయక నిమజ్జనం సాగింది.

రూ.40వేలు పలికిన లడ్డూ..

జిల్లా కేంద్రంలోని రామచంద్రనగర్‌లో వినాయక చవితి నిమజ్జనాన్ని పురస్కరించుకుని గణనాథుడికి ప్రత్యేకంగా తయారు చేయించిన లడ్డూ వేలం నిర్వహించారు. 31 ఏళ్లుగా రామచంద్రనగర్‌లో వినాయకుడిని కొలువుదీర్చి, ఉత్సవాల ముగింపు సమయంలో లడ్డూ వేలం నిర్వహిస్తున్నారు. తొలినాళ్లలో రూ.వందల్లో పలికిన లడ్డూ గతేడాది రూ.30వేలు పలికింది. ఈ ఏడాది అనంతపురం నగరానికి చెందిన డిష్ పుల్లయ్య కుటుంబం రూ.40వేలకు వేలం పాటలో దక్కించుకుంది.


వేలంలో లడ్డూను దక్కించుకున్న డిష్ పుల్లయ్య


గంగమ్మలో ఒదిగిపోతున్న గణపయ్యలు..




బైబై గణేశా...!



దైవభక్తి.. దేశభక్తిగా మారాలి

విశ్వహిందూ పరిషత్ జాతీయ నాయకుడు ప్రొద్దుటూరు యల్లారెడ్డి

అనంతపురం టౌన్: దేవుడిపై ఉన్న భక్తి దేశభక్తిగా మారాలని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) జాతీయ నాయకుడు ప్రొద్దుటూరు యల్లారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం అనంత నగరంలోని సప్తగిరి సర్కిల్ గణేశ్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ప్రారంభోత్సవానికి నగరపాలక సంస్థ మేయర్ మదమంచి స్వరూప, వీహెచ్‌పీ నేత ప్రొద్దుటూరు యల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పతాకావిష్కరణ ద్వారా, నిమజ్జనోత్సవాన్ని ప్రారంభించారు. ప్రొద్దుటూరు యల్లారెడ్డి మాట్లాడుతూ... ప్రజల్లో దైవం పట్ల వున్న భక్తి దేశభక్తిగా మారినపుడే భారత్‌పై నిత్యం కయ్యానికి కాలు దువ్వుతున్న చైనా, పాకిస్తాన్ మెడలు వంచగలమన్నారు. తల్లిదండ్రులను గౌరవించేవాడే అసలైన హిందువు అన్నారు. గణాధిపతి వినాయకుడు కూడా తల్లిదండ్రులను గౌరవించడం వల్లే ఆదిదేవుడయ్యాడన్నారు. తల్లిదండ్రులకు ప్రేమ పంచినవాడు గణాధిపతి కంటే గొప్పవాడన్నారు. జిల్లాలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయక విగ్రహాలు పెడితే రూ.లక్ష జరిమానా విధించేలా ఇక్కడి అధికారులు, పాలకులు చర్యలు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం మేయర్ స్వరూప మాట్లాడుతూ... ఈ ఏడాది ప్రజల్లో మట్టి విగ్రహాలపై కొంతమేర అవగాహన వచ్చిందన్నారు. గతంతో పోలిస్తే ఈసారి కొంతవరకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వినియోగం తగ్గిందన్నారు. భవిష్యత్‌లోనూ ఇదే ఆచారాన్ని కొనసాగించి, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను పూర్తిగా నిరాకరించాలన్నారు. అనంతరం అనంతపురం నగరంలో 2016-17 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్‌లో టాపర్లుగా నిలిచిన ఐదుగురు విద్యార్థినులకు గణేశ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బంగారు పతకాలు, పలు పాఠశాలలు, హాస్టళ్ల చిన్నారులకు స్టేషనరీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పరుచూరి రమేష్, టీడీపీ నాయకుడు బాంబే డైయింగ్ నాగన్న, పుండరీకాక్ష రెడ్డి, రామచంద్రయ్య, జంగటి అమర్‌నాథ్, వేణుగోపాల్, భవాని రవికుమార్, మురళి పాల్గొన్నారు.


ట్రాక్టర్‌పై వస్తూ..

'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది.

ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి
సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: **సి**
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు
సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: **బి**
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు
సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: **ఎ**
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: **డి**
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: **డి**
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: **ఎ**
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: **బి**
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: **సి**
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్
సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: **ఎ**



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: **డి**
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: **డి**
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: **బి**
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: **డి**
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) థాల్ సి) చిలక డి) థార్
సమాధానం: **డి**
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: **సి**
వివరణ: ఎల్లోరా మినహా మిగిలివన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం
సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: **బి**
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. అయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: **ఎ**
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: **డి**
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: **బి**
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: **ఎ**
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు
సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: **సి**
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: **డి**
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్
సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: **ఎ**
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: **ఎ**
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: **సి**
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: **డి**
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: **సి**
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: **డి**
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతావన్ డి) ఫారడే
సమాధానం: **సి**
వివరణ: బీతావన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం
సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: **డి**
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు
సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: **బి**
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలి
బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి
డి) జార్ఖండ్
సమాధానం: **డి**
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: **సి**
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్
సి) అబుల్ ఫజిల్ డి) తాన్‌సేన్
సమాధానం: **బి**
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: **బి**
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సొప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: **ఎ**
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

ఉద్యోగాలు

సిడాక్

నొయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 67

ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు:** 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు

ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 66

టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.

వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ ఖాళీలు: 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) బైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

		15) ఎ	24) ఎ	33) సి	42) బి
		16) బి	25) సి	34) ఎ	43) సి
1) సి	8) బి	17) సి	26) బి	35) డి	44) బి
2) ఎ	9) సి	18) బి	27) ఎ	36) సి	45) డి
3) ఎ	10) బి	19) సి	28) డి	37) బి	46) ఎ
4) డి	11) ఎ	20) డి	29) డి	38) ఎ	47) బి
5) ఎ	12) సి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
6) సి	13) సి	22) సి	31) సి	40) డి	49) ఎ
7) బి	14) డి	23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్‌ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

సీఎం వద్దకు మళ్లీ జడ్పీ ఒప్పంద సమస్య

టీచర్ల బయోమెట్రిక్‌పై పునరాలోచన

ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల తీరుపై నేతల గుర్రు

పింఛన్లు, రేషన్‌కార్డుల మంజూరుకు సూచనలు

జిల్లా టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో వాడీవేడిగా చర్చ



మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమా

అనంతపురం అర్బన్: జడ్పీ చైర్మన్ పదవీ ఒప్పంద సమస్య తిరిగి సీఎం చం ద్రబాబు వద్దకు వెళ్లనుంది. ఈమేరకు తెలుగుదేశం పార్టీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి దేవినేని ఉమామహేశ్వర్‌రావు స్పష్టం చేసినట్లు తెలిసింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు, పెనుకొండ ఎమ్మెల్యే బీకే పార్థసారథి స్వగృహంలో మంగళవారం పార్టీ సమన్వయ కమిటీ సమా వేశం జరిగింది. ఇన్‌చార్జి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, జిల్లాకు చెందిన మంత్రి పరిటాల సునీత, ఎమ్మెల్యేలు యామినీబాల, వైకుంఠం ప్రభాకర్ చౌదరి, ఉన్నం హనుమంతరాయ చౌదరి, చాంద్‌బాషా, ఎమ్మెల్సీ శమంతకమణి, జడ్పీ చైర్మన్ చమన్‌సాబ్, మేయర్ మదమంచి స్వరూప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గౌస్‌మోద్దీన్, వడ్డెర్ల ఫెడరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి, రాష్ట్ర కార్యదర్శులు ఆలం నరసానాయుడు, కమతం కాటమయ్య, జిల్లా ప్ర చార కార్యదర్శి బీవీ వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు. వివిధ సమస్యలపై నేతలు వాడీవేడిగా చర్చించుకున్నట్లు సమాచారం. ప్రధానంగా జిల్లాపరిషత్ చైర్మన్ పదవీ ఒప్పంద సమస్యపై ఈ సమావేశంలో ఏదో ఒక నిర్ణయం తీసుకుంటారని, ఉత్కంఠకు తెరదించుతారని అందరూ భావించారు. అయితే దీనిపై నాయకుల మధ్య పెద్దగా చర్చ జరగలేదని సమాచారం. అయితే ఆ పదవిని ఆశిస్తున్న గుమ్మఘట్ట జడ్పీటీసీ పూల నాగరాజు మరోసారి ఆ సమస్యను ప్రస్తావించి ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇందుకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి దేవినేని ఉమామహేశ్వర్‌రావు సమాధానమిస్తూ.. వచ్చేనెల మొదటివారంలో ఈ సమస్యను మరోసారి సీఎం వద్దకు తీసుకెళ్లి..పరిష్కరిస్తామని సమాధానమిచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే పాఠశాలల్లో బయోమెట్రిక్ అమలుపై ఉపాధ్యాయులు ఏవిధంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారో సుదీర్ఘంగా చర్చించారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, వారికి ఇబ్బంది కలిగించే పనులు కొంతమేర కు మినహాయించుకునేలా చూడాలని, ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని పలువురు నేతలు సూచించారు. ముఖ్యంగా బయోమెట్రిక్ విధా నం ప్రవేశపెట్టడం, అధికారులు, ఉద్యోగులతో తరచూ ముఖ్యమంత్రి, జిల్లా ఉన్నతాధికారులు టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహించడం గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లాలని వారు సూచించినట్లు తెలిసింది. నీరు-మీరు కార్యక్రమంలో నిర్వహించిన పనులకు నిధులు విడుదల కాలేదని.. పలువురు నేతలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటిని వెంటనే విడుదల చేయించాలని కోరారు. సాంకేతిక కారణాల వల్ల పంటనష్టపరిహారం, పంటల బీమా అందని రైతులకు వెంటనే అవి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా ఆయా వర్గాల్లోని పేదలకు అందజేసే రుణాల కోసం వేలాది మంది దరఖాస్తు చేసుకుంటున్నారని, అయితే.. కేవలం వందల మందికే రుణాలు మంజూరవుతున్నందున ఇబ్బందులు పడాల్సి వస్తోందని కొందరు ఎమ్మెల్యేలు ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. శాసనసభ్యుల ఆమోదంతో ఈ రుణాలు మంజూరయ్యేలా చూడాలని సూచించారు. అలాగే అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయించాల్సిన అవసరముందన్నారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం చేపడుతున్నందున గ్రామాలకు వెళ్లినప్పుడు అత్యధికులు పింఛన్లు, రేషన్‌కార్డులు కావాలని కోరుతారని, అలాంటప్పుడు ప్రతి నియోజకవర్గానికీ కొన్ని కొత్త పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయిస్తే బాగుంటుందని, ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ప్రధానంగా ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల తీరుపై సమావేశంలో నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, ఆస్పత్రులు, యూనివర్సిటీ, హౌసింగ్, విద్యాశాఖ తదితర కార్యాలయాల్లోనూ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులను ఆయా ఏజెన్సీలు ఎంపిక చేసి పంపుతున్నాయన్నారు. స్థానిక ప్ర జాప్రతినిధులుగా తాము సూచనలు, సిఫార్సులు చేసినా ఆ ఏజెన్సీలు లెక్క చేయడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తంచేశారు. స్థానిక శాసనసభ్యుల సూచనల మేరకు ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు ఉద్యోగులను ఎంపిక చేసే విధంగా నిబంధనలు రూపొందించాలని సూచించారు. ఇదే సందర్భంలో మంత్రి దేవినేని ఉమా కూడా నాయకులకు సీరియస్‌గా కొన్ని సూచనలు చేసినట్లు తెలిసింది. ప్రతి నియోజకవర్గం, ప్రతి నాయకుడి గురిం చి ముఖ్యమంత్రి వద్ద పక్కాగా వివరాలున్నాయని, నంద్యాల ఎన్నికలకు అభ్యర్థిని ప్రకటించకముందే 53 శాతం ఓట్లు టీడీపీకి వస్తాయని సీఎం చెప్పారన్నారు. ఈ విషయం అందరూ తెలుసుకోవాలని, లేదంటే ఇబ్బంది పడాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతిఒక్కరూ ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ పథకాలు, ప్రజాసమస్యలు తెలుసుకోవాలని సూచించారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, అందరం కలిసి చర్చించుకుని పరిష్కరించుకుందామన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో జిల్లాలోని 14 ని యోజకవర్గాల్లోనూ గెలుపే ధ్యేయంగా పనిచేద్దామని ఈ సందర్భంగా ఆయన జిల్లా నాయకులకు సూచించారు.

పార్టీయే ఫైనల్..

మేమే హీరోలమన్నట్లు ప్రవర్తిస్తే శిల్పా చక్రపాణి గతే..

మొదటి వారంలో జడ్పీ చైర్మన్ మార్పు

నంద్యాల ఎన్నిక మంచి అనుభవంగా తీసుకోండి

అంతర్గత సమావేశంలో మంత్రి దేవినేని

ఆంధ్రజ్యోతి ప్రతినిధి-అనంతపురం: తామే హీరోలమని, పార్టీ శ్రేణులన్నీ తమ వెంటే ఉన్నాయన్నట్లు ఎవరైనా ప్రవర్తిస్తే నంద్యాలలో శిల్పా చక్రపాణిరెడ్డికి పట్టిన గతే పడుతుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. పార్టీయే ఫైనల్ అని ప్రతిఒక్కరూ గుర్తుంచుకో వాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, పెనుకొండ ఎమ్మెల్యే బీకే పార్థసారథి గృహంలో మంగళవారం జరిగిన పార్టీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన.. విడిగా పార్టీ అంతర్గత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పనిచేసిన శిల్పా చక్రపాణి రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించుకుని.. శాసనమండలి చైర్మన్ పదవి కూడా ఇవ్వాలని సీఎం చంద్రబాబు అనుకున్నారు. కానీ చక్రపాణిరెడ్డి.. ఆ పదవికి రాజీనామా చేసి తన వెంట ఉన్న పార్టీ శ్రేణులనూ వైసీపీలో చేర్పించారు. చివరికి ఏమైపోయారు.. ప్రజలే ఆయన నిర్ణయంపై తీర్పుఇచ్చారు. అంతే.. గుర్తుంచుకోండి.. మీలో ఎవరైనా అలాంటి ఉద్దేశాలతో ఉంటే పద్ధతి మార్చుకోండి. ఇక్కడ వ్యక్తి, నేత నిర్ణయాలు పనికిరావు. పార్టీయే ఫైనల్..' అన్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ప్రధానంగా నంద్యాల ఉప ఎన్నిక అనుభవాలు.. అక్కడ శిల్పా చక్రపాణిరెడ్డి ప్రవర్తన వంటి అంశాలపై సుమారు 25 నిమిషాలపాటు మాట్లాడారు. చక్రపాణిరెడ్డిలాగా ఎవరైనా ఉంటే ఇప్పుడే తమ ప్రవర్తన మార్చుకోవాలని హితవు పలికారు. టీడీపీలో వ్యక్తులు ప్రధానం కాదన్నారు. పార్టీయే ప్రధానమని నొక్కి చెప్పారు.

సెప్టెంబరులో జడ్పీ చైర్మన్ మార్పు..

జడ్పీ చైర్మన్ చమన్ సాబ్ పదవీకాలం ఒప్పందం ప్రకారం ముగిసినందున ఆయనను సెప్టెంబరు మొదటి వారంలో మార్చి.. ఆ స్థానాన్ని గుమ్మఘట్ట జడ్పీటీసీ పూల నాగరాజుకు కట్టబెట్టే విషయమై మంత్రి దేవినేని జిల్లా నేతలతో చర్చించారు. సీఎం చంద్రబాబుతో మాట్లాడి మార్పు అంశాన్ని అమలు చేస్తామన్నారు. ఈ విషయమై చమన్‌సాబ్‌తో ప్రస్తావించగా పార్టీ నిర్ణయం ప్రకారమే నడుచుకుంటానని చెప్పారు. పూలనాగరాజుకు కూడా పదవిపై భరోసా ఇచ్చారు.

నేడు హెచ్చెల్సీకి నీరు విడుదల

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, అనంతపురం/ రాయదుర్గం: తుంగభద్ర జలాశయం నుంచి ఎగువ కాలువ (హెచ్చెల్సీ)కు బుధవారం నుంచి ఆంధ్రావాటా నీటిని విడుదల చేయనున్నట్లు బోర్డు అధికారులు ప్రకటించారు. రోజుకు 500 క్యూ సెక్కుల ప్రకారం కాలువలో నీటి ప్రవాహం అందించేలా నిర్ణయించారు. ఉద యం 8గంటలకు బోర్డు కార్యదర్శి రంగారెడ్డి 0/0 కిలోమీటర్ల వద్ద లాంఛనంగా నీరు విడుదల చేయనున్నారు. ముఖ్యంగా ఆంధ్ర, కర్ణాటక ఇండెంట్ల మేరకు ఇరురాష్ట్రాల వాటా నీటిని ఒకేసారి విడుదల చేసే ఆనవాయితీ కొన్నేళ్లుగా ఉండేది. అలాంటిది ఆంధ్ర వాటానీటిని మాత్రమే విడుదల చేయ డం ఇదే ప్రప్రథమం. కర్ణాటక మాత్రం సెప్టెంబర్ ఐదవ తేదీ నుంచి తన వాటా నీటిని విడుదల చేయాలని మంగళవారం బెంగళూరులో నిర్వహించిన సమావేశంలో తీర్మానించి బోర్డుకు ఇండెంట్ సమర్పించింది. దీంతో కేవలం తాగునీటి అవసరాలు తీర్చుకునేందుకు యుద్ధ ప్రాతిపాదికన ఆంధ్ర ఇండెంట్ మాత్రమే ఐదవ తేదీ వరకు తీసుకోవాలని బోర్డు స్పష్టం చేసింది. ఆ మేరకు 500 క్యూసెక్కులు రోజూ డ్యామ్ హెడ్‌లో విడుదల చేస్తారు. అనంతరం సెప్టెంబర్ ఐదు నుంచి కర్ణాటక ఇండెంటును కూడా కలిపి విడుదల చేయనున్నారు. కాకపోతే 105వ కిలో మీటర్ వరకు నీరు చేరే పాటికి మూడు రోజులు ఆగాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 5వ తేదీ వరకు వారం రోజుల పాటు అందించే ఆంధ్ర ఇండెంట్ నీటి లెక్కింపు డ్యామ్ హెడ్‌లోనే చేపడతారు. ఐదు తరువాత ఆంధ్ర సరిహద్దులోని 105వ కిలో మీటర్ వద్ద లెక్కింపు ఉంటుంది. ముఖ్యంగా ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటిని వినియోగించుకోవాలని కర్ణాటక కోరడంతో అదే పద్ధతిలో ఆంధ్రాకు జలాలు అందనున్నాయి.

తాగునీటి అవసరాలకే వినియోగించాలని నిర్ణయం

హెచ్చెల్సీ జలాలను జిల్లాలో కేవలం తాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి వినియోగించనున్నారు. అందుకు తగ్గట్లు వాటిని నిల్వ చేసుకునేందుకు హెచ్చెల్సీ అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. టీబీ డ్యామ్‌లో నిల్వ ఉన్న 60 టీఎంసీల నీటిలో హెచ్చెల్సీ వాటా కింద 9 టీఎంసీల దాకా అందనున్నాయి. జిల్లాలో తాగునీటి అవసరాలు తీరేందుకు 10.5 టీఎంసీలు అవసరమవుతాయి. కదిరి, ధర్మవరం, పుట్టపర్తితో పాటు గుంతకల్లు, హిందూపురం, రాయదుర్గం లాంటి పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికే తాగునీటి సమస్య జటిలంగా మారింది. ఈ నేపథ్యంలో జలాలను ఆయకట్టుకు వదలకుండా పూర్తిగా తాగునీటికే వినియోగించే విధంగా నిర్ణయించారు. దీని ప్రకారం పీఏబీఆర్‌లో ఉన్న నీటిని అనంతపురం నగరంతో పాటు కళ్యాణదుర్గం పట్టణానికి అందిస్తూ.. శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా పలు పట్టణాలకు విడుదల చేసి.. వందలాది గ్రామాలకు తాగునీటిని అందిస్తూ వస్తున్నారు. పీఏబీఆర్‌లో కొంత వరకు జలాలు ఉండడంతో తీవ్రత కనిపించడం లేదు. మరోవైపు హెచ్చెల్సీ నుంచి వచ్చిన జలాలను ఎంపీఆర్ ద్వారా 30 రోజుల పాటు చిత్రావతి బాలెన్సింగ్ రిజర్వాయర్(సీబీఆర్)కు తరలించేందుకు ఇంజనీర్లు ప్రణాళిక సిద్ధం చేశారు. ఎంపీఆర్ దక్షిణ కాలువ ద్వారా శింగనమల, పప్పూరు, బుక్కరాయసముద్రంలకు తరలించి తాగునీటి అవసరాలు తీర్చుతారు. సీబీఆర్‌కు నీరు చేరగానే కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, పులివెందుల పట్టణాలకు ఏడాది పాటు తాగునీటి సమస్య తలెత్తకుండా నిల్వచేసుకుంటారు. తుంగభద్ర నుంచి అందే జలాలను పీఏబీఆర్‌లో 1.9 టీఎంసీలు, ఎంపీఆర్‌లో 0.54, సీబీఆర్‌లో 1.45 టీఎంసీలు నిల్వ చేసుకుంటారు.

ఆన్‌అండ్‌ఆఫ్ పద్ధతిలో నీటి సరఫరా


తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీకి ఆన్‌అండ్‌ఆఫ్ పద్ధతిలో నీటిని తీసుకోవాలని కర్ణాటక తీర్మానించింది. దీంతో ఆంధ్రా వాటా నీటిని కూడా అదే పద్ధతిలో తీసుకుంటే కొంతవరకు జలాలను పొదుపు చేయవచ్చునని బోర్డు ఇంజనీర్లు భావిస్తున్నారు. సెప్టెంబర్ 5వ తేదీ నుంచి 1200 క్యూసెక్కుల ప్రకారం 25వ తేదీ వరకు.. అంటే రెండు టీఎంసీల నీరు తీసుకోనున్నారు. అనంతరం పది రోజుల పాటు నీటి సరఫరాను ఆపేయాలని బోర్డును కర్ణాటక కోరింది. అక్టోబర్ 5 నుంచి 25వ తేదీ వరకు మరో రెండు టీఎంసీలు, నవంబర్ 5 నుంచి 25 వరకు 20 రోజుల పాటు మరో రెండు టీఎంసీలు నీరు తీసుకునే విధంగా కర్ణాటక తన ఇండెంట్ సమర్పించింది. ఆ లెక్కన ఆరు టీఎంసీల నీటిని మూడు విడతల్లో నెలలో పది రోజులు ఆఫ్, 20 రోజుల పాటు ఆన్ పద్ధతిలో తీసుకుంటుంది. కాగా, ఆంధ్రా వాటా నీటిని కూడా అదే పద్ధతిలో తీసుకోవాల్సి ఉంటుందని బోర్డు వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం ఆంధ్రా వాటా కింద హెచ్చెల్సీకి విడుదల చేసే ఐదు వందల క్యూసెక్కుల నీటి పరిమాణాన్ని సెప్టెంబర్ ఐదు తర్వాత పెంచుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా టీబీ డ్యామ్‌కు అనుబంధంగా ఉన్న ఎల్‌బీఎంసీ లో నీటిని 30వ తేదీ నుంచి విడుదల చేయాల్సిందిగా కర్ణాటక ఇండెంట్ ఇచ్చింది. రోజూ 2800 క్యూసెక్కుల నీరు ఎల్‌బీఎంసీకి కర్ణాటక వాటా కింద అందిస్తారు. ఆంధ్రా వాటా కింద హెచ్చెల్సీకి రోజూ 500 క్యూసెక్కులు చొప్పున విడుదల చేస్తారు. ఒక వేళ ఎల్‌బీఎంసీలో నీటి పరిమాణం పెరిగితే హెచ్చెల్సీలో కూడా పెరుగుతుంది. దీంతో జలాశయంలో నిల్వ ఉన్న నీటిని వాటాల ప్రకారం కేటాయింపు నిష్పత్తుల ప్రకారం పంపిణీ చేసేందుకు బోర్డు ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసుకుంది.

డిస్ట్రిబ్యూటరీల మూసివేతకు ఆదేశం

హెచ్చెల్సీకి బుధవారం నుంచి నీరు విడుదల చేయనున్న నేపథ్యంలో అనుబంధంగా ఉన్న డిస్ట్రిబ్యూటరీలన్నీ మూసివేయాలనీ అధికారులు ఆదేశించారు. కర్ణాటకలోని 105 కిలోమీటర్ల పొడవునా ఉన్న 20 డిస్ట్రిబ్యూటరీల్లోకి నీరు ఏమాత్రం వెళ్లకుండా కట్టడి చేసేందుకు ఇప్పటికే బోర్డు సిబ్బంది శ్రమిస్తోంది. పైగా డ్యాం హెడ్, 40వ కిలోమీటర్, 105వ కిలోమీటర్ వద్ద ఉన్న టెలిమెట్రీ పరికరాలను సైతం వినియోగంలోకి తీసుకుని రానున్నారు. వీటితో పాటు కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో గల డిస్ట్రిబ్యూటరీలను సైతం పూర్తిగా మూసివేసేలా చర్యలు చేపట్టారు. 105వ కిలోమీటర్ వద్ద నుంచి ఆంధ్రాలోని 84 కిలోమీటర్ల పొడవునా నీరు ప్రవహించి ఎంపీఆర్ వరకు వెళ్లేందుకు ఎలాంటి అంతరాయం కలగకుండా పకడ్బందీగా నిఘా పెట్టేలా సిబ్బందిని ఆదేశించారు. సాగుకు ఏమాత్రం వినియోగించకుండా నీటిని పూర్తిగా తాగుకు మళ్లించే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశారు.

అంతా అయోమయం

జిల్లాలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చుతోంది. వర్షాభావ పరిస్థితులతో జిల్లాలోని జలాశయాలు అడుగంటుతున్నాయి. అటు తుంగభద్ర, ఇటు శ్రీశైలం జలాశయాల్లో కూడా పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. జిల్లా వాసులకు ఇది ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు పట్టణాలు, పల్లెలు దాహంతో అలమటించే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి. అధికారుల్లో అంతా అయోమయం..గందరగోళం. బుధవారం జరగనున్న నీటిపారుదల సలహామండలి సమావేశానికి అధికారులు సమాయత్తమవుతున్నారు. ప్రజాప్రతినిధులు బాణాలు సంధించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో తాగు, సాగు నీటి పరిస్థితిని ఒకసారి సమీక్షించుకోవాల్సిన అవసరముంది. జిల్లా తాగునీటికి గుండెకాయలాంటి పీఏబీఆర్‌లో 1.5 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నాయి. మిగతా రిజర్వాయర్లలో నీటినిల్వ ఆందోళనకరంగా ఉంది. జిల్లాలో కదిరి, ధర్మవరం, హిందూపురం, గోరంట్లలో తాగునీటి సమస్య జటిలంగా మారింది. కదిరిలో పదిరోజులనుంచి నీటిసరఫరా ఆగిపోయింది. ఇంతేకాదు. జిల్లాలో సుమారు 300 గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతోంది. గత సంవత్సరం హెచ్ఎల్‌సీకి జూలై 23నే నీటిని విడుదల చేశారు. ఈఏడాది నెల ఆలస్యంగానైనా కాలువకు నీటిని విడుదల చేయలేదు. జిల్లా తాగునీటికి 10 టీఎంసీలు అవసరమవుతాయి. గత సంవత్సరం హెచ్చెల్సీ నుంచి 9 టీఎంసీలే వచ్చినా తాగునీటి ఇబ్బందులు ఎదురు కాలేదు. హంద్రీనీవా సుజల స్రవంతి(హెచ్ఎన్ఎస్ఎస్)నుంచి ఊహించిన దానికంటే అధికంగా నీరు రావడంతో తాగునీటి సమస్య తలెత్తలేదు. కానీ.. ఈఏడాది.. జలాశయాల్లో నీటి నిల్వల పరిస్థితి చూస్తే తాగునీటి సమస్య ఎంత తీవ్రతరమవుతుందోననే ఆందోళన పెరుగుతోంది.



సినిమా గైడ్

ఉరవకొండ

మల్లేశ్వర	: జయ జానకి నాయక
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
బాలాజీ	: వివేకం

మధ్యాహ్న భోజనం తనిఖీ

ఉరవకొండ: స్థానిక ఇందిరా నగర్‌లోని మండల పరిషత్‌ప్రాథిమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈఓ ఈశ్వరయ్య తనిఖీ చేశారు. నీళ్లసాంబారు, ఉడకని అన్నం పెడుతున్నారని విద్యార్థుల తల్లిదం డ్రులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఎంఈఓ పాఠశాలను సందర్శిం చారు. నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఏజెన్సీ నిర్వాహ కులకు సూచించారు. అలాగే ఉరవకొండలోని ప్రైవేట్ పాఠశాలలను తని ఖీ చేశారు. ఆ పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు.

కుక్కల దాడి నుంచి జింకపిల్లను కాపాడిన యువకులు



పోలీసులకు జింకను అప్పగిస్తున్న యువకులు

ఉరవకొండ: మండల పరిధిలోని రేణుమాకులపల్లి గ్రామ శివారులోని ఓ వామిదొడ్డి సమీపానికి మంగళవా రం ఉదయం ఓ జింకపిల్ల రాగా కుక్కలు దాడిచేశాయి. గ మనించిన ఆ గ్రామ యువకులు కుక్కలను తరిమి జిం కను కాపాడారు. ఆ జింకను ఉరవకొండ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నాగేశ్‌బాబుకు అప్పగించారు. జింకను ఫారెస్ట్ అధి కారులకు అందజేస్తామని ఎస్ఐ తెలిపారు. యువకులను ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొలకతాళ్ల ఆంజనేయస్వామి వార్షికోత్సవం

వజ్రకరూరు: స్థానిక మొలకతాళ్ల ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం నాల్గవ వార్షికోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో గణపతిపూజ, పంచామృతాభిషేకం, మాన్యసూక్తం, ఆకుపూజ కార్యక్రమా లు నిర్వహించారు. మహిళలు, యువకులు అధిక సం ఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సబ్సిడీ రుణాల కోసం ఇంటర్వ్యూలు

కూడేరు: సబ్సిడీ రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీ ఓ లక్ష్మీనారాయణ తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం

ఉరవకొండ: మండల కేంద్రంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని లయన్స్ క్లబ్, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ యోగా సెంటర్‌లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. డిగ్రీ కళాశాలలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రమూర్తి, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ పనులకు నిధుల మంజూరు

ఉరవకొండ: ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ చొరవతో మేజర్ గ్రామ పంచాయతీకి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు మంజూరయ్యాయని ఎంపీడీఓ శివకుమార్ తెలి పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వల్ల మురుగు నీరు సమస్య తీరు తుందన్నారు.

లక్ష్యానికి మించి పంట రుణాలు: ఏపీజీబీ ఆర్ఎం

ఉరవకొండ: అనంతపురం రీజన్‌లో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా ఖరీఫ్ సీజన్‌లో రూ . 900 కోట్ల రుణాలు అందజేశామని ఏపీజీబీ ఆర్ఎం జయసింహారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో మం గళవారం తనిఖీ చేశారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం



వేలంపాటలో లడ్డు దక్కించుకున్న భక్తుడు

ఉరవకొండ: మండల కేంద్రంలో మంగళవారం కూడా కొన్ని గణేష్ విగ్రహాలకు నిమజ్జన కార్యక్రమాన్ని ఘ నంగా నిర్వహించారు. స్థానిక లక్ష్మీ నరసింహ కాలనీలోని వినాయక మండపంలో ప య్యావుల శ్రీనివాసులు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయ నకు తీర్థ ప్రసాదాలను అంద జేశారు. ఉరవకొండలోని ప లుకూడళ్లలో ఏర్పాటు చేసిన విగ్రహాలను వీధుల్లో ఊరేగించారు. యువకులు, చిన్నా రులు నృత్యాలు చేసుకుంటూ కేరింతల నడుమ విగ్ర హాల నిమజ్జన కార్యక్రమానికి తీసుకెళ్లారు. పీఏబీఆర్, పెన్నానదిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

వినాయకుడి లడ్డు వేలం: మండల కేంద్రంలోని పాతపేట ఆంజనేయస్వామి గుడి వద్ద మండపంలో కొలువుదీర్చిన వినాయకుడి లడ్డుకు వేలం పాట నిర్వ హించారు. ఉప్పర శ్రీరాములు లడ్డును రూ. 33 వేలకు దక్కించుకున్నారు. కలశం, కడువాను రూ. 11,116లకు గుర్రం సూర్యనారాయణ దక్కించుకున్నారు. అలాగే కాణి పాక వరసిద్ధి వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వ హించిన లడ్డు నాగభూషణం రూ. 76 వేలకు, శాలువా ను సూర్యనారాయణ రూ. 33 వేలకు, కండువాను విజ యకుమార్ రూ. 10,500లకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్యారం కేశవానంద, పాల గోవిందు, సుదీప్, తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: మండల కేంద్రంలోని వినాయక విగ్రహా లను మంగళవారం నిమజ్జనానికి తరలించారు. యువ కులు నిమజ్జనం సందర్భంగా రంగులు చల్లుకుంటూ కోలాహలంగా సాగింది. ఎటువంటి సంఘటనలకు జర గకుండా పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. విగ్రహాలను ఊరేగించి నిమజ్జనానికి తరలించారు.

అధికారుల గైర్హాజరుతో మండల సమావేశం వాయిదా

బెళుగుప్ప: ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కరిం చేందుకు మంగళవారం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం అధికారుల గైర్హాజరుతో వాయిదా పడింది. పలు శాఖల అధికారులు సమావేశానికి రాకపోవ డంతో అధికారులు లేనప్పుడు సమస్యలు పరిష్కార మయ్యేదెన్నడంటూ సభ్యులు, టీడీపీ నాయకులు ఆ గ్రహం వ్యక్తం చేశారు. అధికారులు లేకపోతే సమావే శాలు ఎందుకంటూ వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. దీంతో సభ్యులు, అధికారులు సమావేశం నుంచి వెను దిరిగారు. అనంతరం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ తిరుపతమ్మ, వైస్ ఎంపీపీ తిమ్మప్ప, మండల పరిషత్ సలహాదారుడు, టీడీపీ రాష్ట్రనాయకుడు ఉ మా మహేశ్వర నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవే శపెడుతోంది. ఈ పథకాలు అర్హులకు చేరుతున్నాయా లేదా, సమస్యలపై చర్చించేందుకు అధికారులు త రచూ సమావేశానికి గైర్హాజరవుతున్నారన్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్‌కు, ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.



బయటికి వెళుతున్న అధికారులు, సభ్యులు

టీడీపీ హయాంలోనే ఉరవకొండ అభివృద్ధి

ఎమ్మెల్సీ కేశవ్ చొరవతోనే అండర్ డ్రైనేజీకి నిధులు: టీడీపీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ఉరవకొండ: టీడీపీ హయాంలోనే ఉర వకొండ అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిం దని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ రాష్ట్రంలో ఏ గ్రామ పంచాయతీకి రూ. 4 కోట్లకు మించి నిధులు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతీ సుకుని కొట్లకొద్దీ మంజూరైన నిధులను మేజర్ పంచాయతీకి మళ్లించడం జరిగింద న్నారు. రూ. 13.57 కోట్లతో అండర్ గ్రౌండ్‌డ్రై నేజీ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుంద న్నారు. ఇప్పటికే ఉరవకొండలో రహదారుల విస్తరణ పనులు, రూ. 9 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గ అభి వృద్ధే ధ్యేయంగా టీడీపీ కృషి చేస్తోందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్‌కు ధన్య వాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ సుంకు రత్నమ్మ, ఆసుపత్రి కమిటీ చైర్మన్ యేళ్ల శంకరప్ప, మండల కన్వీనర్ విజయభాస్కర్, పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, టీడీపీ నాయకులు రేగాటి నాగ రాజు, ప్యారం కేశవానంద, సీతారాములు, భూషప్ప, రామాంజినేయులు, లాల్‌స్వామి, సలాం, శివ, రహం తుల్లా, భీమేశ్, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి: సీపీఎం

కూడేరు: మండలంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కూడేరు డిప్యూటీ తహసీల్దార్ బషీరా అహ్మ ద్‌కు వివిధ సమస్యలతో కూడిన వినతి ప త్రాన్ని అందజే శారు. ఈ కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కార్యాదర్శి రంగా రెడ్డి,మండల కార్యదర్శి నాగేష్, వీరుపాక్షి, వీరప్ప, సరస్వతి, కరీం, నరసింహులు తదితరులు ఉన్నారు.

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు: సీఐ

ఉరవకొండ: బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని సీఐ చిన్నగౌస్ పేర్కొన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఎక్సైజ్ సీఐ పవన్, ఎస్ఐ నాగే శ్‌బాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంపై కూడా సమీక్షించారు. అసాంఘిక కార్యకలాపా లపై దృష్టి ఉంచాలని సూచించారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళ వారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యసాయి కళాశాల ప్రొఫెసర్ ప్రభుల్లా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలు గుభాషను కాపాడుకోవాల్సి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రామచంద్రమూర్తి, వైవిస్ ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి, ఐసీఏసీ కో-ఆర్డినేటర్ శైలజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండల పరిధిలోని కొనకొండ్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హెచ్ఎం మనో హర్ ఆధ్వర్యంలో విద్యార్థులు తెలుగుభాష దినోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ తెలుగు భాష ఔన్నత్యాన్ని వివరించారు.

అభివృద్ధికే పట్టం: టీడీపీ

బెళుగుప్ప: తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఓటర్లు నంద్యాల ఉప ఎన్ని కల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించారని ఎన్నికల విజయంపై టీ డీపీ నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర నాయకుడు ఉమా మహేశ్వరనాయుడు, ఎంపీపీ తిరు పతమ్మ, వైస్ ఎంపీపీ తిమ్మప్ప, మండల కన్వీనర్ ప్రసాద్, నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షనేత జగన్ ముఖ్యమం త్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే ప్రజలు బుద్ధిచెప్పా రన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం




తెలుగు తల్లికి పూలమాలలు వేస్తున్న తెలుగుభాషా పరిరక్షణ సమితి సభ్యులు, ఎస్ఎస్‌బీఎన్ కాలేజీ అధ్యాపకులు

అనంతపురం టౌన్: గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లావ్యాప్తంగా తెలుగుభాషా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలుగుభాషకు ప్రపంచవ్యాప్తంగా వన్నె తెచ్చిన గిడుగు రామ్మూర్తితోపాటు తెలుగుతల్లికి పూలమాలలు వేసి వేడుకలు జరుపుకున్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌వీ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి పలువురు సాహితీవేత్తలు నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్‌వీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ అధ్యక్షతన తెలుగుతల్లి విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలుగుతల్లికి పూలమాలలు వేసి, జై తెలుగుతల్లి... తెలుగుభాష వర్ధిల్లాలి అంటూ నినదించారు.

సాహితీవేత్తల ఆధ్వర్యంలో...

అనంత సాహితీవేత్తల ఆధ్వర్యంలో తెలుగుతల్లికి జలాభిషేకం నిర్వహించా రు. కరువుజిల్లా అనంతలో వర్షాలు సుభిక్షంగా కురవాలని కోరుతూ కవులు, సాహితీవేత్తలు, సాహితీప్రియులు తెలుగుతల్లి విగ్రహానికి 108 కలశాల జలంతో అభిషేకించారు. అనంతరం పూలమాలలు సమర్పించారు. కార్యక్రమంలో ఉమర్ అలీషా సాహితీసమితి రియాజుద్దీన్, కబీర్ అకాడమీ షరీఫ్, వెన్నెల సాహిత్యవేదిక ఆకుల రఘురామయ్య, మధురశ్రీ, నాగేంద్ర, సాహితీ స్రవంతి సూర్యనారాయణరెడ్డి, రసూల్, శ్రీధర్‌నాయుడు, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీ జూనియర్ కళాశాలలో...

తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా ఎస్‌వీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేడుకలకు డీఈఓ లక్ష్మీనారాయణ, ఏసీ గోవిందనాయక్ ముఖ్య అ తిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగుభాషపై తమకున్న మమకారం గురించి తెలియజేశారు. కవులు, పండితులు, మేధావులు, ఆఖరుకు విదేశీయులు, పరభాషా పాలకులు సైతం మెచ్చుకున్న భాష తెలుగు అని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. ప్రస్తుతకాలంలో పరభాషపై వ్యామోహం పెరుగుతోందని, అమ్మలాంటి తెలుగు భాషను కాపాడుకోడానికి విద్యార్థిదశనుంచే చర్చలు ప్రారంభం కావాలన్నారు. మమ్మీ... డాడీ..ల స్థానంలో అమ్మానాన్న అనే తీయటి పదాలు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ, ఎర్రిస్వామి, తులసిరెడ్డి, సంజీవకుమార్, ఆదినారాయణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బుక్‌హౌస్‌లో...

క్లాక్‌టవర్ వద్దగల విశాలాంధ్ర బుక్‌హౌస్‌లో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. జిల్లా అరసం అధ్యక్షుడు మల్లెల నరసింహమూర్తి ముఖ్య అతిథిగా హాజరై గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలుగుభాషతోనే జాతి మనుగడ సాధ్యమవుతుందన్నారు. సవరల జాతికి వాడుకభాషను అం దించే దిశగా ఆ భాష నేర్చుకుని.. ఆ జాతికి ఎనలేని కృషి చేసిన మహోన్నతుడు గిడుగు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బుక్‌హౌస్ మేనేజర్ చెట్ల ఈరన్న, సిబ్బంది జయరాములు, శ్రీనివాసులు, ప్రవీణ్, హరీష్, రమేష్ పాల్గొన్నారు.

ఎస్ఎస్‌బీఎన్‌లో...

ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం విద్యార్థులు తెలుగు భాషా సూక్తులను ప్లకార్డులద్వారా ప్రదర్శిస్తూ నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ పీఎల్ఎన్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ నాగత్రిశూలపాణి, ఆంధ్రవిభాగాధ్యాపకుడు రసూల్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం తెలుగుభాషను పరిరక్షిద్దాం.. తెలుగులోనే మాట్లాడుదామని నినాదాలు చేస్తూ తిరిగి కళాశాలకు చేరుకున్నారు.

ఘనంగా ధ్యాన్‌చంద్ జయంత్యుత్సవాలు

అనంతపురం స్పోర్ట్స్: హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంత్యుత్సవాలు మం గళవారం స్థానిక అనంత క్రీడాగ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం హాకీ పోటీలతోపాటు ధ్యాన్‌చంద్ జయంత్యుత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ సీబీఆర్ డైరెక్టర్ దశరథ్‌రాముడు, స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధ్యాన్‌చంద్ భారత హాకీకి చేసిన సేవల గురించి వివరించారు. అనంతరం ర్యాలీని ప్రారంభించారు.

హాకీ విజేత రాణిరాంపాల్.. ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన హాకీ టోర్నీలో మొత్తం 17 జట్లు పాల్గొన్నాయి. నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన ఈ టోర్నీ ఫైనల్స్‌లో సచిన్ టెండూల్కర్, రాణిరాంపాల్ జట్లు తలపడ్డాయి. 3-0 గోల్స్ తేడాతో రాణిరంపాల్ జట్టు విజయం సాధించి టైటిల్ కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ కోచ్‌లు లక్ష్మీనారాయణ, భాస్కరాచార్య, అనిల్‌కుమార్, జగదీష్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: అర్జున్‌రెడ్డి
గౌరి	: ఫిదా
గాయత్రి	: వీఐపీ-2
గౌతమి	: లై
త్రివేణి	: వివేకం
తరంగిణి	: ఆనందో బ్రహ్మ
తేజస్విణి	: ఏ జెంటిల్‌మెన్
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: అర్జున్‌రెడ్డి
స్వప్న	: లయన్స్ గేట్
శ్రీవెంకటేశ్వర	: జయ జానకీ నాయక
నీలిమా	: అమీ తుమీ

సీపీఎస్ రద్దు కోరుతూ ఎస్టీయూ ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

అనంతపురం అర్బన్: కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చే యాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ ఆందోళన చేపట్టింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందు, ప్రధా న కార్యదర్శి రామన్న మాట్లాడుతూ.. 2004 సెప్టెంబర్ 1 నుంచి సీపీఎస్ విధానం తీసుకువచ్చారన్నారు. దీనివల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పదవీ విరమణ తర్వాత భద్రత లేకుండా పోయిందన్నారు. షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి తద్వారా వచ్చే లాభాల నుంచి పెన్షన్ చెల్లిస్తామనడం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. అందుకే సీపీఎస్‌ను రద్దు చేయాలని పదేళ్లకుపైగా పోరాటాలు చేస్తున్నామన్నారు. అయినా పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసేంతవరకూ ఉపాధ్యాయులతో కలిసి ఎస్టీయూ ఉద్యమిస్తుందన్నారు. ఈ ఆందోళనకు ఎమ్మెల్సీ వెన్నపూసగోపాల్ రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు సూ ర్యుడు, రమణారెడ్డి, సూర్యనారాయణగౌడ్, చంద్రశేఖర్, రామాంజనేయులు, గంగాధర్‌రెడ్డి, సంతోష్, మాదన్న, ఆనంద్‌రెడ్డి, నాగభూషణ, దేవసుధాకర్, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, క్రిష్ణమోహన్, పీఈటీల సంఘం అధ్యక్షుడు లింగమయ్య, యూటీఎఫ్ నేత సురేష్ పాల్గొన్నారు.

ఒక్కరోజు ప్రిన్సిపాల్..

నేడు పదవీ విరమణ

పరిగి: కొడిగెనహళ్లి ఏపీఆర్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్‌గా గోపాలక్రిష్ణ ఒక్క రోజుకే పరిమితమయ్యారు. కర్నూలు జిల్లా ఆరేకల్ గురుకుల పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ పదోన్నతిపై ఏపీఆర్ఎస్ పా ఠశాలకు ప్రిన్సిపాల్‌గా వచ్చారు. ఇప్ప టివర కు ఆస్థానంలో ఎఫ్ఏ సీ ప్రిన్సిపాల్‌గా వా సుదేవరెడ్డి కొనసాగుతూ వచ్చారు. కొసమెరుపేమిటంటే మం గళవారం బాధ్యతలు స్వీకరించిన ఆయన బుధవారం పదవీ వి రమణ చేయను న్నారు. దీంతో ఒక్కరోజు ప్రిన్సిపాల్‌గా కొనసా గనున్నారు.




బాధ్యతలు స్వీకరిస్తున్న గోపాలక్రిష్ణ

తుంగభద్ర జలాశయ సమాచారం

29-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1621.27	1617.67
సామర్థ్యం (టీఎంసీలు)	61.740	52.150
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	17, 443	5, 825
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	769	7, 920



దినఫలాలు




అదృష్టసంఖ్యలు : 3, 5



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.


-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

తాతయ్య కోసం.. ఓ యాప్



ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.

క్లిక్ అండ్ ఫైండ్



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్స్, బయోకెమిస్ట్స్, ఎపిడెమియోలజిస్ట్స్, న్యూరో సైంటిస్ట్‌లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'


- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'


- హెజ్ మాస్నిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

ఔనా!

నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.



దారి కనుక్కోండి



చెప్పగలరా?


జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?



అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : జాతీయం
జంతర్‌మంతర్ : 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో


డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?

రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి

పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి



పదాలు గుర్తించండి

shoe
duck
doll
globe
block
green



x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ……………
2. LDOR ▶ ……………
3. ALPM ▶ ……………
4. TLAL ▶ ……………

జంతర్ మంతర్

1. రాయంజకీ ▶ ……………
2. అన్నతంత్యు ▶ ……………
3. నీఅతివి ▶ ……………
4. నంవమార్త ▶ ……………

పేదల గుండెచప్పుడు పరిటాల

రాజకీయాల్లో చెరగని ముద్ర
నేడు రవీంద్ర 60వ జయంతి



పరిటాల రవీంద్ర

అనంతపురం అర్బన్: బడుగు, బలహీనవర్గాల కోసం ఎన్నో పోరాటాలు, త్యా గాలు చేసిన కుటుంబంలో జన్మించిన పరిటాల రవీంద్ర.. పేదల గుండె చప్పుడుగా మారిపోయారు. అందుకే ఆయన భౌతికంగా దూరమై 12 సంవత్సరా లు గడిచిపోయినా... ఇంకా వారిలో ఆయన జ్ఞాపకాలు చెదిరిపోలేదు. లక్షలాది ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. ఆయన 60వ జయంతి బుధవారం జరగనుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో కీలకంగా వ్యవహరించిన ఆయనను ఒకసారి మననం చేసుకోవాల్సిన అవసరముంది. టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్వయంగా పరిటాల రవీంద్రను పార్టీలో చేర్పించుకున్నారు. తరువాత టీడీపీ తరపున పోటీచేసి ఘన విజయం సాధించారు. ఎన్టీఆర్ మంత్రి వర్గంలో కార్మిక శాఖమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కొన్ని రాజకీయ ప్రకంపనలతో పరిటాల రవీంద్ర రాజకీయ జీవితం సంచనాల మధ్య ఒడిదుడుకులుగా సాగుతూ వచ్చింది. ఇప్పటికీ ఆయన పేరు చెబితే చాలు.. అభిమానుల గుండెలు ఉప్పొంగుతాయి. రాజకీయంగానే కాదు... సామాజిక సేవా కార్యక్రమాలు కూడా తనదైన శైలిలో నిర్వహించి అందరినీ మెప్పించారు. అందుకే ఆయన జన్మదినం, వర్ధంతి వచ్చినప్పుడల్లా అభిమానులు తరలివచ్చి నివాళులర్పించి తమ అభిమానం చాటుకుంటూ ఉంటారు. అనంత రాజకీయాల్లో పరిటాల ఎన్నటికీ చెరగని ముద్ర వేశారు. ప్రధానంగా తెలుగుదేశం పార్టీకి అప్పట్లో ఆయన వేసిన పునాదే ఇప్పటికీ పార్టీకి బలంగా కొనసాగుతోంది. నేటికీ ఆ పార్టీ శ్రేణుల్లో అదే అభిమానం నెలకొంది. ధర్మవరం, పెనుకొండ, తాడిపత్రి ప్రాంతాల్లో అప్పట్లో తెలుగుదేశం జెండాలు కూడా కట్టలేని పరిస్థితి ఉండేది. పరిటాల రవీంద్ర రాజకీయాల్లోకి అడుగు పెట్టిన తర్వాత టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ఎనలేని ధీమా వచ్చింది. ఎంతోమందిని రాజకీయంగా ప్రోత్సహించారు. తన స్వగ్రామం వెంకటాపురం సమీపంలోని తిరుమలదేవరగుడి పునర్నిర్మాణం కూడా ఆయన జీవితంలో ఒక మైలురాయిగా నిలిచిపోయిందనే చెప్పవచ్చు. కరువుతో తమ ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేయలేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులకు ఉచిత వివాహాల పేరుతో చేయూతనిచ్చి వారి గుండెల్లో నిలిచిపోయారు. తిరుమల దేవర ఆలయంలో ఎంతో మంది పేద ఆడబిడ్డలకు సంప్రదాయబద్ధంగా పెళ్లిల్లు జరిపించారు. పరిటాల రవీంద్ర ఫ్యాక్షనిస్టుగా ముద్రపడినా ఆయన ఆలోచనలు, ఆశయాలు అందుకు భిన్నంగా సాగాయని చెబుతుంటారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని నిత్యం ఆలోచించేవారు. ఆరాటపడేవారు. అదే ఆశయం కోసం తమ శత్రువులతో పోరాటాలు సాగించి ప్రాణాలు అర్పించారని ఆయన అభిమానులు చెబుతుంటారు. తనకు ముప్పు ఉందని సంకేతాలు అందినా.. తనను నమ్ముకున్న వారి క్షేమం ముఖ్యమని ధైర్యంగా నిలబడ్డారు. తమ అనుచరుల ప్రాణాలు కాపాడుకోవడానికి వారిని అజ్ఞాతంలోకి పంపారు. ఫ్యాక్షన్ ముద్ర వేసుకుని అనేక గ్రామాల్లో ప్రశాంతత నెలకొల్పిన ప్రజా నాయకుడు పరిటాల రవీంద్ర, అందుకే ఆయన ఇప్పటికీ అనంత రాజకీయాల్లో చెరగని ముద్రవేశారని చెప్పుకుంటున్నారు. నేటికీ మరువలేని మనిషిగా నిలిచారు.

జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు

రామగిరి: పరిటాల రవీంద్ర జయంతిని బుధవారం వెంకటాపురంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మండలంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పరిటాల రవీంద్రను స్మరిస్తూ పంచాయతీ కేంద్రాల్లో అభిమానులు పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఉదయం 8.30 గంటలకే పరిటాల రవీంద్ర కుటుంబ సభ్యులు ఘాట్ వద్దకు వెళ్లి ఘనంగా నివాళులర్పించనున్నారు. అభిమానులు, కార్యకర్తలు కూడా వెంకటాపురం తరలివెళ్లి జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు.



హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

కసాపురం హుండీ ఆదాయం రూ.42.07 లక్షలు

గుంతకల్లురూరల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ హుండీని మంగళవారం ఈఓ అధ్యక్షతన లెక్కించారు. రూ. 42.07 లక్షల నగదు, 28 గ్రాముల బంగారం, 1.6 కిలోల వెండి వచ్చినట్లు ఆలయ ఈఓ ముత్యాలరావు తెలిపారు. 42 రోజులకు సంబంధించి భక్తులు వేసిన కానుకలు, నగదు లెక్కించామన్నారు. సాయంత్రం వరకు ఈ లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, సభ్యులు జగదీష్‌ప్రసాద్, గుడిపాటి ఆంజనేయులు, చెల్లూరి నరసింహులు, నారాయణస్వామి, విజయలక్ష్మి, ప్రసాద్ రెడ్డి, ఆలయ ఏఈఓ మధు, సూపరిటెండెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ వేమన్న, స్వచ్ఛంద సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగిన ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ

అనంతపురం కలెక్టరేట్: జిల్లావ్యాప్తంగా పలు మండలాల్లో మంగళవారం ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కొనసాగింది. ఒక రోజులో 6137 మంది రైతులకు 1048 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 26,745 మంది రైతులకు 4,685 క్వింటాళ్లు పంపిణీ చేశారు. కాగా, పంపిణీ సమయంలో పలుమార్లు సర్వర్ సమస్య ఉత్పన్నం కావడంతో అటు రైతులు, ఇటు వ్యవసాయ అధికారులు, సిబ్బంది ఇబ్బందులకు గురయ్యారు.

తాగునీటికే ప్రాధాన్యం

> పదేళ్ల శ్రీరామిరెడ్డి పథకం పాపమెంత?
> మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి-అనంతపురం: జిల్లాకు ఏ వైపునుంచి నీటిని తీసుకొచ్చినా తాగునీటికే ప్రాధాన్యమిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. బుధవారం తుంగభద్రనుంచి ఎగువకాలువ (హెచ్‌ఎల్‌సీ)కు నీటిని వదులుతారన్నారు. మంగళవారం జిల్లా పరిస్థితులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది కృష్ణా నీరు రావడం కూడా ఆలస్యమవుతోందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు నీరు చేరిన తరువాత ముచ్చుమర్రినుంచి ముందుగానే హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కాలువకు నీటిని తీసుకుంటామన్నారు. 785 అడుగుల నీటిమట్టం నుంచే శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కాలువకు నీటిని తీసుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో తాగునీటి సమస్య జటిలమైందన్నారు. మంగళవారం టీబీడ్యాం బోర్డు మీటిం గ్ జరిగిందని, ఆమేరకు తక్షణ అవసరంగా హెచ్‌ఎల్‌సీకి నీటిని విడుదల చేయాలని కలెక్టర్ వీరపాండ్యన్ ముందుగానే లేఖరాశారని వివరించారు. హెచ్‌ఎల్‌సీ ద్వారా తీసుకున్న నీటిని పీఏబీఆర్, ఎంపీఆర్, సీబీఆర్‌లలో నిల్వ చేసి తాగునీటి అవసరాలకు వినియోగిస్తామని చెప్పారు. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కాలువ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే 60శాతం పనులు పూర్తయ్యాయన్నారు. ప్రధాన కాలువ పనులు పూర్తి కావడానికి ఏడేళ్ల సమయం పట్టిందని, మూడునెలల్లో కాలువ వెడల్పు పనులు చేయించడం చంద్రబాబుకే సాధ్యమవుతోందని చెప్పారు. అనంతకు నీటికొరత రాకుండా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. శ్రీరామిరెడ్డి ఎత్తిపోతల పథకంపై గత పాలకులు పదేళ్ల కాలంలో చేసిన పాపమెంతో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ పథకంపై సమగ్ర నివేదిక కోరామన్నారు. దాన్ని బాగుచేయడానికి ఎంత ఖర్చయ్యేదీ అంచనా వేయాల్సి ఉందన్నారు. సమావేశంలో కలెక్టర్ వీరపాండ్యన్, ఎమ్మెల్సీ శమంతకమణి తదితరులు పాల్గొన్నారు.

అనంత సాహితీవేత్తలకు పురస్కారాలు



గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా మాతృభాషా పురస్కారాలు అందుకుంటున్న జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జూపల్లి ప్రేమ్‌చంద్, రచయిత డాక్టర్ పతికి రమేష్ నారాయణ, ఉమ్మడిశెట్టి సాహితీ అవార్డు వ్యవస్థాపకుడు రాధేయ

మతసామరస్యానికి ప్రతీక గణేష్ పండుగ : మేయర్

అనంతపురం కార్పొరేషన్ : వినాయక చవితి పండుగ మతసామరస్యానికి ప్రతీక అని నగర మేయర్ స్వరూప అన్నారు. మంగళవారం స్థానిక సత్యదేవనగర్ కాలనీలో గణేష్ మండపం 32వ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గణేష్ ఉత్సవాలు అందరిలో లౌకికతత్వాన్ని నింపుతాయని, మత సామరస్యానికి వేదికగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో సమితి నిర్వాహకులు నాగభూషణం, రమేష్, ప్రకాష్, యువకులు పాల్గొన్నారు.







నగరంలోని ప్రధాన వీధుల గుండా మంగళవారం రాత్రి నిమజ్జనానికి తరలుతున్న వినాయక విగ్రహాలు, తండోపతండాలుగా తరలివచ్చిన జనం... కేరింతలు, లేజర్ వెలుగుల్లో యువకుల కోలాహలం






ఇస్కాన్‌లో రాధాష్టమి పూజలు


పూజలందుకుంటున్న రాధాకృష్ణులు

అనంతపురం టౌన్ : రాధాష్టమిని పురస్కరించుకుని మంగళవారం నగర శివారులోని ఇస్కాన్ మందిరంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో రాధా మాత నిజ పాద దర్శనం కల్పించారు. ఉదయం రాధాకృష్ణులకు అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. ఇస్కాన్ దక్షిణ భారత అధ్యక్షుడు సత్యగోపీనాథ్ దాస్ భాగవత ప్రవచనం, రాధాదేవి చరిత్ర వివరించారు. కార్యక్రమంలో ఇస్కాన్ అనంతపురం మేనేజర్ దామోదర్ గౌరంగదాస్, భక్తులు పాల్గొన్నారు.

పచ్చదనం కోసం గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్‌తో అవగాహన

ఎస్కేయూ : ఎస్కేయూలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం ఎస్కేయూ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్‌బాబు గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ అధికారులతో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇందులో భాగంగా ఆది ఫౌండేషన్, వాతావరణ కేంద్రానికి మధ్య పది ఎకరాల ఖాళీ స్థలంలో పచ్చదనం, సుందరీకరణ పనులు చేపట్టనున్నారు. కార్యక్రమంలో వర్సిటీ ఇంజనీర్లు మధుసూదన్‌రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

సెక్షన్ 51 విచారణను వెంటనే రద్దు చేయాలి

-బ్యాంకు ఉద్యోగుల కో ఆర్డినేషన్ కమిటీ

అనంతపురం సెంట్రల్ : జిల్లా కేంద్ర సహకార బ్యాంకుపై సెక్షన్ 51 కింద చేపట్టిన విచారణను వెంటనే రద్దు చేయాలని బ్యాంకు ఉద్యోగుల కో-ఆర్డినేషన్ కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక సహకార బ్యాంకులో మంగళవారం కమిటీ అధ్యక్షుడు రుషేంద్రబాబు విలేకరులతో మాట్లాడారు. కేంద్ర సహకార బ్యాంకులో సెక్షన్ 51 పేరుతో నిర్వహిస్తున్న విచారణ చట్టరీత్యా విరుద్ధమన్నారు. వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైద్యనాథన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగానే చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం లేకుండా బ్యాంకుకు స్వయం ప్రతిపత్తి కల్పించాలన్నారు. అందులో భాగంగా డిపాజిట్ల సేకరణ, ఆర్థిక అభివృద్ధి, బ్యాంకు రుణాలు ఇవ్వాల్సిన బాధ్యత సొసైటీలదే అన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు మున్వర్‌బాషా, సుఖదేవ్‌బాబు, అనిల్‌కుమార్‌రెడ్డి, జానకీరామిరెడ్డి, అనంత పద్మనాభ, మల్లికార్జునుడు పాల్గొన్నారు.

షిర్డీ శతాబ్ది ఉత్సవాల్లో అనంత చిన్నారులు

అనంతపురం టౌన్ : షిర్డీలో నిర్వహిస్తున్న శతాబ్ది ఉత్సవాల్లో అనంత చిన్నారులు ప్రదర్శన ఇచ్చారు. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నగరంలోని అరవింద నృత్య శిక్షణాలయం నాట్యాచార్యులు సూర్యప్రసాద్ శిష్యబృందం సౌమ్య, శ్రావణి, కావ్య, రాధిక, సాయికీర్తన మంగళవారం షిర్డీలో సంస్థాన ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఈ చిన్నారులు భరతనాట్యం, కూచిపూడి ప్రదర్శనలిచ్చారు. ఈసందర్భంగా సంస్థాన ట్రస్టు ఈఓ కోటె, సభ్యులు ఉల్లాస్, లక్ష్మణ్, దేశ్‌పాండేలు చిన్నారులను సత్కరించారు. ప్రదర్శనలో గాత్రం మాధురి, తబలా నాగేశ్వరరావు సహకరించారు.

మైనార్టీల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

అనంతపురం సెంట్రల్ : మైనార్టీల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక డ్రైవర్స్ కాలనీలో మైనార్టీ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అర్హులందరూ సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కుట్టు శిక్షణ ఇచ్చి కార్పొరేషన్ ద్వారా కుట్టుమిషన్ అందిస్తామన్నారు. అర్హులందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్‌మోద్దీన్ మాట్లాడుతూ పేద ముస్లింలకు దుల్హాన్ పథకం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. అనంతరం మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ ఈడీ తాజుద్దీన్, మైనార్టీ సంక్షేమ శాఖాధికారి బాషా పాల్గొన్నారు.

లక్ష మంది... లక్ష మొక్కలు

- అనంతలో పచ్చదనానికి అడుగులు
- సెప్టెంబర్ 10న ముహూర్తం
- ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి వెల్లడి

అనంతపురం అర్బన్ : నగరాన్ని పచ్చదనంతో ఆదర్శంగా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది పెద్ద ఎత్తున మొక్కలు నాటుతామన్నారు. లక్ష మందితో లక్ష మొక్కలు నాటించాలని నిర్ణయించామన్నారు. సెప్టెంబర్ 10వ తేదీన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. వారం పాటు నగరంలో మొక్కలు నాటే కార్యక్రమం సాగుతుందన్నారు. ఇళ్ల పెరట్లు, ఆవరణలో పండ్ల మొక్కలు నాటిస్తామన్నారు. రోడ్లకు ఇరువైపుల, విద్యాలయాలు, కార్యాలయాల్లోనూ మొక్కలు నాటిస్తామన్నారు. పచ్చదనం పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులకు పచ్చదనంపై అవగాహన కల్పించడానికి ప్రముఖ గాయకుడు లెనిన్‌బాబు పాటల ద్వారా పాఠశాలల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని నగర ప్రజలు యజ్ఞంలా నిర్వహిద్దామన్నారు.

ఏజెంట్ల స్థావరాలపై డీటీసీ కొరడా

దుకాణాలకు తాళాలు వేసిన రవాణా సిబ్బంది


మూతపడ్డ దుకాణాలు

అనంతపురం టౌన్ : అనంతపురం ఆర్టీఏ కార్యాలయం సమీపంలోని దుకాణాల్లో సాగుతున్న ఏజెంట్ల స్థావరాలపై డీటీసీ డాక్టర్ సుందర్ వద్ది కొరడా ఝుళిపించారు. రవాణాశాఖ కార్యాలయాల వద్ద ఏజెంట్ల వ్యవస్థను ప్రక్షాళన చేయాలని రాష్ట్ర శాఖ అధికారుల నుంచి మంగళవారం అనంత అధికారులకు ఆదేశాలందాయి. ఈనేపథ్యంలో మధ్యాహ్నం కార్యాలయ పరిసరాల్లో ఏజెంట్లు ఉన్న దుకాణాలన్నింటినీ మూయించాలని సిబ్బందిని డీటీసీ ఆదేశించారు. దీంతో సిబ్బంది దుకాణాల వద్దకు వెళ్లి ఏజెంట్లను బయటకు పంపేసి తాళాలు వేశారు. కార్యాలయ పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు, స్పీడ్ గవర్నర్ దుకాణాల్లో ఏజెంట్లు తిష్టవేస్తున్నారన్న సమాచారం రావడంతోనే దుకాణాలను మూసివేయించినట్లు డీటీసీ పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఏజెంట్లు మళ్లీ కార్యాలయ పరిసరాల్లో కనిపిస్తే పోలీసు కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చర్యలు : అభిలాస్ సాహు

అనంతపురం సెంట్రల్ : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ అభిలాష్ సాహు పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో బలోపేతం కోసం కాంగ్రెస్ నుంచి కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. జిల్లాలో సభ్యత్వ నమోదుతో మంచి స్పందన వచ్చిందని, అదే తరహాలో గ్రామస్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకూ సభ్యులను నియమించి పార్టీ బలోపేతానికి చర్యలు చేపడతామన్నారు. ఒక్కొక్క పోలింగ్ బూత్‌కు 50 మంది సభ్యులను నియమించి కాంగ్రెస్ హయాంలోని పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. జిల్లా కేంద్రంలో ఏ బ్లాక్‌కు లక్ష్మణ్‌కుమార్, బీ బ్లాక్‌కు హరిరాయల్‌ను సభ్యులుగా నియమించినట్లు చెప్పారు. వారు స్థానికంగా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటా సత్యం, నగరాధ్యక్షుడు దాదాగాంధీ, నాయకులు రమణ, లక్ష్మన్న, రామాంజి, సుబ్బరాయుడు, హరిరాయల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్

అనంతపురం కార్పొరేషన్ : వినాయక నిమజ్జనం నిర్విఘ్నంగా సాగేలా చూడాలని కమిషనర్ మూర్తి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన శింగనమల చెరువు ప్రాంతంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నగరంలోని డివైడర్ల మధ్య మొక్కలు ధ్వంసం కాకుండా చూడాలని ఆదేశించారు. శింగనమల చెరువు వద్ద క్రేన్‌లు, ఫోకస్‌లైన్‌ల పనితీరును పర్యవేక్షించారు. ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల నిజాయితీ

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఆర్టీసీ ఉద్యోగులు మరోసారి నిజాయితీని చాటుకున్నారు. ప్రయాణికులకు సేవలందిస్తూనే వారు పోగొట్టుకున్న వస్తువులను తిరిగి ఇస్తూ ఔన్నత్యాన్ని చాటుకుంటున్నారు. మంగళవారం వృద్ధురాలు పార్వతమ్మ ధర్మవరం నుంచి వెల్దుర్తికి వెళ్తూ అనంతపురం డిపోలో దిగింది. ఈ క్రమంలో డబ్బు దాచుకునే చిత్తిని బస్టాండ్ ఆవరణలో పోగొట్టుకుంది. ఒక అమ్మాయి ఆ చిత్తిని తీసుకోవడం ఆర్టీసీ ఉద్యోగులు గమనించి ఆరాతీశారు. వృద్ధురాలితో విచారించి సరైన సమాధానం ఇవ్వడంతో ఆ చిత్తిని ఇచ్చారు. చిత్తిలో రూ.1200 నగదు, సెల్‌ఫోన్ ఉన్నట్లు తెలిపారు. కంట్రోలర్ శివలింగప్ప, డీఎన్ రెడ్డి ఉద్యోగులను అభినందించారు.

ముగిసిన జాతీయ క్రీడా పోటీలు

అనంతపురం స్పోర్ట్స్ : ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా పోటీల సంబరాలు మంగళవారం ముగిశాయి. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల ముగింపు సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎస్కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ జెస్సీ, సన్మానకర్తలు బాస్కెట్‌బాల్ శ్రీకాంత్‌రెడ్డి, కబడ్డీ విశ్వనాథ్ చౌదరి, వాలీబాల్ నరేష్ తల్లి చౌడమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రీడలకు ఆర్డీటీ సహకారాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు. కాగా క్రికెట్, అథ్లెటిక్స్, హాకీ, ఫుట్‌బాల్ పోటీల్లో అత్యధిక విజయాలు సాధించిన బైజింగ్ భూటియా జట్టు 18 పాయింట్లతో ఆల్‌రౌండ్ చాంపియన్, 12 పాయింట్లతో సచిన్ టెండూల్కర్ జట్టు రన్నర్‌గా నిలిచాయి. కార్యక్రమంలో ఆర్డీటీ కోచ్‌లు లక్ష్మీనారాయణ, భాస్కరాచార్య, అనిల్‌కుమార్, జగదీష్, క్యూరేటర్ మధుసూదన్‌ఆచారి, ప్రొఫెసర్ సాయి, గ్రాస్ రూట్ కో-ఆర్డినేటర్ వంశీ పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి : ప్రిన్సిపాల్

జేఎన్‌టీయూ : హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలని జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ ఆచార్య ప్రహ్లాదరావు పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం జేఎన్‌టీయూ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంతర్ జాతీయ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ అలవడుతాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎంఎల్ఎస్ దేవకుమార్, స్పోర్ట్స్ కౌన్సిల్ డైరెక్టర్ జోజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ ఆచార్య ప్రహ్లాదరావు

మేయర్‌ను కలిసిన అమృత్ క్రిసెన్ కన్సల్టెంట్లు

అనంతపురం కార్పొరేషన్ : నగర మేయర్ స్వరూపను అమృత్ క్రిసెల్ కన్సల్టెంట్లు మంగళవారం స్థానికంగా కలిశారు. అమృత్, స్మార్ట్ సిటీ నిధులు రానున్న నేపథ్యంలో స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయ మార్గాలను ఎలా పెంపొందించుకోవాలన్న అంశంపై వారు మేయర్‌కు వివరించారు. కార్పొరేషన్ రెవెన్యూ, ఇంజనీరింగ్, అకౌంట్స్ తదితర విభాగాల సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో కన్సల్టెంట్లు సుష్మిత, ఎడ్విన్‌జేమ్స్, సంస్కృతి, అమృత్ సిబ్బంది ఆయూబ్ పాల్గొన్నారు.

ఇన్ అడ్వాన్స్ కాన్వగేషన్ దరఖాస్తు రుసుం తగ్గించాలి

ఎస్కేయూ : శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల్లో డిగ్రీలు పూర్తి చేసుకున్న వారికి ఇన్ అడ్వాన్స్ కాన్వగేషన్ దరఖాస్తుకు రుసుం తగ్గించాలని వైసీపీ విద్యార్థి విభాగం కోరింది. ఈ మేరకు నాయకులు మంగళవారం రిజిస్ట్రార్‌కు విన్నవించారు. దరఖాస్తు రుసుం రూ.1700 వసూలు చేస్తుండడంతో కరువు ప్రాంత విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు జయచంద్రారెడ్డి, రాజశేఖర్, సలీమ్‌బాసా, క్రాంతికిరణ్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

అనంతపురం క్లాక్‌టవర్: స్థానిక లక్ష్మినగర్ ఉర్దూ పాఠశాలలో 30 మంది పేద విద్యార్థులకు ఐడియల్ యూత్ మూమెంట్ ఆధ్వర్యంలో మంగళవారం నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, ప్యాడ్‌లు పంపిణీ చేశారు. డీఈఓ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రనీలా దాతలను అభినందించారు. ఐవైఎం జిల్లా అధ్యక్షుడు హాజీపీరా, హెచ్‌ఎం నెహతాజ్, ఉపాధ్యాయులు నజహత్‌కౌసి పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయండి

అనంతపురం అర్బన్ : సీపీఎస్ రద్దు కోరుతూ బుధవారం అమరావతిలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జిలాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడారు. సీపీఎస్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తున్నాయన్నారు. సమావేశంలో నాయకులు సీకే నాగేంద్రబాబు, కోటేశ్వరప్ప, రూత్, సరళ, సాయినాథ్‌బాబు పాల్గొన్నారు.

సూర్యనారాయణ మృతి తీరని లోటు

అనంతపురం సెంట్రల్ : నాయీబ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణ మృతి నాయీబ్రాహ్మణులకు తీరని లోటని చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సూర్యనారాయణ సంతాపసభ నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమాఖ్య జిల్లా కన్వీనర్ బాలయ్య, నగర అధ్యక్షుడు గోవిందు, పురందర్, నారప్ప, వలి, కొల్లప్ప, అంజి పాల్గొన్నారు.

కంటైనర్ టాయ్‌లెట్లపై కమిషనర్ చర్చ

అనంతపురంకార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ మూర్తి హెప్టాగోన్ కంటైనర్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధులతో కంటైనర్ టాయ్‌లెట్లపై చర్చించారు. మంగళవారం సంస్థ ప్రతినిధులు మణికంఠ రాజు, ప్రజ్వల్ కమిషనర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిశారు. తక్కువ ఖర్చుతో కంటైనర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఈ నాగమోహన్, డీఈ లక్ష్మికాంత్‌రావు, ఏఈ హేమచంద్ర పాల్గొన్నారు.

ఈ-ఆఫీస్‌పై శిక్షణ

అనంతపురం కలెక్టరేట్ : ప్రభుత్వ ఉద్యోగులకు కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో మంగళవారం ఈ-ఆఫీస్‌పై శిక్షణ ఇచ్చారు. పౌరసరఫరాల శాఖతో పాటు పలు శాఖాధికారులకు కలెక్టరేట్ హెచ్ సెక్షన్ డీటీ భాస్కర్‌నారాయణ అవగాహన కల్పించారు.

రైతు సదస్సును జయప్రదం చేయండి

అనంతపురం సెంట్రల్: పుట్టపర్తిలో బుధవారం జరిగే రైతు సదస్సుకు పెద్దఎత్తున రైతులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. తాగు, సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

గుంతకల్లు పరిధిలోని 20 చెరువులకు నీరివ్వండి : సీపీఐ

అనంతపురం కలెక్టరేట్ : గుంతకల్లు నియోజకవర్గంలోని 20 చెరువులకు నీరివ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ కోరారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో గుంతకల్లు సీపీఐ నాయకులతో కలిసి ఆయన జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలిసి వినతి పత్రం అందించారు. సీఎం చంద్రబాబు జన్మదిన కానుకగా గుంతకల్లు నియోజకవర్గానికి రాగులపాడు పంప్‌హౌస్ నుంచి రూ.42 కోట్లతో కాలువ తీసి 20 చెరువులకు నీరిస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి స్పందిస్తూ సీఎం హామీని ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు గోవిందు,మందాలప్ప, జయన్న పాల్గొన్నారు.

రేపు ఏపీఎస్‌సీసీఎఫ్‌సీ ఎండీ రాక

అనంతపురం సెంట్రల్: ఏపీఎస్‌సీసీఎఫ్‌సీ ఎండీ జీఎస్‌ఆర్‌కేఆర్ విజయ్‌కుమార్ ఈనెల 31 జిల్లాకు వస్తున్నాట్లు ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహకులు రామునాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో సమావేశం జరుగుతుందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో చర్చిస్తారని తెలిపారు.

తెలుగు భాషాభివృద్ధికి రాయల కృషి ఎనలేనిది : రెక్టార్



తెలుగుతల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం, బహుమతులు ప్రదానం చేస్తున్న రెక్టార్ లజపతిరాయ్

ఎస్కేయూ : తెలుగు భాష అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన వారిలో అగ్రగణ్యులు శ్రీకృష్ణదేవరాయలు అని రెక్టార్ ఆచార్య లజపతిరాయ్ పేర్కొన్నారు. కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా కళాశాల, వైష్ణవి భాషా సాహిత్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు మాతృ భాషా దినోత్సవాన్ని మంగళవారం స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా సాహిత్య చరిత్ర 7వ శతాబ్దం నుంచే మొదలైందన్నారు. అష్టదిగ్గజాల ద్వారా తెలుగు సాహిత్యానికి ఎనలేని కీర్తి తెచ్చారన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఆంజనేయులు, నాగేంద్ర, కల్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్కేయూలో జరిగిన కార్యక్రమంలో తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాతృభాషాభివృద్ధికి కలసికట్టుగా కృషి చేద్దామని ఎస్కేయూ ఆచార్యులు, విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఆచార్యులు మాతృభాషలోనే సంతకాలు చేద్దామని ప్రతినపూనారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య రంగస్వామి, సదాశివారెడ్డి, విజయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో...

అనంతపురం అర్బన్ : నగరంలోని కోర్టురోడ్డు శ్రీచైతన్య పాఠశాలలో మంగళవారం మాతృ భాషా దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. చిన్నారులు మాతృభాష గొప్పతనాన్ని వివరిస్తూ ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు అలరించాయి. వ్యాసరచన, వక్తృత్వపు పోటీల విజేతలకు ఏజీఎం సుబ్బారెడ్డి బహుమతులు అందించి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్‌నాయుడు, డీన్ సతీష్, ఏఓ గోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉదయ్ పాఠశాలలో...

నగరంలోని రామ్‌నగర్ ఉదయ్ పాఠశాలలో మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత, సామాజిక కార్యకర్త నల్లాని రాజేశ్వరీ మాట్లాడారు. అమ్మప్రేమ, మాతృ భాష ఎంతో మధురమైనదన్నారు. కార్యక్రమంలో సీఈఓ గుత్తాహరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌జీ పాఠశాలలో...

అనంతపురం టౌన్ : పాతూరు ప్రభాకర్‌జీ పాఠశాలలో జాయిన్ హ్యాండ్స్ ఫర్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. సొసైటీ అధ్యక్షురాలు ఉమాదేవి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో సాహితీవేత్త మహ్మద్ అలీఖాన్ తెలుగుభాష విశిష్టతను వివరించారు. సాహితీ స్రవంతి నగర గౌరవాధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి తెలుగుభాష ఆవశ్యకతపై కవితల రూపంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కవి సూర్యనారాయణరెడ్డి, లక్ష్మణస్వామి, చెన్నకేశవులు, ఉపాధ్యాయులు పద్మజ, భారతి, కమల, రామన్న, రవీంద్రనాయక్, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

సెయింట్ థామస్‌లో...

అనంతపురం కలెక్టరేట్ : నగరంలోని సెయింట్ థామస్ పాఠశాలలో మంగళవారం మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కరస్పాండెంట్ వీవీ వందన మాతృ భాష ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసప్రసాద్, ఏఓ విజయభాస్కర్‌రెడ్డి,, విద్యార్థులు పాల్గొన్నారు.

బిల్లులు ఇవ్వలేకపోతే స్వచ్ఛందంగా వెళ్లిపోతా!

వచ్చే నెల 25 వరకూ గడువు ఇవ్వండి - కాంట్రాక్టర్లతో ఎస్‌ఈ నాగమోహన్

అనంతపురం కార్పొరేషన్ : మున్సిపల్ కార్పొరేషన్‌లో పెండింగ్ బిల్లులను చెల్లించలేని పక్షంలో వెళ్లిపోతానని ఎస్‌ఈ నాగమోహన్ పేర్కొనట్లు సమాచారం. వచ్చే నెల 25వ తేదీ వరకూ గడువు ఇవ్వాలని, ఆలోపు బిల్లులు చెల్లిస్తామని కాంట్రాక్టర్లకు ఆయన హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. పెండింగ్‌లో 271 పనులు, ఇతర బిల్లులు చెల్లించాలని గత రెండు రోజులుగా కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులు ఆపిన విషయం విదితమే. వచ్చేనెల 10వ తేదీ నిరవధిక నిరాహార దీక్షకు దిగుతామని ఇప్పటికే కాంట్రాక్టర్లు హెచ్చరించారు. దీంతో ఎస్‌ఈ నాగమోహన్ కాంట్రాక్టర్లు కోగటం వేణుగోపాల్‌రెడ్డి, రత్నమయ్య, నెట్టెం బాలకృష్ణ, శివశంకరయ్య, సుధాకర్‌నాయుడు, మరికొందరితో కలసితన ఛాంబర్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ బిల్లుల పరిస్థితి ఏంటని కాంట్రాక్టర్లు ఎస్‌ఈని నిలదీసినట్లు సమాచారం. వచ్చే నెల 25వ తేదీ వరకూ గడువు ఇవ్వాలని, అప్పటిలోపు పనులను పరిశీలించి పెండింగ్ బిల్లులు, డిపాజిట్లు పూర్తిగా చెల్లిస్తానని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. ఎస్‌ఈ సమాధానంతో సంతృప్తి చెందిన కాంట్రాక్టర్లు వెనుతిరిగారు.

అనంతరం ఎస్‌ఈ డీఈలు, ఏఈలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైళ్లు, ఎంబుక్స్ ఆధారంగా పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటనే బిల్లులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో డీఈలు కిష్టప్ప, సురేంద్రనాథ్, ఏఈలు మహదేవప్రసాద్, హేమచంద్ర పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక సేవను అలవర్చుకోవాలి : రిజిస్ట్రార్

జేఎన్‌టీయూ : విద్యార్థులు సామాజిక సేవగుణాలు అలవర్చుకోవాలని, యోగా, ధ్యానం చేయడం వల చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య పేర్కొన్నారు. జేఎన్‌టీయూ అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం వ్యక్తిత్వ అభివృద్ధిపై రఘు గురూజీ ఎంటెక్, బీటెక్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు స్వామి వివేకానంద గురించి వివరించారు. ఆహారపు అలవాట్లు, శ్వాసకు సంబంధించిన విషయాలు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రహ్లాదరావు, ఆచార్యులు దేవకుమార్, దుర్గాప్రసాద్, శివకుమార్, అంకారావు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు అన్నదానం

అనంతపురం ప్రెస్‌క్లబ్ : విశ్వమాత, మాతృమూర్తి మదర్‌థెరిస్సా 107వ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ మానవహక్కుల సమాక్య ఆధ్వర్యంలో బుద్ధిమాంద్య మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. మంగళవారం నగరంలోని శాంతినగర్ స్పందన మానసిక మూగ, చెవిటి ప్రత్యేక పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడారు. మదర్ థెరిస్సా జన్మదినం సందర్భంగా పిల్లలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల సమాక్య నాయకులు నజీర్ అహ్మద్, భాస్కర్ పట్నాయక్, పాఠశాల సిబ్బంది రంగనాయకులు, లక్ష్మినారాయణ, శ్రీనివాసులు, నాగరాజు, చిరంజీవి, వినీత, రాజేశ్వరి పాల్గొన్నారు.

గోపాల మిత్రలను విధుల్లోకి తీసుకోవాలి

అనంతపురం కలెక్టరేట్ : గత ఏడాది జిల్లాలోని 67 మంది గోపాల మిత్రలను తొలగించారని, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావును బాధిత గోపాల మిత్రలు కోరారు. మంగళవారం మంత్రికి వినతిపత్రం అందించారు. గత 16 ఏళ్లుగా పనిచేస్తున్నామని, ఉద్యోగం నుంచి తొలగించడంతో కుటుంబాలు రోడ్డున పడ్డాయని వాపోయారు.

చంద్రన్న బీమా వరం వంటిది

ధర్మవరంఅర్బన్: చంద్రన్నబీమా పేదలకు వరం లాంటిదని 3వ వార్డు కౌన్సిలర్ బండారు రామాంజినేయులు తెలిపారు. స్థానిక చంద్రబాబునగర్‌కు చెందిన చింతా నరసింహులు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో కౌన్సిలర్ బండారు రామాంజినేయులు, ఆరోగ్యమిత్రలు మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సాయం కింద రూ.5 వేలు అందించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ప్రతి ఒక్కరికీ చంద్రన్నబీమా ప్రీమియం చెల్లించారన్నారు. సహజమరణం పొందిన వారికి ఈ బీమా కింద రూ.30 వేలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. తక్షణసాయం కింద రూ.5 వేలు వస్తుందన్నారు. ఈ పథకం వల్ల పేదలకు ఎంతో ఉపయోగమన్నారు.

మాతృభాషను మరువకండి



కేక్‌ను కట్ చేస్తున్న శ్రీనివాస డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ - గిడుగు రామ్మూర్తికి నివాళులర్పిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు

ధర్మవరంఅర్బన్: మాతృభాషను ఎవరూ మరచిపోకూడదని శ్రీనివాస డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఖాసీంపీరా, వైస్‌ప్రిన్సిపాల్ ముసల్‌రెడ్డిలు పేర్కొన్నారు. గిడుగు వెంకటరామ్మూర్తి 155వ జయంతి సందర్భంగా తెలుగుభాషా దినోత్సవాన్ని స్థానిక శ్రీనివాస డిగ్రీ, పీడీ కళాశాలలో వారు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఇంగ్లీష్‌పై వ్యామోహం పెంచుకుని తెలుగుభాషను పూర్తిగా మరచిపోతున్నారన్నారు. ఒక జాతి అభివృద్ధి చెందాలంటే భాష చాలా ముఖ్యమన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు, ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు తెలుగుభాషను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. అనంతరం వారు కేక్‌ను కట్ చేసి తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామ్మోహన్, వీరనారప్ప, రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కలిసి గిడుగు వెంకట రామ్మూర్తి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ నరేశ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగుభాష అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మహనీయుడు రామ్మూర్తి అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డీన్ అనిల్‌కుమార్, ఏఓ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం


అక్షరాల రూపంలో నారాయణ విద్యార్థులు

భాష్యం పాఠశాలలో యాజమాన్యం, ఉపాధ్యాయులు తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ వెంకటరావు, ప్రిన్సిపాల్ చక్రవర్తి, ఛాంప్స్ ఇన్‌చార్జ్ ఉమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యశోద కాన్సెప్ట్ స్కూల్‌లో మాతృభాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తెలుగుభాష గొప్పదనాన్ని చాటుతూ గీతాలను ఆలపించారు. తెలుగుభాష అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కరస్పాండెంట్ మల్లికార్జున, డైరెక్టర్ రవీంద్ర, ప్రిన్సిపాల్ సూచించారు.

నారాయణ ఈ స్కూల్‌లో తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు అక్షరాల ఆకారాల్లో విద్యార్థులు ఏర్పడ్డారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణుప్రియ, అకడమిక్ డీన్ హరికృష్ణ, ఏఓ మారుతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


తెలుగు గీతాన్ని ఆలపిస్తున్న యశోద విద్యార్థినులు

వివాహిత ఆత్మహత్యాయత్నం

ధర్మవరం: పట్టణంలోని యాదవవీధికి చెందిన ఓ వివాహిత మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. యాదవ వీధికి చెందిన కురాకుల మారుతి భార్య కురాకుల లక్ష్మి ఈ అఘాయిత్యానికి పాల్పడింది. వీరిద్దరూ చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన వారు కాగా కొన్నేళ్ల క్రితం ధర్మవరం పట్టణానికి వచ్చారు. అదే గ్రామానికి చెందిన లక్ష్మితో, మారుతికి ఐదేళ్ల క్రితం వివాహమైంది. మారుతి ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. అయితే భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని బంధువుల ద్వారా తెలుస్తోంది. మంగళవారం కూడా వారిద్దరి మధ్య వాదోపవాదనలు జరిగినట్టు తెలిసింది. దీంతో బతుకుపై విరక్తి చెందిన లక్ష్మి దూలానికి ఉరి వేసుకుంది. అయితే భర్త ఇంటి ఆవరణలోనే ఉండటంతో వెంటనే గమనించాడు. లక్ష్మిని కిందకు దింపి హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. ప్రస్తుతం లక్ష్మి చికిత్సలు పొందుతోంది. కాగా ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు బంధువులు తెలిపారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారు డికి కేవలం 5 నెలలు. పోలీసులు కేసు నమోదు చేశారు.

అత్యవసర కేసులపై దృష్టి సారించండి

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్

ధర్మవరం: అత్యవసర గర్భిణీలపై ప్రత్యేక దృష్టి ఉంచి మాతాశిశు మరణాలు జరగకుండా వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు శ్రద్ధ కనబరచాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ యుగంధర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని, గర్భిణీలు, బాలింతలకు తగిన వైద్యసదుపాయాలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తల్లీబిడ్డల కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని, గర్భిణీలను 12 వారాల్లోపు తప్పనిసరిగా రిజిష్టర్ చేయాలని, ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రలు విరివిగా ఇవ్వాలన్నారు. ఆస్పత్రి నుంచి వచ్చాక తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వైద్య పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎన్టీఆర్ బేబీకిట్‌లను, జేఎస్‌వై, జేఎస్‌కే తదితర సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

మొక్కలను పెంచండి

బత్తలపల్లి: ప్రతి ఒక్కరు మొక్కలు పెంచి, చెట్లను కాపాడాలని ఏపీఎం పద్మావతమ్మ తెలిపారు. మండలంలోని గంటాపురం, గుమ్మళ్లకుంట, తంబాపురం రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించి తద్వారా పర్యావరణాన్ని కాపాడాలన్నారు. పచ్చదనంతో అనేక ఉపయోగాలున్నాయన్నారు. కావున ప్రతి ఒక్కరు ఇళ్ల వద్ద, వ్యవసాయ పొలాల వద్ద కూడా చెట్లను పెంచాలన్నారు. మొక్కల పెంపకంతో వాతావరణ కాలుష్యం నివారించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఏపీఎం

లోకల్ గైడ్
localguide

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ బుధవారం నియోజకవర్గంలో అందుబాటులో ఉండటం లేదు. జిల్లా కేంద్రంలో ఉంటున్నారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగే సమావేశంలో పాల్గొంటారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 30, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్ధార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** గౌతమ్‌నందా, **లక్ష్మీచక్రవర్తి:** గౌతమ్‌నందా, **వరలక్ష్మి:** వీఐపీ-2, **విజయలక్ష్మి:** నిన్నుకోరి, **రంగా సెంట్రల్:** నిన్నుకోరి, అర్జున్‌రెడ్డి,వివేకం, ఆనందోబ్రహ్మ

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

అంగన్‌వాడీల బలోపేతానికి కృషి


అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ సీడీపీఓ

ముదిగుబ్బ: అంగన్‌వాడీల బలోపేతానికి గ్రేడింగ్‌లు చేస్తున్నట్టు కదిరి ఈస్ట్ అదనపు సీడీపీఓ షాహీనాబేగం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్లను మంగళవారం పరిశీలించారు. పాతవూరిలోని అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను సరిచూశారు. పిల్లలకు పౌష్టికాహారం అందుతోందా లేదా? అని తెలుసుకున్నారు. ఐసీడీఎస్ కమిషనర్ ఆదేశాల ప్రకారం ఈ తనిఖీలు చేపట్టినట్టు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మావతమ్మ, పుష్పావతి, అంగన్‌వాడి కార్యకర్తలు బీబీ, పుష్పలత, సుశీల, నాగరత్న, నిర్మళ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

కడప స్పోర్ట్స్‌స్కూల్‌కు గొట్లూరు విద్యార్థి


హరిశంకర్

ధర్మవరంఅర్బన్: కడపలోని వైఎస్సార్ స్పోర్ట్స్‌స్కూల్‌కు గొట్లూరు గ్రామానికి చెందిన హరిశంకర్ అనే విద్యార్థి ఎంపికయ్యాడు. గొట్లూరు గ్రామంలోని ఈశ్వరయ్య, అరుణ దంపతుల కుమారుడు హరిశంకర్ ధర్మవరం మహర్షి పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. హరిశంకర్ అథ్లటిక్స్‌లో ప్రతిభ చూపి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి కడప వైఎస్సార్ స్పోర్ట్స్‌స్కూల్‌కు ఎంపికైనట్టు గ్రామస్థులు తెలిపారు. గొట్లూరు గ్రామంలో సాకే చంద్రశేఖర్ వద్ద పలు విభాగాల్లో శిక్షణ పొందాడని తెలిపారు. హరిశంకర్‌ను సాకే చంద్రశేఖర్‌తో పాటు గ్రామస్థులు కూడా అభినందించారు.

మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయండి : యూటీఎఫ్

ధర్మవరంఅర్బన్: సీపీఎస్(కంట్రిబ్యూటరీ పింఛన్ స్కీం)ను రద్దు చేసి దాని స్థానంలో పాత పింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలన్న డిమాండ్‌తో సెప్టెంబర్ 1న అమరావతిలో నిర్వహించే మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూటీఎఫ్ పట్టణ నాయకులు లక్ష్మయ్య, రామకృష్ణనాయక్, హరికృష్ణ, రామాంజినేయులు, సాయిగణేశ్, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీఎస్సార్ పాఠశాలలో పోస్టర్లను విడుదల చేశారు.

1 నుంచి బాలామృతం అమలు : సీడీపీఓ

ధర్మవరంరూరల్: ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబరు 1నుంచి 7నెలల వయసు నుంచి 3 సంవత్సరాల వయసులోపు చిన్నారులకు బాలామృత పౌష్టికహారాన్ని ఐసిడిఎస్ పరిధిలోని ధర్మవరం అర్బన్, రూరల్, తాడిమర్రి, బత్తలపల్లి, మండలాల్లో 353 అంగన్‌వాడీ కేంద్రాలలో అమలవుతున్నట్లు సీడీపీఓ పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు ఈ బాలామృత కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

ముదిగుబ్బ: వేరుశనగ పంట సాగు చేయని రైతులకు మంగళవారం వ్యవసాయశాఖ కార్యాలయంలో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేశారు. రైతులు ఈ విత్తనాలను తప్పనిసరిగా సాగు చేసి ఈ క్రాప్‌బుకింగ్ చేయించుకోవాలని ఏఓ మల్లేశ్‌కుమార్ సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ రహంతుల్లా, మర్తాడు సత్తి తదితరులు పాల్గొన్నారు.

'ఐకమత్యంతో సమ్మెను జయప్రదం చేద్దాం'

ముదిగుబ్బ: సత్యసాయి కార్మికుల సమస్యల సాధన కోసం సెప్టెంబర్ 12న తలపెట్టే సమ్మెను జయప్రదం చేద్దామని సత్యసాయి కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఉపేంద్ర కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మలకవేములక్రాస్‌లో సత్యసాయి కార్మికులు సమావేశమయ్యారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వెంకటరత్నం, కుళ్లాయప్ప, లక్ష్మీనారాయణ, శివయ్య, సతీశ్, శ్రీనివాసులు, రామ్మోహన్, ఓబిరెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టైలర్ షాపులో ప్రమాదం

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని ఎల్‌పీ సర్కిల్‌లో ఓ టైలర్‌షాపులో మంగళవారం అగ్నిప్రమాదం సంభవించి షాపులోని కొత్త దుస్తులు దగ్ధమయ్యాయి. మంగళవారం ఇంటికి వెళ్లాడు. ఐరన్ బాక్సును పొరపాటును ఆన్‌లోనే ఉంచడంతో వేడి అధికమై ప్రమాదం జరిగినట్లు షాపు యజమాని కుణుతూరు వెంకటేశు తెలిపాడు. ఈ ప్రమాదంలో రూ.30 వేలు నష్టం వాటిల్లినట్లు సమాచారం.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ధర్మవరం: సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పట్టణంలోని బీఎస్సార్ పాఠశాల అధ్యాపకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పాఠశాలలో వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఇందుకోసం సెప్టెంబర్ 1న మిలియన్‌మార్చ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాశ్, లక్ష్మయ్య, లక్ష్మన్న, రాజేశ్వరి, ఓబులేశు, రామాంజినేయులు, జయరాములు, నాగరాజు, నాగశేఖర్, పీఈటీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రారంభమైన 'పొలం పిలుస్తోంది'

బత్తలపల్లి: మండలంలోని కోడేకండ్ల, రామాపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయశాఖాధికారి పెన్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 23,250 ఎకరాల్లో వేరుశనగను సాగు చేసినట్టు తెలిపారు.

విద్యార్థి కుటుంబానికి నాయకుల పరామర్శ

తాడిమర్రి: మండలంలోని మద్దెలచెరువుకు చెందిన నరేశ్ అనే విద్యార్థి విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, ఆ కుటుంబాన్ని టీడీపీ నాయకులు మంగళవారం పరామర్శించారు. బీఎస్సీ వరకు చదివిన నరేశ్ అక్కకు ఉద్యోగం ఇప్పించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి లబ్ధి కలిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సాయి, నాగేంద్ర, మంజునాథ్, భాస్కర్‌గౌడ్, కార్యాలయ కార్యదర్శి సాంబ తదితరులు పాల్గొన్నారు.

ఈక్రాప్ బుకింగ్ సక్రమంగా నిర్వహించండి

ముదిగుబ్బ: పంటసాగు చేసిన రైతుల పొలాల్లో ఈక్రాప్ బుకింగ్ సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ మాధవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయాధికారులు, డీఆర్‌డీఏ వెలుగు సంయుక్తంగా ఈ క్రాప్ బుకింగ్ చేస్తున్నాయని, ఎలాంటి అవినీతికి చోటు లేకుండా బుకింగ్ చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, సర్వేయర్ రహాబాషా పాల్గొన్నారు.

అయ్యో.. గణనాథా!

ధర్మవరరూరల్: బొజ్జవినాయకునికి కూడా నీటి కష్టాలు తప్పలేదు. ప్రతి ఏటా వినాయక చవితికి వర్షాలు సమృద్ధిగా కురవడంతో నిమజ్జనం కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య నిర్వహించేవారు. రెండు మూడు యేండ్లుగా నిమజ్జనానికి జల కరువు ఏర్పాడగా ఈ ఏడాది మరింత జఠిలంగా మారింది. ఏక్కాడా చుక్క నీరు దొరకపోవడంతో ధర్మవరం పట్టణవాసులు చెన్నెకొత్తపల్లి మండలంలోని కామరాజుకుంటకు తరలించాగా మండలంలోని తుంపర్తిలో ఏర్పాటు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడానికి ఎక్కాడా నీరు లేక మరో ప్రాంతం తీసుకెళ్లాలంటే అనుకూలం లేక చివరకు గ్రామా శివారులోని మట్టి నేలపైనే పడవేశారు. పాపం వినాయకునికి ఎంత కష్టం వచ్చిందో.



గుంతలోనే విగ్రహాన్ని వదిలేసిన దృశ్యం

క్రీడలతో మానసిక ఉల్లాసం





క్రీడాకారుడిని సన్మానిస్తున్న దృశ్యం - క్రీడా దినోత్సవంలో విద్యార్థులు

ధర్మవరంఅర్బన్: క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతుందని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ రిజ్వాన్‌బాషా, డైరెక్టర్ తిప్పారెడ్డిలు పేర్కొన్నారు. స్థానిక వివేకానంద క్యాంపస్ లోని విశ్వభారతి స్కూల్‌లో హాకీ సీనియర్ క్రీ డాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ కిషోర్, ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, వెంకటేశు, రామ్మోహన్ పాల్గొన్నారు.

బత్తలపల్లి: చాలా మంది గ్రామీణులు క్రీడల్లో ప్రతిభ కనబరచి ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందారని ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ మల్లికార్జునుడు, ఏటీఎల్ వేమయ్యలు పేర్కొన్నారు. క్రీడా మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌ను గుర్తు చేసుకుంటూ స్థానిక ఆర్డీటీ స్పోర్ట్స్‌సెంటర్‌లో మంగళవారం క్రీడాదినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్‌డీ, ఏటీఎల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ శర్మ మాట్లాడుతూ చాలా మంది గ్రామీణులు క్రీడల్లో రాణించి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమేనని తెలిపారు. గతంలో ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో క్రీడాకారుడిగా ఉన్న బాబ్జాన్ ఎస్ఐగా ఎంపిక కావడంతో అతనిని మంగళవారం సన్మానించారు. విద్యార్థులకు క్రీడలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ కోచ్‌లు హరీశ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: పీవీఎస్ పాఠశాలలో మంగళవారం ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. క్రీడల్లో కూడా రాణించాలని చైర్మన్ పీవీ.నాయుడు పేర్కొన్నారు. విద్యార్థులకు కరస్పాండెంట్ పీవీ.చౌదరి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా : రైతు సంఘం

ధర్మవరంరూరల్: రైతుసమస్యలపై ఈ నెల 31 న స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా రైతులు భారీగా హాజరై ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటకు కనీస మద్దతు ధర ప్రకటించాలని అలాగే రైతు రుణాలన్నీ మాఫీ చేయాలని ఇన్‌పుట్ సబ్సిడీ అమలులోని అక్రమాలను అరికట్టాలని, పంటల బీమా నేరుగా రైతులకు ఖాతాల్లోకి జమ చేయాలని, హంద్రీనీవా 2వదశకు అవసరమైన నిధులను వేంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం రూరల్‌పరిధిలోని తుంపర్తి, పోతుల నాగేపల్లి, కనంపల్లి, నిమ్మలకుంట మోటుమోర్ల తదితర గ్రామాలలో ఆయన పర్యటించి రైతుల సమస్యల గురించి అడిగి తెలుసుకుని ధర్నాకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారుతి, చంద్రాయుడు, నాగర్జున సీఐటీయు నాయకులు ఎల్.ఆదినారాయణ పాల్గొన్నారు.



నిమజ్జనానికి తరలుతున్న వినాయక విగ్రహం

ముగిసిన గణేశ్ నిమజ్జనోత్సవం

ధర్మవరంఅర్బన్: ఐదురోజుల పాటు మండపాల్లో కొలువు దీరిన గణపయ్యలను భక్తులు మంగళవారం కూడా నిమజ్జనం చేశారు. గణపతిబొప్పా మోరియా, జై గణేశా అంటూ కేరింతలు కొడుతూ, టపాసులు పేలుస్తూ, రంగులు చల్లుకుంటూ బొజ్జ గణపయ్యను ఊరేగించారు. దీంతో ధర్మవరం ప్రధాన రహదారిలో ఎంతో సందడి నెలకొంది. ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్‌చార్జ్ డీఎస్పీ ముక్కా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో సీఐ హరినాథ్, ఎస్ఐలు జయానాయక్, సురేశ్‌లు గట్టి బందోబస్తు నిర్వహించారు. చందమూరు ప్రాంత చెరువుల్లో నిమజ్జనం చేశారు.

సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

ధర్మవరంరూరల్: మండల పరిధిలోని గ్రామీణ ప్రాంత అభ్యర్థులకు సబ్సిడీ రుణాలకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీఓ వెంకటరాము తెలిపారు. అర్హత గల వారికి రుణాలను కేటాయిస్తామని బ్యాంకు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మేనేజర్లు, అదికారులు పాల్గొన్నారు.

రికార్డులు తప్పనిసరి : ఎంపీడీఓ

బత్తలపల్లి: ఉపాధిహామీ పథకంలో చేసిన ప్రతి పనికీ రికార్డు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీఓ లక్ష్మీబాయి తెలిపారు. త్వరలో సోషియల్ ఆడిట్ ఉంటుందన్నారు. ఏ పనికి రికార్డులు రాయరో ఆ పని చేయనట్టేనన్నారు. కావున ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు తప్పక రికార్డు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఓ భాగ్యలక్ష్మి, ఎఫ్ఏలు, టీఏలు పాల్గొన్నారు.

'టీడీపీ వైపే ముస్లింలు'



కేక్ కట్ చేస్తున్న టీడీపీ మైనార్టీ నాయకులు

ధర్మవరం: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లింలందరూ తెలుగుదేశంపార్టీ వైపై ఉన్నారని టీడీపీ మైనార్టీ సెల్ నాయకులు పేర్కొన్నారు. అందులో బాగంగానే కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికలో ముస్లింలంతా ఏకతాటిపై వచ్చి టీడీపీకి బంపర్ మెజార్టీ ఇచ్చారన్నారు. నంద్యాలలో టీడీపీ గెలుపుపై మైనార్టీ సెల్ పట్టణాధ్యక్షుడు ఇనయతుల్లా ఆధ్వర్యంలో పలువురు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. భవిష్యత్తులో కూడా ముస్లీంల అండదండలు టీడీపీకి పుష్కలంగా ఉంటాయన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో కూడా ముస్లింలు ఏకతాటిపై నిలబడి గోనుగుంట్ల సూర్యనారాయణను మళ్లీ గెలిపించుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవూఫ్, మాజీ ముతవల్లి ఖాదర్‌బాషా, సాహెబ్బి, కాగితాల రహంతుల్లా, ముళ్లా షెక్షావలి, రాళ్లపల్లి బాబు, అల్లాబకాశ్, రూరల్ మైనార్టీసెల్ అధ్యక్షుడు ఆజాద్, అత్తర్ రహీంబాషా, షెక్షావలి, అమీర్, నిజాం, రషీద్‌ఖాన్, అమానుల్లా, గఫూర్, ఫయాజ్, బాబ్జాన్, ఖరీం, బాబా, నూర్ మహ్మద్, మహ్మద్‌తో పాటు కౌన్సిలర్లు అంబటి బద్రి, శీలా మోహనమూర్తి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'రేపు రైతుల సమస్యలపై ధర్నా'

చిలమత్తూరు : రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద గురువా రం ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వినోద్‌కుమార్ తెలిపారు. మండలంలోని రైతుల కు ఇన్‌పుట్ సబ్సిడీ, వాతావరణబీమా వెంటనే చెల్లించాల న్నారు. రుణమాఫీ మొత్తాన్ని ఒకే విడత లో రైతుల ఖాతా ల్లో జమచేయాలన్నారు. మండలంలోని రైతులు పెద్దసంఖ్య లో ధర్నాకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు బాబురెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మనైన అమ్మభాష తెలుగు

తెలుగుభాషా దినోత్సవంలో వక్తలు



ఆదర్శ పాఠశాలలో సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు





తెలుగుభాష ఔనత్యాన్ని తెలియజేస్తున్న బిట్ కళాశాల ఛైర్మన్ చంద్రమోహన్, బాలయేసులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్‌బలరామిరెడ్డి

హిందూపురం అర్బన్: కమ్మనైనది తెలుగుభాష అని, దీని ఔన్నత్యాన్ని ప్రపంచానికి ఎలుగెత్తి చాటుదా మని వక్తలు పేర్కొన్నారు. గిడుగు రామ్మూర్తి జయం తిని పురస్కరించుకుని పట్టణం, మండలంలోని పలు విద్యా సంస్థల్లో తెలుగుభాష దినోత్సవాన్ని మంగళ వారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష గొప్ప దనం, తియ్యదనం, ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరిం చారు. తెలు గుభాష దినోత్సవాన్ని బిట్ కళాశాలలో ఛైర్మన్ చంద్రమోహన్ మాట్లాడుతూ తేనెల తేటల తెలుగుదనాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిద్దామన్నారు. తెలుగులోనే మాట్లాడుదాం, చదువు కుందామని, తెలుగుజాతి ఖ్యాతిని ఎలుగెత్తి చాటుదామని పిలుపు నిచ్చారు. బాలయేసు కళాశాల ప్రిన్సిపాల్ బలరామి రెడ్డి మాట్లాడుతూ తేనెకన్నా తియ్య నైన తెలుగుభా షను మరువవద్దన్నారు. కిరికెర ఎల్ఆర్‌జీ నాయుడు కళాశా లలో ప్రిన్సిపాల్ హరీషపత్రి మాట్లాడుతూ మాతృభూమి, మాతృభాషను మరిచిపోరాదన్నారు. చెర్లోపల్లి ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ రిహానాబేగమ్ మా ట్లాడుతూ తెలుగు భాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తె లుగుదనాన్ని, ఔన్నత్యాన్ని ఎలుగెత్తి చాటేలా సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక నృత్యాలు చేశారు. డీబీ కాలనీలోని చిన్మయా పాఠశా లలో తెలుగు గొప్పదనాన్ని వివరించారు. విద్యార్థులకు వేమన, సుమతి శతకం పద్యపఠనంపై పోటీలు నిర్వ హించారు. తపనా సాహి త్య వేదిక, శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాల ఆధ్వర్యంలో సంయుక్తంగా తెలుగు భాష దినోత్సవాన్ని స్థానిక ఎంజీఎం పాఠశాలలో హెచ్‌ఎం జీవరత్నమ్మ నేతృత్వంలో నిర్వహించారు. కార్యక్రమం లో టీడీ కళాకారుడు సుధాకర్ తెలుగు భాషపై పాడి న పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో పల్లె చిదంబరరెడ్డి, ఈటీ రామ్మూర్తి, సప్తగిరి ఈశ్వ ర్‌రెడ్డి, ఎంజీఓ నాయకుడు జమ్మన్న, న్యాయవాదుటు రామచంద్రారెడ్డి, నాగరాజు సుదర్శన్, కవి కొండా రెడ్డి, ముస్లిం నగారా అధ్యక్షుడు ఉమర్‌ఫరూక్, కవి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. దీక్షా కళాశాలలో ప్రిన్సిపాల్ నీలకంఠారెడ్డి, ఏఓ అనీల్‌కుమార్ ఆ ధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు చలపతి, జోజిరెడ్డి, సుధాస్రవంతి, రవికుమార్, తదితరులు పాల్గొ న్నారు. వాసవీ విన్నర్స్ పాఠశాలలో ప్రిన్సిపాల్ మాతృభాష, క్రీడా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముద్దిరెడ్డిపల్లిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రామలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జీవనజ్యోతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు నాగజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై తెలుగుభాష గొప్పదనాన్ని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగుభాషపై పోటీలు నిర్వహించారు.



ఎంజీఎంలో తెలుగుభాష దినోత్సవ వేడుకలు

లోకల్ గైడ్
localguide

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బటాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.310.00, (బైవోల్టీన్) 410. 00, గరిష్ఠం(సీబీ)412.00, (బైవోల్టీన్) 547.00, సగటు (సీబీ) 333.00, (బైవోల్టీన్)491.00.

చింతపండు ధరలు

కర్నూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి -2, **విష్ణు** - వివేకం, **గురునాథ్**- జయ జానకి నాయక, **అమృత్** - బాహుబలి -2, **లక్ష్మి** - అర్జున్‌రెడ్డి, **బాలాజీ** - ఆనందో బ్రహ్మ

తెలుగు సరళమైన భాష



బసవనపల్లి పాఠశాలలో మాట్లాడుతున్న ముఖ్య అతిథి సత్యనారాయణరావు

హిందూపురం రూరల్ : సరళమైన భాష తెలుగు అని పలువురు వక్తలు కొనియాడారు. మండలంలోని కే బసవనపల్లి ఉన్నత పాఠ శాలలో మంగళవారం గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి సంద ర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పా టుచేసిన సమావేశంలో పాల్గొన్న వక్తలు మా ట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి గురుజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి చేసిన కృషి, సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చే సిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరావు మాట్లాడుతూ తెలుగు భాష చాలా సరళంగా స్పష్టంగా హృదయాలను తాకేలా ఉం టుందన్నారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, పద్య పఠన పోటీల విజేతలకు బహుమతులు అందించారు. అలాగే బెంగ ళూరులో స్థిరపడి న శ్రీధర్ అనే పూర్వ విద్యార్థి పేద విద్యార్థులకు 150బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగజ్యోతి, నరసింహ మూర్తి, నాగిరెడ్డి, ఓబుళపతి, రంగధామరెడ్డి, శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

లేపాక్షి : మండల పరిధిలోని నాయనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ నాగరాజునాయక్ అధ్యక్షతన మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పులమతి, సేవామందిరం పాఠశాలల భాషా పండితులు చంద్రశేఖర్, నారాయణస్వామిని ఘనంగా సత్కరించారు. వారు తెలుగుభాష తియ్యదనాన్ని విద్యార్థుల కు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు బహుమతులు

లేపాక్షి : తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయి లో నిర్వ హించిన పద్య పఠనం, వక్తృత్వ పోటీల్లో స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ కదిరప్ప తెలిపారు. పద్య పఠనంలో పాఠశాల విద్యార్థి జగదీశ్, వక్తృ త్వ పోటీల్లో యశ్వంత్ జిల్లాస్థాయి లో మొదటి బహుమతి సాధించా రన్నారు. వారిని డీఈఓ అభినందించి ప్రతిభా పురస్కారాలను అందజేసినట్లు తెలిపారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

హిందూపురం: పురపాలక సంఘం కౌన్సిల్ అత్యవసర సమావేశం బుధవా రం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ రావెళ్ల లక్ష్మి తెలిపారు. ఈ సమా వేశం కౌన్సిల్ సమావేశ భవనంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అజెండాపై చర్చ, ఆమోదం ఉంటుందని తెలిపారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

లేపాక్షి : మండల పరిధిలోని పులమతి, మానెంపల్లి, కోడిపల్లి గ్రా మాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కాపు రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఇంట ర్వ్యూలు నిర్వహించారు. బీసీ లు 35మంది దరఖాస్తు చేసుకోగా 27మంది, ఎస్సీలు 59కి గాను 20, ఎస్టీలు 14కు గాను ఇద్దరు, మైనార్టీ లు 30కి గాను 12, కాపు 90కి గాను 20మంది హా జరైనట్లు ఎంపీడీఓ సులోచన తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందూపురం సిండికేట్ బ్యాంక్ సిబ్బంది హాజరయ్యారన్నారు. ఇంటర్వ్యూలు నిర్వహించిన వారికి త్వరలో కాల్‌లెటర్లు పంపుతామని సూచించారు.

రుణమేళాకు స్పందన కరువు

పరిగి : వివిధ కార్పొరేషన్‌ల ద్వారా రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకు న్న వారికి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం హిందూపురం ఏడీ బీ బ్యాంక్ పరిధిలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అయితే 44యూనిట్లకు గా ను 156మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 54మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎస్సీ 17యూనిట్లకు గాను 46మంది దరఖాస్తు చేసుకోగా 22మంది హాజరయ్యారు. బీసీ 13యూనిట్లకు 101మంది దరఖాస్తు చేసుకోగా 27మంది హాజర య్యారు. ముస్లిం మైనార్టీల మూడు యూనిట్లకుగాను ఆరుగురు దర ఖాస్తు చేసుకోగా నలుగురు, కాపు కార్పొరేషన్ 11యూనిట్లకుగాను ముగ్గురు దరఖాస్తు చేసుకోగా ఒకరు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీ పీ సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు సూర్య నారాయణ, ఎంపీడీఓ బాలము నయ్య, ఏడీబీ బ్యాంక్‌ఫీల్డ్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, సర్పంచులు ఈశ్వరప్ప, శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

వానర దాహం తీర్చుకుందిలా..

పరిగి : దాహం తీర్చుకోవడానికి ఓ వానరం రెవెన్యూ కార్యాలయ ఆవరణలోకి వచ్చింది. అక్కడా ఇక్కడా తిరుగుతూ ఓ ద్విచ్రవాహనం ట్యాంక్ బ్యాగును తెరిచింది. అందులో ఉన్న వా టర్‌పాకెట్‌ను చూసి ఆనందంతో మురిసిపో యింది. దానిని బయటకు తీసి ప్యాకెట్‌ను ఓ పెన్‌చేసి చక్కగా నీరు తాగి దాహం తీర్చుకుంది.



హమ్మయ్య ఈ వాటర్‌ప్యాకెట్‌లో నీటిని తాగేద్దాం

విస్తారంగా మొక్కజొన్న సాగు



కళకళలాడుతున్న మొక్కజొన్న పంట

హిందూపురం రూరల్ : మండలం లోని 14పంచాయతీల్లో అధిక శాతం రైతులు ప్రత్యామ్నాయ పంటగా మొ క్కజొన్నను విస్తారంగా సాగు చేశారు. ఇటీవల వర్షాలు విరివిగా కురుస్తుం డటం, వాణిజ్య పంటల్లో ప్రధానమైన వేరుశనగకు అదును కాస్త దాటిపో వడంతో రెండో వాణిజ్యపంట మొక్క జొన్నపైనే రైతులు ఆశలు పెంచుకుం టున్నారు. ప్రత్యామ్నాయ పంట లైన ఉలవ, జొన్న, ఆముదం, కొర్ర, సజ్జ, అలుసంద వంటి వాటి కన్నా మొక్కజొన్నలకు మార్కెట్ లో కాస్త డిమాండ్ అధికంగా ఉంటుంది. అం దులో ఈ పంట విత్తేటప్పుడు తేమశాతం అధి కంగా ఉంటే తొందరగా మొలకెత్తే అవకాశం ఉంది. చిన్నపాటి జల్లులు కురిసినా పంటకు ఎటువంటి డోకా ఉండదని రైతులు అంటున్నా రు. పైగా కూలీల కోసం అధికంగా ఖర్చుచే యాల్సిన ఆవశ్యకత ఉండకపోవడంతో రైతు లు మొక్కజొన్ననే ప్రస్తుతం విస్తారంగా వేస్తున్నారు. ముందస్తు సాగు చేసిన విత్తనాలు మొలకెత్తగా... వారం కిందట సాగు ప్రస్తుతం మోసులెత్తి ఇప్పుడిప్పుడే మొక్కల రూపం దాల్చుతోంది. ఈ మొక్కలు ఏపుగా పెరిగి బలవర్ధకంగా దిగుబడి లభించేందుకు రైతులు పంటకు ఎరువులు చల్లుతున్నారు. ఏది ఏమైనా గ్రామీణ ప్రాంతంలో 70 శాతం భూముల్లో ఏపుగా పెరుగుతున్న మొక్కజొన్న పైర్లతో రైతన్నల గుండెల్లో నూతన ఆశలు రేకెత్తిస్తోంది.

'చెత్తతో సంపద తయారీ కేంద్రం వల్ల ఇబ్బంది ఉండదు'

చిలమత్తూరు : మండలకేంద్రంలోని వారపు సంత ప్రాంగణంలో చెత్తనుంచి సంపద తయారీ కేంద్రం ఏర్పాటు చేయడంవల్ల స్థానిక ప్రజలకు ఏవిధమైన సమస్యలుండవని సర్పంచ్ శ్రీకళ పేర్కొన్నారు. ప్రజలు అపోహపడి దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పోగుచేసిన చెత్తను ఇక్కడ తడి, పొడిచెత్తగా వేడిచేసి రీసైక్లింగ్ చేయించి వానపాముల పెంపకం ద్వారా ఎరువులు తయారీ చేస్తారన్నారు. ఇది చెత్త నిలువచేసే కేంద్రం ఏమాత్రం కాదన్నారు. అందువల్ల దీని నుంచి దుర్వాసన వచ్చే అవకాశం లేదన్నారు.

పదోన్నతితో బాధ్యత పెరిగింది : కమిషనర్



కమిషనర్ విశ్వనాథ్‌ను అభినందిస్తున్న మున్సిపల్ అధికారులు

హిందూపురం: పదోన్నతి లభించడం మరింత బాధ్యత పెంచిందని స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ స్థాయి నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్‌గా ప్రభుత్వం పదోన్నతి కల్పించడంతో సెలవులో ఉన్న విశ్వనాథ్ మంగళవారం విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వనాథ్‌ను వివిధ శాఖల అధికారులు, పలువురు కౌన్సిలర్లు, రాజకీయ పార్టీ నాయకులు, కాంట్రాక్టర్లు అభినందించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి లభించడంతో బాధ్యత పెరిగిందన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ, పాలకవర్గం, అధికారులు, ప్రజల సహకారంతో హిందూపురం పట్టణాన్ని అభివృద్ధి వైపు పయనించేలా తనవంతు కృషిచేస్తామన్నారు.

నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీఓ



గుడ్డం కోనేరువద్ద పరిశీలిస్తున్న ఆర్డీఓ రామ్మూర్తి , చైర్‌పర్సన్ లక్ష్మి తదితరులు

హిందూపురం టౌన్ : వినాయక నిమజ్జనం ఏర్పాట్లను ఆర్డీఓ రామ్మూర్తి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గుడ్డం కోనేరువద్ద నీటిని పరిశీలించారు. వి గ్రహాలను తీసుకెళ్లే రహదారులపై తహసీల్దార్ విశ్వ నాథ్‌తో ఆరా తీశారు. పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి చర్యలు చేసుకోవాలన్నారు. ఉదయం నుంచి నిమజ్జన కార్యక్రమం ప్రారంభించాలని అందుకు తగ్గట్లు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

పూర్తిస్థాయిలో కోనేరు నింపుతాం : చైర్‌పర్సన్

పట్టణంలో ఏర్పాటు చేసిన పెద్ద విగ్రహాలు కూడా మునిగేవిధంగా గుడ్డం కోనేరులో నీరు నింపుతామని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి అన్నారు. ఆమె మంగళవారం గుడ్డం కోనేరు వద్ద పారిశుధ్య పనులను పరిశీలించారు. కోనేరుకు వదులుతున్న నీటిపై అధికారులతో ఆరాతీశారు. అక్క డే ఉన్న బోరుబావి నుంచి పీఏబీఆర్ పైపుద్వారా ఇప్పటి కే 11 అడుగుల వరకు నీరు నింపామన్నారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని ఆదేశించామన్నారు. టీడీపీ నాయకులు నాగరాజు, నీలూరి వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం



కొడిగెనహళ్లిలో నిమజ్జనానికి తరలుతున్న వినాయక విగ్రహం

పరిగి : వినాయక చవితి సందర్భంగా పరిగి, కొడిగెనహళ్లిలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు ఐదవరోజు మంగళవారం ఘనంగా నిమజ్జన కార్యక్ర మాన్ని నిర్వహించారు. పరిగి, కొడిగెనహళ్లిలో యువత భారీ ఎత్తున విగ్రహా లను ఊరేగించారు. డీజే మ్యూజిక్‌తో కోలాహలంగా ఊరేగించి అనంతరం సమీప చెరువు, నీటికుంటలో నిమజ్జనం చేశారు. కొడిగెనహళ్లి నిమజ్జన కార్యక్రమంలో ఎంపీపీ సత్యానారాయణ పాల్గొన్నారు.

ప్రశాంతంగా విత్తన పంపిణీ

పరిగి : ప్రత్యామ్నాయ పంటగా సాగు చేసుకునేందుకు రైతులకు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీతో అందిస్తున్న ఉలవల పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రశాంతంగా జరిగింది. రైతులు భారీ ఎత్తున రావడంతో కౌంటర్ల సంఖ్యను పెంచారు. ఐదు కౌంటర్లు ఏర్పాటుచేసి మొత్తం 226 మంది రైతులకు 21క్విం టాళ్ల ఉలవలను పంపిణీ చేసినట్లు ఏఓ చైతన్య తెలిపారు. బుధవారం మోదా, కొడిగెనహళ్లి, శాసనకోట, పైడేటి, విట్టాపల్లి, గ్రామ రైతులకు విత్తన పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో రాణించాలి



సబ్‌జూనియర్స్ హ్యాండ్‌బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు

హిందూపురం అర్బన్: ద్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకుని క్రీడాకారులు రాణించాలని వాణీ వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ నాయక్ పేర్కొన్నారు. స్థానిక వ్యాయామ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ ఆటతీరు, ప్రావీణ్యాన్ని క్రీడాకారులకు వివరించారు. క్రీడాకారులు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ ప్రభుకుమార్ ఉపా ధ్యయులు చంద్రశేఖర్, ఎజాజుల్లా, హనుమంతరాయుడు తదితరులు ఉన్నా రు. అలాగే క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా హ్యాడ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్‌జూనియర్స్ బాలుర హ్యాండబాల్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సందరర్భంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ క్రీడలకు పంపనున్నట్లు హ్యాడ్‌బాల్ జిల్లా కార్యదర్శి ముస్తాఫా కమల్‌బాషా పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో కోచ్ రవి, మేనేజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



లేపాక్షలో ధ్యాన్‌చంద్ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం, బిట్ కళాశాలలో వాలీబాల్ ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

హిందూపురం : క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని, ప్రతి విద్యార్థి క్రీడలపై మక్కువ చూపాలని బిట్ కళాశాల చైర్మన్ చంద్రమోహన్ సూ చించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకని వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. అదేవిధంగా చిన్మయ విద్యాలయం కరస్పాండెంట్ భీమ్‌రాజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి క్రీడలు అవసరమని వీటితో శారీక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లేపాక్షి : జాతీయ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకుని మండల పరిధిలోని చోళసముద్రం పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళి అర్పించారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ అందరికీ ఆదర్శ ప్రాయుడిగా నిలిచాడని వ్యాయామ ఉపాధ్యాయుడు శివకుమార్ తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని ఆయన సూచించారు. అనంతరం ధ్యాన్‌చంద్ చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పెరటికోళ్ల పంపిణీ



కొడికొండలో పెరటికోళ్లను అందజేస్తున్న ఎంపీపీ

చిలమత్తూరు : మండలంలోని కొడికొండ గ్రామానికి చెందిన తొమ్మిది మందికి సబ్సిడీ ధరపై ప్రభుత్వం పెరటికోళ్లను మంజూరుచేసింది. ఎంపీపీ నౌజియా మంగళవారం కొడికొండలో వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రదండు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్సార్‌అహ్మద్, టీడీపీ నాయకులు మన్సూర్‌అహ్మద్, బాబు, రాజు, ఆసిఫుల్లా, బహదూర్ తదితరులు పాల్గొన్నారు.

పాత నేరస్థుల బైండోవర్

హిందూపురం టౌన్: అక్రమ మద్యం విక్రయిస్తూ గతంలో పట్టుబడ్డ పాత నేరస్థులను మంగళవారం తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశారు. హిందూపురం పట్టణ పరిధిలోని 21మంది గతంలో అక్రమ మద్యం విక్రయిస్తూ పట్టుబడ్డారు. వీరిని గుర్తించి తహసీల్దార్ విశ్వనాథ్ వద్ద బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వారి వివరాలను, ప్రస్తుతం చేస్తున్న వృత్తిపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ జిలాన్, సిబ్బంది వెంకటేశ్, జగదీశ్, భరత్, తదితరులు ఉన్నారు.

టీడీపీతోనే మైనార్టీల అభివృద్ధి

రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగనాయకులు

హిందూపురం టౌన్: తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని బీసీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రంగనాయకులు పేరొన్నా రు. పట్టణంలోని ఏఎంఎస్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం మైనార్టీ కార్పొరేషన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగనాయకులతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షఫీవు ల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు మైనార్టీల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టారని వీటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నా యకులు నాగరాజు, అమర్‌నాథ్, రోషన్‌అలీ, డీఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీ మహిళలకు పుస్తకాలు, పెన్నులు అందిస్తున్న దృశ్యం

బోరుబావికి భూమిపూజ

చిలమత్తూరు : మండలంలోని చేనేపల్లిలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక నిధులతో మంగళశారం బోరువేశారు. స్థానిక సర్పంచ్ శ్రీకళ బోరుబావికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రారెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు త్వరగా పూర్తి చేయండి

నల్లచెరువు : మండలంలోని జోగన్నపేట, బొమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో మంగళవారం ఎంపీడీఓ మక్బుల్‌బాషా వ్యక్తిగత మరుగుదొడ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ లబ్ధిదారులతో మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరైన ప్రతి ఒక్కరు త్వరగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారి ఖాతాల్లో బిల్లులు జమచేస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటువ్యాధి టీకాలు

తలుపుల : గాలికుంటు వ్యాధి నివారణ చర్యలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని రకాల పశువులకు టీకాలను వేస్తున్నట్లు పశువైద్యాధికారి సుబ్బరాయుడు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 26 నుంచి సెప్టెంబర్ 28 వ తేదీ వరకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. పశువుల యజమానులు పశువైద్య సిబ్బంది వచ్చినపుడు తమ పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించు కోవాలని కోరారు. మంగళవారం కుమ్మరపేట, బీసీ కాలనీల్లో పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు.

అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలన

తలుపుల : మండలంలోని ఓదులపల్లి పంచాయతీ పరిధిలో కదిరి- పులివెందుల రహదారిలో జరుగుతున్న అవెన్యూ ప్లాంటేషన్ పనులను మంగళవారం ఏపీఎం రమణప్ప పరిశీలించారు. గోతులను మరింత లోతు తవ్వాలని కూలీలకు సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోడ్డుకు ఇరువైపులా రెండు కిలోమీటర్లు చొప్పున 400 మొక్కలు నాటుతున్నట్లు ఆయన తెలిపారు.

ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతుల పాట్లు

నల్లచెరువు : వేరుశనగ సాగు చేయని రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం చిరుధాన్యాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. విత్తనాల కోసం మంగళవారం ఉదయమే స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్దకు మండలంలోని రైతులు అధిక సంఖ్యలో వచ్చారు. అయితే వ్యవసాయ సిబ్బంది ఇద్దరు మినహా మిగిలిన సిబ్బంది ఆలస్యంగా రావడంతో రైతన్నలు కాస్త ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉంటే విత్తనాల కోసం టోకన్లు ఇచ్చి, కార్యాలయానికి తిప్పుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లను ఇస్తే వ్యవసాయ అధికారులు ట్యాబ్‌లో పరిశీలించి క్రాప్ బుకింగ్ అయిపోయిందని చెబుతున్నారు. అయితే తాము వేరుశనగ పంట పెట్టలేదని, క్రాప్ బుకింగ్ ఎలా చేస్తారని గోరంట్లపల్లి, గొర్లవాండ్లపల్లి, ఉబిచెర్ల, నడింపల్లికి చెందిన కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కాసేపు సర్వర్ మొరాయించడంతో రైతన్నలు ఎండలోనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.



వ్యవసాయ అధికారుల కోసం వేచి ఉన్న రైతన్నలు

ఒకానొక దశలో వ్యవసాయ అధికారు లు రైతులకు సరైన సమాధానం చెప్పక పోవడంతో రైతులకు, వ్యవసాయ అధికారులకు మధ్య వాగ్వాదం జరిగింది. దీనిపై ఆంధ్రజ్యోతి వ్యవసాయాధికారి లక్ష్మీప్రియను వివరణ కోరగా సిబ్బంది లేటుగా వచ్చిన విషయం వాస్తవమేనన్నారు. బుధవారం నుంచి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉదయం 9.30 గంటలకే చిరుధాన్యాల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు.

లోకల్ గైడ్

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.21, టమోటా 30, బెండ 30, బీరకాయ 30, కాకరకాయ 40, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 65, ముల్లంగి 40, పచ్చిమిర్చి 30, ఉర్లగడ్డ 22, కోసుగడ్డ 30, మునగ 50, క్యాప్సికమ్ 60, ఉల్లిపాయలు 40

కదిరి సినిమాలు

సంగం - వివేకం, రాధిక - వీఐపీ-2
వేమల - అర్జున్‌రెడ్డి , మౌనిక - జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి టౌన్ : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా బుధవారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు.

నేడు గాజులవారిపల్లితండాకు
పరిటాల కుటుంబ సభ్యుల రాక

కదిరి : మంత్రి పరిటాల సునీత, తనయుడు పరిటాల శ్రీరామ్, కుమార్తె స్నేహలత గాండ్లపెంట మండలం, గాజులవారిపల్లి తండాకు వస్తున్నట్లు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. బుధవారం మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాజులవారిపల్లి తండాలో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పరిటాల అభిమానులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ



ప్రశ్నలకు సమాధానాలు చెబుతున్న విద్యార్థులు

తనకల్లు : మండల పరిధిలోని మారుమూల గ్రామజ తులసేనాయక్ తండాలోని ప్రాథమిక పాఠశాలను ఎంపీడీఓ రమేష్‌బాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. బోధనలో, విద్యార్థులను చక్కగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయురాలు అర్చన కృషిని అభినందించారు. అనంతరం గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలను, అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

'గిడుగు' బాటలో నడుద్దాం

కదిరి అర్బన్ : గిడుగు రామ్మూర్తి తెలుగు భాషకు చేసిన సేవను గుర్తుచేసుకుని, ఆయన అడుగుజాడలో నడుస్తూ తెలుగు భాషను కాపాడుకుందామని కదిరి మున్సిపాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంగాల నాగరాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని కొండమనాయని పాళ్యం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రామక్రిష్ణ అధ్యక్షతన తెలుగుభాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సంగాల నాగరాజు పాల్గొని ప్రసంగించారు. అతి సరళంగా, సులభంగా అర్థమయ్యే విధంగా గిడుగు రామ్మూర్తి రచనలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి నాగరాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘునాథరెడ్డి, వెంకటనారాయణ, వసుంధర, చింతా నాగరాజు, వహీదా, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలు లేకుండా కేసుల పూర్తి ఎలా..?

కదిరిఫీచర్స్ : అన్ని సౌకర్యాలు లేకుండా త్వరితగతిన కేసులు ఎలా పూర్తి చేయగలమని కదిరి న్యాయవాదులు ప్రశ్నించారు. మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఉమ్మడి రాష్ట్రాల ఉన్నత న్యాయస్థానం 2012 మార్చి 31 వరకు ఉన్న కేసులను పరిష్కరించాలని సర్క్యులర్ ద్వారా ఉత్తర్వులు జారీ చేయడాన్ని వారు ఆక్షేపించారు. ఆ సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1 వ తేదీ వరకు విధులను బహిష్కరిస్తున్నామని , శని, ఆది సెలవులు అయినందువల్ల పునఃప్రారంభం సోమవారం అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ బార్‌కౌన్సిల్ పిలుపు మేరకు జరిగిన విధుల బహిష్కరణ కార్యక్రమంలో అధ్యక్షుడు క్రిష్ణమూర్తి, న్యాయవాదులు అల్లాబకాష్, సత్యనారాయణ గుప్త, ఎస్ ప్రభాకర్‌రెడ్డి, ఫైజుల్లా, పఠాన్ జాఫర్‌ఖాన్, లింగాల లోకేశ్వర్‌రెడ్డి, వెంకటేష్, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

కదిరి అర్బన్ : సీపీఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం తన నివాసంలో ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో చేపట్టే చలో విజయవాడ, మిలియన్ మార్చ్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఉద్యోగుల అభ్యర్థన మేరకు విజయవాడ వెళ్లేందుకు రెండు బస్సులను ఏర్పాటు చేస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మీసాల చంద్రశేఖర్, డివిజన్ కార్యదర్శి యర్రగుడి రామాంజులు, శివారెడ్డి, బాబావలి, రామ్మోహన్, సునీల్, వెంకటేష్, మనోహర్, విజయ్‌కుమార్, ప్రకాష్, షబ్బీర్, రామ్‌కుమార్, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ విడుదల చేస్తున్న కందికుంట

టీడీపీ కార్యకర్త మృతి
- రూ. 50 వేలు ఆర్థిక సాయం

నల్లచెరువు : మండలంలోని రాగన్నగారిపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త జయరామిరెడ్డి (50) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ గ్రామానికి వెళ్లి జయరామిరెడ్డి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తాత్కాలిక సాయంగా రూ. 50 వేలను అందజేశారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు.

తనకల్లుకు 224ఎన్టీఆర్ గృహాల మంజూరు

తనకల్లు : మండలానికి 224 ఎన్‌టీఆర్ పక్కా గృహాలు మంజూరైనట్లు హౌసింగ్ ఏఈ శేఖర్ తెలిపారు. వెంటనే లబ్ధిదారులు గృహనిర్మాణ శాఖాధికారులను కలిసి కొలతలు తీసుకుని, నిర్మాణాలు చేపట్టాలని కోరారు. మండలంలోని వంకల పల్లికి 16, బాలస ముద్రానికి 19, చీకటిమానిపల్లికి 5, సీఆర్ పల్లికి 6, ఈతోడుకు 13, దిగువ తొట్టిపల్లికి 3, డీ చెక్కవారిపల్లికి 4, కొక్కంటికి 2, కొర్తికోటకు 9, కోట పల్లికి 9, గేమేనాయక్ తండాకు 12, మల్లిరెడ్డిపల్లికి 8, ముండ్లవారిపల్లికి 6, తనకల్లుకు 89, తవళంకు 16 గృహాలు మంజూరైనట్లు తెలిపారు. ఒక్కొక్క గృహానికి రూ. 1.50 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా గతంలో మంజూరై అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అదనంగా రూ. 20 వేలు, ఐఏవై కింద 2014-15, 2015-16 సంవత్సరాలలో మంజూరై అసంపూర్తిగా ఉన్న గృహాలకు ప్రభుత్వం మరో రూ. 25 వేలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

'నవరత్నాల మహాసభను జయప్రదం చేయండి'

గాండ్లపెంట : కదిరి పట్టణంలోని దత్తా ఫంక్షన్ హాలులో గురువారం వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న నవరత్నాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవరత్నాల పథకాలపై అవగాహన కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

తలుపులలో... వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న నవరత్నాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ మండల కన్వీనర్ ఎం శంకర వీరప్రసాద్ తెలిపారు. మంగళ వారం ఎంపీపీ చాంబర్‌లో నాయకులు మాట్లాడుతూ... కదిరి వైసీపీ సమన్వయకర్త డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న నవరత్నాలపై కార్యక్రమానికి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకాలని కోరారు.

ఆర్ఐ వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా

తనకల్లు : గిరిజన సంఘం నాయకులు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి తలుపులు వేసి ధర్నా నిర్వహించారు. తమ సమస్యలను చెప్పు కోవడానికి ఆర్ఐ మహబూబ్‌బాషా వద్దకు వెళితే తమను నీచంగా మాట్లాడటమే కాక, కార్యాలయంలోనికి రావద్దంటూ హుకుం జారీ చేశారని ఆరోపించారు. పట్టా దారు పాసుపుస్తకం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి సలహా అడిగినందుకే ఆయన తమపై విరుచుకుపడినట్లు తెలిపారు. వినతిపత్రంపై తహ సీల్దార్ సంతకం చేసినా ఆర్ఐ స్పందించలేదన్నారు. ఆయన తీరుకు నిరసనగా, న్యాయం కోసం ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ లక్ష్మేనాయక్ వారి వద్దకు వచ్చి... మీకు న్యాయం చేస్తానని ఇక మీదట ఇలాంటివి పునరావృతం కా కుండా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో ఆందోళన కారులు ధర్నా విర మించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న గిరిజన సంఘం నాయకులు

నాయకులు ప్రసాద్‌నాయక్, ప్రభాకర్‌నాయక్, శ్రీరాములనాయక్, రైతు సంఘం నాయకులు రమణ, వెంకట రమణ, కార్మిక సంఘం నాయకులు గోవింద, ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక నాయకులు రామమూర్తినాయక్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పారేసు, పలువురు గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి వినతి

తలుపుల : మండలకేంద్రంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని కోరుతూ సర్పంచు ఫయాజ్ అహ్మద్, వార్డు సభ్యులు మంగళ వారం ఎంపీడీఓ పోలప్పకు వినతిపత్రం అందజేశారు. తాగునీటి బోర్లు, రక్షిత మంచినీటి పథకాలు ఎండిపోతున్నాయని విన్నవించారు. దీంతో ఎస్సీ కాలనీ, మెయిన్‌రోడ్డు, ఎగువపేట, ఓబీఆర్‌రోడ్డు, కు మ్మరపేట, కోట, బీసీ కాలనీ, ఆర్యవైశ్య కాలనీ తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. దీనిపై ప్రజలు ఇప్పటికే పంచాయతీ పాలక వర్గం, అధికారులపై తీవ్ర విమర్శలు చేస్తున్నారని ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ దృష్టికి తెచ్చారు. కావున ప్రజలకు ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించాలని కోరారు. సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీనిచ్చారు.

రైతులకు అందుబాటులో చిరుధాన్యాలు

గాండ్లపెంట : ఖరీఫ్‌లో వేరుశనగ పంట సాగు చేయని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం చిరుధాన్యాలు పంపిణీ చేస్తున్నట్లు ఏఓ షాదాబ్ తెలిపారు. మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో ఏఓ మాట్లాడుతూ ప్రస్తుతం పెసలు, ఉలవలు, అలసందలు రైతులకు ఉచితంగా అందజేశామన్నారు. ఈ -క్రాప్ బుకింగ్ చేయని రైతులకు మాత్రమే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


మారుతీ నగర్ గరుడు వినాయకుడిని ఊరేగిస్తున్న యువత


మహావిష్ణువు ఆకారంలో ఉన్న శివాలయం వినాయకుడు ...


వినాయక విగ్రహాల ఎదుట పంచవాయిద్యాలు వాయిస్తున్న కేరళ కళాకారులు

జై..జై..గణనాయక

- ఘనంగా నిమజ్జనం.. వేలాదిగా తరలివచ్చిన భక్తులు..
- ఆకట్టుకున్న యువకుల నృత్యాలు, కీలుగుర్రాల ఆటలు..
- కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎస్పీ, డీఎస్పీ, ఆర్డీఓ


శ్రీవారి ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ రథం లాగి నిమజ్జనం ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు కందికుంట, పార్థ తదితరులు


నృత్యాలు చేస్తున్న చిన్నారులు, యువకులు


ఊరేగింపు విగ్రహాలను తిలకిస్తున్న మహిళలు

కదిరి/కదిరిటౌన్ : పట్టణంలో ఘనంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఐదు రోజుల నుంచి గణనాథులకు మండపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి ఎస్పీ అశోక్ కుమార్ నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మొదటగా శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న వినాయక విగ్రహాన్ని రైల్వేస్టేషన్‌కు తరలించారు. అక్కడ స్వామికి అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిమజ్జనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కదిరి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష, టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి హాజరయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు కొబ్బరి కాయలు కొట్టి శ్రీవారి వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ రథాన్ని లాగి నిమజ్జన కార్యక్రమం ప్రారంభించారు. పట్టణంలోని అన్ని విగ్రహాలు రైల్వేస్టేషన్ వద్దకు చేరుకున్నాయి. అక్కడ నుంచి విగ్రహాలను పట్టణంలో ర్యాలీగా నిమజ్జనానికి తరలించారు. యువకులు విగ్రహాల ముందు కుంకుమలు చల్లుకుంటూ డ్యాన్స్‌లు చేస్తూ, కేరింతలు కొడుతూ పాల్గొన్నారు. కీలుగుర్రాల ఆటలు ఆడుతూ పలువురిని ఆకట్టుకున్నారు. కదిరి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష, మాజీ ఎమ్మెల్యేలు కందికుంట, ఎంఎస్ పార్థసారథి వినాయక విగ్రహాల తరలింపును పర్యవేక్షించారు. మసీదుల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. విగ్రహాలు అన్నీ ర్యాలీగా ఇందిరా గాంధీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, వేమారెడ్డి సర్కిల్, టవర్‌క్లాక్, రాయలసీమ సర్కిల్, హిందూపురం క్రాస్, ఆలయం ముందు వైపు నుంచి చౌక్‌బజారు మీదుగా శివాలయం, కోనేరు సర్కిల్ మీదుగా ముత్యాలచెరువు వద్ద నిమజ్జనానికి తరలివెళ్లాయి. సింహకోట, శివాలయం , ఎర్రకోట, రైల్వేగణేష్ విగ్రహాలను ప్రత్యేకంగా డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలు దగ్గర ఉండి నిమజ్జన కార్యక్రమానికి తరలించారు. ఎలాంటి సమస్యలు లేకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులు పట్టణంలోని ప్రధాన సర్కిళ్లలో రోడ్డుకు ఇరువైపులా మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు వేచిఉండి వినాయక విగ్రహాలను తిలకించారు. విగ్రహాలను ముత్యాల చెరువులో క్రేన్ ద్వారా నిమజ్జనం చేశారు. అక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. శివాలయం, సింహకోట, ఎర్రకోట, రైల్వేస్టేషన్ విగ్రహాలను కదిరి కోనేరులో నిమజ్జనం చేశారు.

ముత్యాల చెరువు వద్ద వినాయక నిమజ్జనం చేసే ప్రాంతంలో అధికారులు ఆర్డీఓ వెంకటేశు, డీఎస్పీ వెంకటరమణ, తహసీల్దార్ పీవీ రమణ, మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్, విద్యుత్ ఏడీఈ శివరాంతో పాటు ఆ శాఖల సిబ్బంది పర్యవేక్షంచారు. ముందుజాగ్రత్తగా గజ ఈతగాళ్ల, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు.

భారీ పోలీసు బందోబస్తు

రహస్య వాహనంలో ఎస్పీ పర్యవేక్షణ

రహస్య వాహనంలో ఎస్పీ పట్టణంలో బందోబస్తు పర్యవేక్షిస్తూ సిబ్బందిని ఎప్పటికప్పుడు సెట్‌లో అలర్ట్ చేశారు. మరో పక్క పోలీసు గెస్ట్ హౌస్‌లోని కంట్రోల్ రూమ్‌లో వినాయక విగ్రహాల తరలింపును పర్యవేక్షించి, పోలీసులను అప్రమత్తం చేశారు. కదిరిలో వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం సందర్భంగా మంగళవారం భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. గతంలో ఘర్షణలు చోటుచేసుకోవడంతో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మసీదులు, చర్చిలు ఉన్న ప్రదేశాల్లో ఎక్కువగా పోలీసు బలగాలు ఏర్పాటు చేశారు. నలుగురు డీఎస్పీలు, సీఐలు 9 మంది, ఎస్ఐలు 33 మంది, ఏఎస్ఐలు 34 మంది, హెడ్‌కానిస్టేబుళ్ళు 87 మంది, కానిస్టేబుళ్లు 266 మంది, మహిళా కాని స్టేబుళ్ళు 10 మంది, హోంగార్డులు 145 మంది , స్పెషల్ ఫోర్సులు 50 మంది, రెండు టీఆర్ఈ గ్యాస్ జెట్ బలగాలను ఏర్పాటు చేయడంతో నిమజ్జనం రాత్రి 11 గంటల వరకు ప్రశాంతంగా జరిగింది.

తలుపుల : మండలంలోని యర్రప్పగారిపల్లిలో మంగళవారం వినాయక విగ్రహాలను తెల్లగొంది చెక్‌డ్యాం నందు ఘనంగా నిమజ్జనం చేశారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదవ రోజు మంగళవారం పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో ఊరేగించారు. గ్రామం వెలుపల ఉన్న తెల్లగొంది చెక్‌డ్యాంలో నిమజ్జనం చేశారు.


గణేష్ రథం లాగుతున్న ఎమ్మెల్యే చాంద్‌బాష, మాజీ ఎమ్మెల్యే పార్థ


టవర్‌క్లాక్ వద్ద పహారా కాస్తున్న పోలీసులు


ముత్యాల చెరువులో గణేపయ్యలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

ఎంఆర్ టీకాలు తప్పనిసరిగా వేయించాలి

కళ్యాణదుర్గం రూరల్: మీజిల్స్ - రూబెల్లా టీకాలను తప్పనిసరిగా వేయించాలని శ్రీ సరస్వతి విద్యామందిరం ప్రధానాచార్యులు తిరుమలరావు పేర్కొన్నారు. మంగళవారం శ్రీ సరస్వతి విద్యామందిరంలో విద్యార్థులకు స్థానిక సీహెచ్‌సీ వైద్య సిబ్బంది 235మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. రెండు వ్యాధులకు ఒకే టీకా ఎంతో ఉపయోగకరమని, తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలకు తప్పనిసరిగా మీజిల్స్ - రూబెల్లా టీకాలను వేయించాలన్నారు. తట్టు, రూబెల్లా (గర్భంలో ఉండగా బిడ్డకు వచ్చే) పలు వ్యాధుల నివారణకు ఈ టీకా ఎంతో తోడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీదేవి, కాంతమ్మ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

ఉలవలకు భలే గిరాకీ

పంపిణీ కేంద్రాల వద్ద దళారులు తిష్ట

కర్ణాటకకు తరలుతున్న సబ్సిడీ విత్తనం



కళ్యాణదుర్గంలో ఉలవ కోసం బారులు తీరిన రైతులు

కళ్యాణదుర్గం: వర్షాభావంతో అదునులో వేరుశనగ విత్తనం సాగుచేయని రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్న ఉలవకు భలే గిరాకీ ఏర్పడింది. వారం రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు వేరుశనగ సాగుచేయని రైతులు ఉలవ విత్తనం కోసం పంపిణీ కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. వేరుశనగ సాగుచేసిన రైతులు కూడా పంపిణీ కేంద్రాల వద్దకు వస్తుండడంతో విపరీతమైన రద్దీ ఏర్పడింది. అవసరం లేకున్నా ఉలవ విత్తనాలను తీసుకోవాలనుకుంటున్న రైతులను గుర్తించి, వారికి తృణమో, పణమో చెల్లించి కూపన్లు పొందడానికి దళారులు రంగ ప్రవేశం చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

రైతులకు రూ.250నుంచి రూ.400లు చెల్లించి కూపన్లు పొందిన దళారులు, కర్ణాటకకు చెందిన రైతులకు 25 కిలోల ఉలవ విత్తనాలను రూ.1000ల దాకా అమ్ముతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కర్ణాటక సరిహద్దు మండలాలైన బ్రహ్మసముద్రం, శెట్టూరు, కుందుర్పి, కంబదూరు మండలాల్లోని విత్తన పంపిణీ కేంద్రాల వద్దనే దళారుల హవా జోరుగా సాగుతున్నట్లు కొందరు రైతులు బాహాటంగా చెప్పుకొంటున్నారు. ప్రతినిత్యం వందలాది 25 కిలోల బస్తాలు కర్ణాటకకు తరలుతున్నాయని, రైతులే కూపన్లు అమ్ముకొంటుండడంతో కర్నాటకకు సబ్సీడీ విత్తనం చేరుతోందని, దీన్ని అరికట్టడానికి తామేమి చేయలేమని వ్యవసాయ శాఖకు చెందిన ఓ అధికారే తమ ఆసక్తతను వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ, పోలీసు శాఖల అధికార్ల నిఘా కొరవడడంతో యదేచ్ఛగా సబ్సిడీ విత్తనం కర్నాటకకు తరలుతోందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించినా, వాటికి మించి దళారులు దారులు వెతుక్కొని తమ పబ్బం గడుపుకొంటున్నారు. ఆధార్‌కార్డు, భూమి పట్టా పాసుపుస్తకం, వేలిముద్రలు సేకరించి, వేరుశనగ పొందని రైతులకు ఒక్కొక్కరికి 25కిలోల వేరుశనగ విత్తనాలను పంపిణీచేస్తున్నారు. శెట్టూరు మండలంలో నాల్గు రోజుల క్రితం అధికార్ల తీరును నిరసిస్తూ ధర్నా చేశారు.

సరిహద్దు మండలాలకు ఆనుకొని ఉన్న తిప్పారెడ్డిపల్లి, పరశురాంపురం, పెద్దపల్ల, చిన్నపల్లి, వైఎన్‌హెచ్‌కోట, జాలేడు, తదితర కర్నాటకకు చెందిన గ్రామాలకు చెందిన రైతులు పంపిణీ కేంద్రాల వద్దకు చేరుకొంటున్నారు. వీరి అవసరాలను గుర్తించిన దళారులు ఉలవ విత్తనం పంపిణీ కూపన్లను అధిక ధరలకు విక్రయిస్తూ లబ్ధి పొందుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే రాజకీయ, ప్రజాసంఘాల ఒత్తిళ్లు సైతం అధికంగా ఉండడంతో ఎలాంటి ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తోందనన్న భయాందోళనలతో విధులు నిర్వహిస్తున్నామని పంపిణీ నిర్వాహకులు వాపోతున్నారు. కర్నాటక సరిహద్దుల వద్ద నిఘా ఉంచితే ఉలవ విత్తనాలు కర్నాటకకు తరలకుండా అరికట్టవచ్చు. అలాంటి ప్రయత్నాలు సంబంధిత శాఖ అధికార్లు చేపడతారో లేదో వేచిచూడాల్సిందే.

లోకల్ గైడ్

localguide

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 40, పచ్చిమిర్చి 30, వంకాయలు 60, లావుమిర్చి 50, ఎర్రగడ్డలు 40, ఆలుగడ్డలు 20, బెండ 30, బీరకాయలు 30, బీన్స్ 40, కాకర 40, చౌడే కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 60

కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : జయజానకి నాయక , **వెంకటేశ్వర** : ఆనందోబ్రహ్మ, **నూర్‌ముబారక్** : వివిపి 2

గోల్డెన్‌బెల్స్ పాఠశాలలో క్రీడా దినోత్సవం

కళ్యాణదుర్గం రూరల్: ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకుని క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని గోల్డెన్ బెల్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు క్రిస్టినా పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతినిన పురస్కరించుకుని క్రీడా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆటల పోటీలు, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిప్పేస్వామి, జోషి,అమర్‌నాథ్, రూపేష్, సురేష్‌లు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

కంబదూరు (రాళ్లఅనంతపురం): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులను నివారించేందుకు సాధ్యమవుతుందని ఎంపీహెచ్‌ఈఓ కుమార వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఆరళ్ల అనంతపురం, ఒంటారెడ్డిపల్లి గ్రామాల్లో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను వైద్య బృందం పరిశీలించి శుభ్రం చేయించారు. అదేవిధంగా ఒంటారెడ్డిపల్లిలో వైద్య శిబిరం నిర్వహించి 35మందికి వైద్య చికిత్సలు అందించారు. తాగునీటి ట్యాంకుల వద్ద బ్లీచింగ్ పౌడర్, అబెట్‌ను స్ప్రే చేయించారు. అనంతరం గ్రామస్తులకు వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సత్యనారాయణ, ఆరోగ్య కార్యకర్తలు యల్లమరాజు, నారాయణ, అనిత, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

1 నుంచి పౌష్టికాహార వారోత్సవాలు

కంబదూరు: సెప్టెంబర్ 1నుంచి 7వరకు నిర్వహించే పౌష్టికాహార వారోత్సవాలను విజయవంతం చేయాలని నూతన సీడీపీఓ శాంతలక్ష్మి తెలిపారు. నూతనంగా బాధత్యలు చేపట్టిన అనంతరం మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ నాలుగు మండలాల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార వారోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా 2013లో మంజూరైన టీసీడీఎస్ పథకానికి సంబంధించి ఆధార్, ఫోన్ నెంబర్లు ఇవ్వాలన్నారు. సెప్టెంబర్ 1నుంచి పౌష్టికాహార వారోత్సవాలపై ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు.

నేడు సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

బ్రహ్మసముద్రం: మండలంలోని వేపులపర్తి, గుమ్మఘట్ట ఆంధ్రా బ్యాంకు పరిధిలోని గ్రామాల్లో అర్హులైన వారికి వ్యక్తిగత రుణాల మంజూరుకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 10గంటల నుండి ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరూ తప్పక హాజరు కావాలన్నారు. కమిటీ సభ్యులు, బ్యాంకు అధికారులు అర్హులను గుర్తించి సబ్సిడీ రుణం అందేలా చూస్తామని సూచించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

శెట్టూరు: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామీణ ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యశాఖ ప్రత్యేక అధికారి గంగాధర్‌రెడ్డి, స్థానిక వైద్యాధికారిణి ముబిసిరా భేగం, మలేరియా సబ్‌యూనిట్ అధికారి అబ్దుల్ మునాఫ్‌లు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్తగా ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశామన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని లక్ష్మంపల్లిలో ఎంపీపీ తిమ్మక్క, ఏఎన్‌ఎం ఆశాజ్యోతిలు ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

బ్రహ్మసముద్రం: మండలంలోని గొంచిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ ఓబుళపతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని తరగతులవారీగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పోషకాలు లోపించకుండా మెనూ ప్రకారం అందేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే ఉపాధ్యాయుల హాజరు రిజిస్టరును పరిశీలించారు. విద్యార్థులకు సులభమైన రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

గడ్డి కేంద్రాల ఏర్పాటు

కుందుర్పి: మండలంలోని రైతులకు గడ్డి కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నట్లు ఎంపీపీ దీనమ్మ మంగళవారం పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వేసవిలో పశువులకు గడ్డి కొరత లేకుండా ఉండడానికి ముందు జాగ్రత్త చర్యగా 34 మంది రైతులతో 76ఎకరాల్లో గడ్డిని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవిలో ఒక్కో రైతుకు కేజీ రూ.1ల వంతున 40కేజీల గడ్డిని పంపిణీచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగరాజు, ఏపీఎం గుణస్వామి, పశువైద్యాధికారి రవితేజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ : ఎంపీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దీనమ్మ

కుందుర్పి: మండలంలోని ప్రతి రైతుకు ఇన్‌పుట్ సబ్సీడీ అందజేస్తామని ఎంపీపీ ధీనమ్మ పేర్కొనారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వపభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ ధీనమ్మ, వైస్ ఎంపీపీ రవిలు పాల్గొన్నారు. మండలంలోని పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో అందలేదని రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వ్యవసాయ శాఖ అధికారి మధుకుమార్ మాట్లాడుతూ ఇన్‌పుట్ సబ్సీడీ అందని రైతులను గుర్తించి అందరికి అందేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరు నవీన్, వైస్ ఎంపీపీ రవి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన



గ్రామస్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్

శెట్టూరు: మండల పరిధిలోని చెర్లోపల్లి, మాలేపల్లి గ్రామంలో తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంఈఓ శ్రీధర్, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ సుబ్బరాయుడులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, వాటి ఆవ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. బహిరంగ మల విసర్జనను మానుకొని ప్రతిఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకుని వాడకం చేపడితే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారన్నారు. ఈ కార్యక్రంలో ఆర్‌ఐ తిప్పేస్వామి, వీఆర్‌ఓ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణారెడ్డి, సర్పంచ్ మారుతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోటల క్షేత్రస్థాయి పరిశీలనకు తరలిన రైతులు

కళ్యాణదుర్గం టౌన్: మామిడి తోటల పెంపంకంలో ఆసక్తిగల రైతులకు చిత్తూరు జిల్లాలో మామిడి తోటల పెంపకంలో లాభాలు గడిస్తున్న రైతుల పండ్ల తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి ఆర్డీటీ ఎఫ్‌ఎఫ్ ఎకాలజి టీం ఆధ్వర్యంలో మంగళవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎకాలజి ఏడీ భీమలింగప్ప, ఎస్టీఎల్ నరసింహులు మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతంలో మామిడి మొక్కల పెంపకం విస్తీర్ణం భారీగా పెరుగుతోందని, ఇలాంటి తరుణంలో రైతులకు మామిడి తోటల సంరక్షణ, సస్యరక్షణతో పాటు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడానికి క్షేత్రస్థాయి ప్రదర్శనకు ఎంపికచేసిన రైతులను తీసుకెళుతున్నట్లు తెలిపారు. చిత్తూరు జిల్లాలోని చౌడేపల్లి, సోమాల, చదం గ్రామాల్లోని ఆదర్శ రైతుల తోటలను, వారి అనుభవాలను రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. తరలివెళ్లిన వారిలో టీడీ చెన్నరాయుడు, ఆర్డీటీ సిబ్బంది ఇర్ఫాన్ బాషా,రామాంజినేయులు, రైతులు పాల్గొన్నారు.

కుర్లపల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

కంబదూరు: స్థానిక పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. మంగళవారం మండల పరిధిలోని కుర్లపల్లిలో వెటర్నరి డీడీ ధనుంజయ, ఏడీ గుప్త, పశువైద్యాధికారి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో గాలికుంట వ్యాధి టీకాలు వేశారు. వర్షాకాలంలో ముందస్తుగా ఎటువంటి వ్యాధులు సోకకుండా ఈ టీకాలను వేస్తున్నామన్నారు. ఈ గ్రామంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు గాలికుంట వ్యాధి టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దేశ భాషలందు తెలుగు లెస్స

కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత అప్పిరెడ్డి హరినాథరెడ్డి - ఘనంగా మాతృభాషా దినోత్సవం

కళ్యాణదుర్గం టౌన్: దేశ భాషలయందు తెలుగులెస్స అని, పరాయిభాషల అవసరం ఎంత ఉన్నా మాతృభాషను మరువరాదని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దురదకుంట ఉన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాష మూలాలను మరిచిపోయే పరిస్థితి రాకూడదని, భాష అంతరిస్తే సాంస్కృతిక, సాహిత్య వారసత్వం, విలువలు, తరతరాల జీవన అనుభవాలు కోల్పోయి మానసిక పరాయికరణకు గురవుతారన్నారు. ప్రాథమిక విద్యలో పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలోనే కొనసాగిస్తామనడం అశాస్త్రీయమన్నారు. జానపద కళారూపాలు, మాందలిక పద ప్రయోగాలలో ఇంకా తెలుగు సజీవంగా ఉందని, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనంతరం పద్య పఠనం, వ్యాసరచన, చిత్రలేఖనం, తదితర పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బసిరెడ్డి తెలుగు ఉపాధ్యాయురాలు రాగమంజుల, ఉపాధ్యాయుడు బి.వెంకటేశులు, ఉపాధ్యాయులు రామకృష్ణ, శరత్, తిప్పేస్వామి, తిరుపాల్, రాజు, శ్రీలేఖ, మల్లికార్జున, శివకేశవ్ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: మాతృభాషను మరువరాదని, మాతృ భాష తల్లిపాల వంటిదని, అమృతమని, పరభాష పోత పాలవంటివని వ్యక్తిత్వ వికాసానికి, సంభాషణా చాతుర్యానికి తెలుగు భాష అలవాలమని శ్రీవివేకానంద జూనియర్ కళాశాల తెలుగు ఉపన్యాసకులు గురువేపల్లి నరసింహులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వివేకానంద జూనియర్ కళాశాలలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతమ్మ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవహారిక భాషా ఉద్యమానికి గిడుగు రామమూర్తి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు మర్రిస్వామి, హనుమంతరాయుడు, ఓబుళేషు, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన చెక్కభజన, కోలాటం ఆకట్టుకున్నాయి.


మాట్లాడుతున్న అప్పిరెడ్డి హరినాథరెడ్డి



ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ పద్మావతమ్మ

మాతృ భాషను మరువరాదని జ్యోతిర్మయి కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరాయి భాష అవసరం ఎంతో ఉన్నా, మాతృభాష మూలాలు ప్రమాదాన పడే పరిస్థితి రాకూడదన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణ, వినీల, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దురదకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ సరస్వతి విద్యామందిరంలోను మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు.

కుందుర్పి: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నగేష్, డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయులు బీసీ తిమ్మప్ప, ఓబులపతి, పురుషోత్తం, భరణి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మాతృభాష దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మాతృభాషలో తియ్యదనం అమ్మతనాన్ని కూడా మురిపిస్తుందని ప్రధానోపాధ్యాయుడు సురేష్‌బాబు పేర్కొన్నారు. గిడుగు రామమూర్తి పంతులు 112వ జయంతి, హాకీ క్రీడాకారుడు, త్యాగశీలి ధ్యాన్‌చంద్ 144వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు నివాళులర్పించారు. పాఠశాలలో విద్యార్థులు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజన్న, ముత్యాలప్ప, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం సమాచారం

ద్విచక్ర వాహనం దగ్ధం


కాలిపోయిన ద్విచక్రవాహనం

రాయదుర్గం రూరల్: పట్టణంలోని 5వ వార్డులో నివాసముంటున్న రామకృష్ణ ఇంటి ముందు నిలిపివున్న ద్వి చక్ర వాహనానికి సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తు లు నిప్పంటించినట్లు యాజ మాని మంగళవారం తెలిపా రు. మధ్యరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనానికి నిప్పంటించడంతో టైర్ పేలిన శబ్దం రావడంతో యాజమాని బయటకు వచ్చిచూడగా వాహనం కాలి పోయిందన్నారు. దీంతో దాదాపు రూ.లక్ష రూపాయల దాకా నష్టం వాటి ల్లినట్లు తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రైతులను ఆదుకోవాలి : సీపీఎం


తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

డీ హీరేహాళ్ : రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సురెన్సు ఒకేసారి రైతులకు ఇచ్చి ఆదుకోవాలని పీసీఎం రాయదుర్గం తాలూకా నాయకుడు నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం డి.హీరేహాళ్ తహసీల్దార్ కు సీపీఎం నాయకులు, రైతులు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ... రైతులు పంటలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్బిడీ, ఇన్సురెన్సు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు : టీడీపీ

డీ హీరేహాళ్: ముఖ్యమంత్రిని నడిరోడ్డులో ఉరితీయండి... కాల్చి చంపండి అన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని టీడీపీ నాయకులు అన్నారు. మంగళవారం డీ. హీరేహాళ్‌లో టీడీపీ నాయకులు మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, టీడీపీ జిల్లాకార్యవర్గ సభ్యుడు నాగల్లిరాజు, తెలుగు యువత అధ్యక్షుడు మెండి మల్లికార్జున, అంగడిరాజశేఖర్, పెద్దమడి అనందరెడ్డి, బీమలింగ, మాకాసి వెంకటేశులు తదితరులు మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికలు వచ్చే ఎన్నికలకు రెఫరండం అని జగనే అన్నారు.

ముగిసిన మారెమ్మ ఉత్సవాలు

కణేకల్లు : కణేకల్ క్రాస్‌లో రెండు రోజులుగా జరుగుతున్న మారెమ్మ ఉత్సవాలు మంగళవారంతో ముగిసాయి. క్రాసింగ్‌లో కళ్యాణదుర్గం రోడ్డులో వెలిసిన మారెమ్మ ఉత్సవాలను గ్రామస్థులు ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పలువురు కుంబా లను గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యం గావించారు. అనంతరం తమ మొక్కుబడుల్లో భాగంగా పలు పొట్టేళ్లను, గొర్రెలను, కోళ్లను బలిచ్చారు. అమ్మవారిని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాలరెడ్డి దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు అంగరంగవైభవంగా జరుపుకొన్నారు.


మారెమ్మ విగ్రహం

నవ రత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం : వైసీపీ

కళ్యాణదుర్గం టౌన్:ప్రతిపక్ష పార్టీగా రాబోవు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టే నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉందని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషాశ్రీచరణ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద జరిగిన నవరత్నాల సభలో ఆమె మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి పాలైనంత మాత్రాన నిరాశపడకూడదని, ఓటమి వెంటే గెలుపు పరిగెడుతుందన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు. సంక్షేమ పథకాలలో పక్షపాతం, అధికార పార్టీ నాయకులపై ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకోవాల్సిన బాధ్యత వైసీపీ నాయకులపై ఎంతైనా ఉందన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అధికారం చేపడుతుందని ఆశాబావం వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ రూపొందించిన నవరత్నాలు, దిశ, నిర్దేశంపై ఆ పార్టీ నాయకులు సుదీర్ఘంగా ప్రసంగించారు. అయితే ఈ సమావేశానికి కొందరు సీనియర్ నాయకులు, అసంతృప్త వాదులు డుమ్మా కొట్టడం కొసమెరుపు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నాగిరెడిపల్లి రామాంజినేయులు బాబురెడ్డి, మొగలి సత్యానారాయణరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, తిరుమల వెంకటేశులు, గోపారం గోవిందరాజులు, భాస్కర్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మప్ప ఆలయ హుండీ లెక్కింపు

కళ్యాణదుర్గం రూరల్: మండల పరిధిలోని విట్లంపల్లి దొణతిమ్మప్ప ఆలయానికి సంబంధించి మంగళవారం హుండీ లెక్కింపు చేపట్టినట్లు ఇన్‌చార్జ్ ఈఓ నరసింహారెడ్డి తెలిపారు. శ్రావణమాసంలో దొణతిమ్మరాయ ఆలయంలో పెద్దఎత్తున పూజలు జరుగుతాయి. పరిసర ప్రాంతాల నుండి కాకుండా కర్ణాటక ప్రాంతం నుండి భక్తాదులు పెద్దఎత్తున తరలివస్తారు. హుండీ లెక్కింపులో భాగంగా ఆలయానికి రూ.3,74,757లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

వినాయక నిమజ్జనం

శెట్టూరు: మండల పరిధిలోని యాటకల్లు, ఐదుకల్లు, అనుంపల్లి, తిప్పనపల్లి, ములకలేడు గ్రామాల్లో మంగళవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యువకులు ట్రాక్టర్‌పై విగ్రహాలను ఉంచి డప్పులు వాయిస్తూ, నృత్యాలు చేస్తూ కోలాహలంగా ఊరేగింపు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏఎస్ఐ కుళ్లాయప్ప, ఎస్‌హెచ్‌ఓ రామాంజినేయులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

కంబదూరు: మండల కేంద్రంలో పంపిణీ చేస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతులు బారులు తీరుతున్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణమంతా రైతులతో కిటకిటలాడింది. అలసంద, ఉలవ, పెసర తీసుకునేందుకు రైతులు క్యూకట్టారు. చాలామంది రైతులకు వేలిమద్రలు పడకపోవడం, సెల్ నెంబర్లు లేకపోవడంతో వెనుదిరిగారు. ఉచితంగా అందజేస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతులు అధికంగా తరలివస్తున్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండల పరిధిలోని ముద్దినాయనపల్లి, తిమ్మసముద్రం, మానిరేవు గ్రామాల రైతులకు మంగళవారం ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ చేశారు. ఏఓ జగదీష్ పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. సర్వర్ మొరాయింపు లేకుండా రైతులకు సకాలంలో విత్తన పంపిణీ చేపట్టాలని, గతంలో వేరుశెనగ తీసుకున్న రైతులకు విత్తనాలను పంపిణీ చేయకుండా జాగ్రత్తగా రికార్డులు పరిశీలించి విత్తన పంపిణీ చేపట్టాలన్నారు. ఈ మేరకు 160మంది రైతులకు 40క్వింటాళ్ల ఉలవలు, 23మందికి 4.60క్వింటాళ్ల అలసందలు, 29మంది రైతులకు 1.16క్వింటాళ్ల పెసలు పంపిణీచేశారు.

వైభవంగా జ్యోతుల ఉత్సవం

అమరాపురం: మండలంలోని అమరాపురం, గౌడనకుంట, హలుకూరు, నాగోనపల్లి, పుల్లీకుంట,మద్దనకుంట, ఉదగూరు, నిద్రగట్ట, యర్రగుంటపల్లి, హెచ్ బీఎన్ కాలనీ, చిట్నడుకు గ్రామాలలో మంగళ వారం మారెమ్మదేవతకు జ్యోతుల ఉత్సవం వైభవంగా నిర్వహించారు. జడ్పీటీసీ రత్నమ్మనరసింహమూర్తి, ఎంపీపీ నాగవేణిరామలింగే శ్వరప్పలు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహిం చారు.

ఘనంగా మారెమ్మ ఉత్సవాలు

గుడిబండ: మండలంలోని ఎస్.రాయా పురం గ్రామంలో మంగళవారం గ్రామస్థుల ఆధ్వర్యంలో గౌడసంద్రమారెమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.అమ్మవారికి మహి ళలు హారతులు మోశారు. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



విత్తనాలను పంపిణీ చేస్తున్న ఏఓ శేకన్న

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

అమరాపురం: మండల కేంద్రంలోని ఏఓ కార్యాలయంలో మంగళ వారం ఏఓ శేకన్న రైతులకు ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలు పంపి ణీ చేశారు. ఇంత వరకు వేరుశనగ తీసుకోని రైతుల పట్టాదారు పాసుపుస్తకాలకు ఉలవలు, అలసంద, పెసర విత్తనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

రొళ్ల: స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో మంగళవారం రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం మొక్కజొన్న, పెసర, అలసంద విత్తనాలను జడ్పీటీసీ వీఎం పాండురంగప్ప, ఏఓ అబ్దుల్ అలీ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

దరఖాస్తు చేసుకోండి

మడకశిర అర్బన్: మహాత్మాజ్యోతిరావ్ పూలే బీసీ వెల్ఫేర్ గుడిబండ కళాశాలలో 2017-18 సంవత్సరానికి గాను ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కే.జ్యోతి మంగళ వారం ఓ ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి రెగ్యులర్ పాసై 6.5 జీపీఏ పాయింట్స్ సాధించిన బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ద్విచక్రవాహనం ఢీకుని వ్యక్తికి గాయాలు

అమరాపురం: మండల పరిధిలోని హలు కూరు గ్రామానికి చెందిన హనుమంతరా యప్ప(45) అనే వ్యక్తికి ద్విచక్రవాహనం ఢీకుని తీవ్రగాయాలయ్యాయి. సోమ వారం రాత్రి గ్రామానికి నడుకుని వెళ్తుంగా చిట్నడుకు గ్రామం నుంచి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకుంది. ఈ ప్రమాదంలో హనుమంత రాయప్పకు కుడికాలు విరిగిపోయింది. తీ వ్రంగా గాయపడిన అతనిని హిందూ పురం ఆసుపత్రికి తరలించారు.ప్రథమ చికిత్సలు నిర్వహించి మెరుగైన చికిత్సల కోసం బెం గుళూరుకు తరలించి నట్లు బాధితుడి బంధువులు తెలిపారు. స్థానికులు పోలీసు లకు సమాచారమిచ్చి ద్విచక్రవాహనాన్ని వ్య క్తిని పోలీసు స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

గుడిబండ: రోడ్డు నిబంధనలను వాహన దారులు తప్పక పాటించాలని ఎస్ఐ ఖాజా హుస్సేన్ పేర్కొన్నారు. మండలంలోని ఫళా రం క్రాసులో వాహనాల తనిఖీ కార్యక్ర మం చేపట్టారు. ఈసందర్భంగా ఎస్ఐ మా ట్లాడు తూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. వాహనాలకు రికార్డులు తప్పని సరిగా ఉండాలన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్లు ధరించాలన్నారు. అనం తరం రికార్డులు సక్రమంగా లేని వాహనాలకు జరిమాన విధించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శివానందనాయక్, ఖాదర్ ఉన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టారు : ఎమ్మెల్యే

అమరాపురం: నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మూడున్న రేళ్లపాలనలో చేపట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కళ్లారా చూసిన నంద్యాల ప్రజలు టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మా నందరెడ్డిని 27466 ఓట్ల అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు. ఎవరూ ఊహించని రీతిలో ఇంత పెద్ద మెజారిటీ అందించిన నం ద్యాల ప్రజలకు ఆయన అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రత్నమ్మ నరసింహమూర్తి, ఎంపీపీ నాగవేణిరా మ లింగేశ్వరప్ప, మండల కన్వీనర్ శివరుద్రప్ప, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ క్రిష్ణమూర్తి, టీడీపీ మాజీ జిల్లాకా ర్యదర్శి ఉగ్రన రసింహ, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తిలు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న



కళాశాల డీన్‌తో మాట్లాడుతున్న పీసీసీ చీఫ్

ప్రమాదాల నివారణలో ప్రభుత్వం విఫలం : పీసీసీ చీఫ్

మడకశిర టౌన్: ప్రమాదాల నివారణలో ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధిక మయ్యాయని ఏపీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ సమీపంలోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలను పీసీసీ సంద ర్శించారు. ఇటీవల రోడ్డుప్రమాదంలో విద్యార్థి సందీప్‌కుమార్ మృతి చెందిన విషయం తెలుసుకున్న పీసీసీ చీఫ్ కళాశాలకు వెళ్లి ప్రమాదతీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మితిమీరిన వేగం వల్ల తరచూ ప్ర మా దాలు జరుగుతున్నాయన్నారు. వాహన దారులు అతిక్రమించి పోతున్నా అడ్డుకునేవారే కరువయ్యారన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబాలు ఆర్థికంగా నష్టపో కుండా రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైఉందన్నారు. సందీప్ కుమార్ మృతికి కళా శాలలో విద్యార్థులతోకలిసి రెండు నిమిషాల మౌనం పాటించారు. మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కళాశాల డీన్ శివకుమార్, పట్టణాధ్యక్షుడు నాగేంద్ర, మండల కన్వీనర్ మంజునాథ్, జిల్లా కార్యదర్శులు నాగరాజు, నజీర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణనాథుని నిమజ్జనం

మడకశిర రూరల్: మండల పరిధిలోని ఆర్. అనంతపురం పంచాయతీ కేంద్రంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జనం మంగళవారం వైభవంగా జరిగినట్లు మండల కన్వీనర్ రామాంజనేయులు, సర్పంచు అనితమ్మలోకేష్ తెలిపారు. గణ నాథుడిని వైభవంగా ఊరేగించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



అగళి: మండల కేంద్రంలో వాల్మీకుల ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనాన్ని మంగళవారం ఘ నంగా నిర్వహించారు. మేళతా ళాలతో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. యువకులు ఉత్సాహంగా వినాయకుని నిమ జ్జనం చేశారు. కార్యక్రమంలో వాల్మీకులు, భక్తులు పాల్గొన్నారు.

గుడిబండ: మండల కేంద్రమైన గుడిబండలో మంగళవారం వినా యక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వి నాయక విగ్రహాన్ని ట్రాక్టరులో ఉంచి గ్రామ పుర వీధుల గుండా ఊరేగించారు. అనంతరం సమీప బావిలో నిమజ్జనం చేశారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి



హారేసముద్రంలో ఐఎస్ఎల్‌కు మార్కింగ్ ఇస్తున్న ఏపీడీ

మడకశిర రూరల్: ప్రభుత్వ పథకాలను ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని ఏపీడీ విశ్వనాథ్ , ఏపీఓ సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం హారేసముద్రం గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. ఒక్కొక్క ఐఎస్ఎల్‌కు రూ.15 వేల చొప్పున అందించనున్నట్లు తెలిపారు. అనంతరం వ్యక్తిగత మరుగుదొడ్లకు మా ర్కింగ్ ఇచ్చారు. కా ర్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యు ఎస్ ఏఈ జయదీప్‌రెడ్డి, పంచా యతీ కార్యదర్శి రమేష్, సర్పంచు భీమప్ప, ఎంపీటీసీ సభ్యుడు అశ్వత్థామప్ప, టీఏ ఈరన్న, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషాదినోత్సవం



రొళ్లలో భరత మాత వేషధారణలో విద్యార్థులు



కార్యక్రమంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

మడకశిర అర్బన్: మండలంలోని బేగార్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాషాదినోత్సవాన్ని ఘ నంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ ఆధ్వ ర్యంలో పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన తెలుగు ఉపాధ్యాయుడు దేవరాజు, సైన్స్ ఉపాధ్యాయులు అనురాధలకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటుచేసి ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తెలుగు భాష యొక్క ఔన్నత్యం, మాధుర్యం, ఆవశ్యకతపై తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, మా రుతీ ప్రసాద్, రాగమయి, సుమ లత, రామలింగయ్య, వెంకట రాముడు, గీతా లక్ష్మీ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అగళి: కేజీపీ గుప్త కళాశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన మా ట్లాడుతూ తెలుగు భాష ప్రాముఖ్యతపై తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రొళ్ల: మండలంలోని వివిధ పాఠశాలల్లో మంగళవారం మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుభాషో పాధ్యాయురాలు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. చిన్నారులు భరత మాత వేష ధారణలు అలరిం చాయి. ప్రధానోపాధ్యా యుడు గోవిందప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడిబండ: తెలుగుభాషను ప్రతి ఒక్కరు పరిరక్షించుకుందామని రవీంద్ర పాఠశాల ప్రతినిధులు చిత్తయ్య, రాజన్నలు పేర్కొన్నారు. మంగళవారం రవీంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తెలుగు భాషదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం తెలుగులో ప్రతిభకనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు పావగడ బంద్

పావగడ: భద్రనీటికోసం బుధ, గురువారాలలో పావగడ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు నరసింహారెడ్డి విలేకరులకు తెలిపారు. గత 22 రోజుల నుంచి భద్రనీటి కోసం రైతు సంఘం, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వ ర్యంలో సామూహిక ధర్నా చేపట్టినప్పటికీ అధికారులు కానీ, జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి కాని ధర్నాను సందర్శించక పోవ డంతో బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, దుకాణాదారులు, ఆటో సంఘాలు పాల్గొని బంద్‌ను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ధర్నాకు బీవీఎస్ మద్దతు: తాలూకాకు శాశ్వత తాగు, సాగునీటి సౌకర్యం కల్పించాలంటూ గత 22 రోజులుగా రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు పావగడ విలేకరుల సంఘం, బహుజన విద్యార్థి సంఘం మంగళవారం మద్దతు తెలిపారు. స్థానిక డిగ్రీ కళాశాల నుంచి తాలూకా కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

సజావుగా సబ్సిడీ రుణాలు ఇంటర్వ్యూలు

అగళి: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలు సజావుగా జరిగాయి. 2017-18 సంవత్సరానికి గాను ఎస్సీ,ఎస్టీ,బీసీ, కాపు కార్పొరేషన్‌ల రుణాల కోసం 1071 మంది దరఖాస్తులు చేసుకోగా అందులో 284 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీఓ సోనీబాయి, పర్యవేక్షకులు నరసింహమూర్తి తెలి పారు. ఈ ఇంటర్వ్యూలకు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనే జరు అరుణ్ కుమార్, కర్నాటక బ్యాంక్ మేనేజరు పవన్‌కు మార్‌లు హాజరయ్యారు. అభ్యర్థుల దరఖాస్తుల వివరాలను, సర్టిఫికెట్లను పరిశీలించారు. జడ్పీటీసీ శైలజారామకృష్ణయా దవ్, ఎంపీపీ తనయుడు బసవరాజు, పంచాయతీ కార్యదర్శి వరదరాజు, సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ వెంకటేశ్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ భరత్‌కుమార్, లబ్దిదారులు పాల్గొన్నారు.

అమరాపురం: మండల కేంద్రంలోని ఎం పీడీఓ కార్యాలయపు సమా వేశపు భవనంలో మంగళవారం వలస సిండికేట్ బ్యాంక్, బస వ నపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యా కుల పరిధిలో నిరుద్యోగ యువతీ, యువ కులకు ఈ ఇంట ర్వ్యూలు నిర్వహించారు. 110 మంది హాజరు కాగా బ్యాంకు మేనేజర్లు ప్రతాప్, అబ్దుల్‌ఖాదర్‌లు, ఎంపీడీఓలు లబ్ధిదారుల సర్టిఫికె ట్లను పరిశీలించారు. వారు మా ట్లాడుతూ అర్హులైన వారికే రుణాలు అందిం చనున్నట్లు తెలిపారు.

ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతుల పాట్లు

పెనుకొండ : ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతులు ఎగబడటంతో మార్కెట్‌యార్డ్‌లో రద్దీగా మారింది. ప్రతిరోజు గ్రామాల నుంచి రైతులు పెనుకొండకు తరలివచ్చి విత్తనాల కోసం బారులు తీరుతు న్నారు. రద్దీ ఎక్కువ కావడంతో క్యూలైన్లలో తొక్కిస లాట చోటుచేసుకుంటోంది. మహిళా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం గోని పేట, అడదాకులపల్లి, పెనుకొండ మండలానికి 30క్విం టాళ్ల ఉలవలు, 186మంది రైతులకు 37క్విం టాళ్ల అలసందలు పంపిణీ చేసినట్లు ఏఓ సోమశేఖర్ తెలిపారు.

చంద్రన్న బీమా అందజేత


ఆర్థిక సాయం అందజేస్తున్న జడ్పీటీసీ చిన్నప్పయ్య

రొద్దం : స్థానిక కర్రెన్న వీధికి చెందిన ముత్యాలప్ప(30) సోమవారం మద్యం సేవించి మృతిచెందాడు. మృతుని కుటుంబానికి చంద్రన్నబీమా తక్షణ సాయంగా రూ.5వేలను జడ్పీటీసీ చిన్నప్పయ్య అందజేశారు. మిగిలిన మొత్తం రూ.25వేలు ఖాతాలో జమచేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ చంద్రమౌళి, నాయకులు నర్సింహులు, సుబ్బరత్నమ్మ,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటిన వారికే రుణాలు

రొద్దం : ప్రస్తుతం కార్పొరేషన్ రుణాలు పొందుతున్న ప్రతి ఒక్కరూ మొక్కలునాటి సంరక్షించినవారికే రుణాలు మంజూరు చేయాలని బ్యాంక్ అధికారులకు ఎంపీపీ పద్మావతమ్మ సూచించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూల సందర్భంగా బ్యాంక్ అధికారులతో ఎంపీపీ మాట్లాడారు. అధికారులు ఈ విషయంపై సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే బీకే పార్థసారథితో మాట్లాడి ఈ విషయాన్ని హౌసింగ్ అధికారులతో చర్చించి ఇంటికి రెండు మొక్కలు పెంచేలా చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జయచం ద్రారెడ్డి, బ్యాంక్ అధికారులు రమేష్‌నాయక్, భాస్కర్, రమేష్, జెడ్పీటీసీ చిన్నప్పయ్య, నాయకులు అక్కులప్ప, మాధవనాయుడు, ఎస్. నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్‌లేని 15వాహనాల స్వాధీనం


పోలీసులు సీజ్‌చేసిన వాహనాలు

గోరంట్ల రూరల్ : మండల వ్యాప్తంగా పోలీసులు మంగళవారం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటుచేసి 15ద్విచక్రవాహనాలను సీజ్‌చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌లేకుండా ద్విచక్రవాహనాలు నడుపుతున్న వారిని పట్టుకుని కేసులు నమోదుచేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. వాహనాన్ని స్వాధీన పరుచుకోవడంతోపాటు కఠిన శిక్ష, భారీ జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

తాగునీటి కోసం మహిళల ధర్నా


ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నాచేస్తున్న మహిళలు

పెనుకొండ : రెండు నెలలుగా తన వీధిలో తాగడానికి నీళ్లు రాక అలమటిస్తున్నామని, గొంతు తడుపుకోవడానికి గుక్కెడు నీళ్లిచ్చి ఆదుకోవాలని కోరుతూ చెరువు రోడ్డు ప్రాంతానికి చెందిన మహిళలు ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. మంగళవారం చెరువు రోడ్డులో కాపురం ఉంటున్న కృష్ణవేణి, అజ్మత్, హనీఫ్‌బాషా, ఫకృద్దీన్, 50 మంది మహిళలు ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. వెంటనే సమస్య పరిష్కరించాలన్నారు. అనంతరం ఏఓ గోపాలక్రిష్ణకు వినతిపత్రం అందించారు.

మాతృభాషతోనే మానసిక వికాసం

పెనుకొండ : దేశభాషలందు తెలుగులెస్సా అన్నారు ఆంధ్ర భోజుడు శ్రీకృష్ణదేవరాయలు. మాతృభాషతో మానసిక వికాసం కలుగు తుందని ఎస్ఐ జనార్దన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం వేణుగోపాలాచార్ ఆధ్వర్యంలో తెలుగుభాషా పరిరక్షణ, జాతీయ క్రీడల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఐ జనార్దన్, టీడీపీ నాయకురాలు సవితమ్మ, ప్రిన్సిపాల్ గురుమూర్తి మాట్లాడుతూ తెలుగుభాషా ఔన్నత్యం గురించి విద్యార్థులకు వివరించారు. ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం బదిలీపై వెళ్లిన పీడీ రమేష్ బాబును సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామాంజినేయులు, నారాయణస్వామి, సుబ్రమణ్యం, చాంద్‌బాషా, నాగేంద్ర, నసీరా, గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : కోగిర ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా, క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశానికి హెచ్ ఎం శివరాం అధ్యక్షత వహించారు. ఉపాధ్యా యుడు మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని వివరించారు. విదేశీయులు సైతం తెలుగుభాషను ఇటాలియన్‌ఆఫ్‌ది ఈస్ట్ అని కొనియాడా రన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, నారా యణ స్వామి, ఆదినారాయణ, మాధవిలత, శ్రీనివాసరావు, ఆంజనేయులు, రమేష్ బాబు, చాంద్‌పీరా, పోతులయ్య, ప్రకాశ్, జయసాగర్‌రెడ్డి, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాష దినోత్సవం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

గోరంట్ల రూరల్: వినాయక చవితి సందర్భంగా ఏర్పాటైన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే కార్యక్రమం మంగళవారం ముగిసింది. గోరంట్లలోని చౌడేశ్వరీ ఆలయం, ఎండాల బండ వీధిలోని డిష్ వినా యకుడు రాజీవ్ కాలనీ, గంగంపల్లి రోడ్డు, కదిరి రోడ్డు, ప్రాంతాల్లో ఏర్పాటైన వినాయకులను నిమజ్జనం చేశారు. చౌడేశ్వరీవినాయక సేవా సమితివారు వినాయక నిమజ్జన వేడుకలను పెద్దఎత్తున నిర్వహించారు. యువకులు విన్నూత్న రీతిలో కాశాయ వస్త్రాలు ధరించి రెయిన్‌డ్యాన్స్ చేస్తూ పాటలతో అలరించారు. సేవాసమితి లడ్డు వేలం నిర్వహించగా గ్యాస్ నిర్వాహకుడు బాలు రూ.30వేలకు దక్కించుకు న్నాడు. మండల వ్యాప్తంగా 55విగ్రహాలను ఏర్పాటు చేయగా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. ఎస్ఐ వెంకటేశ్వర్లు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

పెనుకొండ : వినాయక పండగ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని ఐదవ రోజైన మంగళవారం ఘనంగా నిమజ్జనం చేశారు. అర్చకులు శేషగిరిస్వామి ఆధ్వర్యంలో విగ్రహానికి పూజలు నిర్వహించి ట్రాక్టర్లో అలంకరించి తప్పుట్లు, డ్రమ్ములు, మేళతాళాలతో బాణసంచా పేల్చుతూ ఊరేగింపుగా బోగసముద్రం చెరువులో పండితుల మంత్రోచ్చారణల మధ్య నిమజ్జనం చేశారు. అనంతరం ప్రజలకు ప్రసాద వినియోగం గావించారు.


గోరంట్లలో నిమజ్జనానికి తరలి వెలుతున్న వినాయకుడు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

సోమందేపల్లి : మండల కేంద్రమైన సో మందే పల్లిలోని దళిత వాడ ప్రాథమిక పాఠశాలోని విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ ప్రసాద్ హాజరయ్యారు. విద్యార్థులకు అట్టలు, పెన్ను లు అందజేశారు. పాఠశాల ప్రధానో పాధ్యా యుడు నబి, ఎంపీటీసీ కిష్టప్పలు పాల్గొన్నారు.

రైతు సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు

పెనుకొండ : రైతు సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లప్ప పేర్కొన్నారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రైతుల సమ స్యలు పరిష్కారంకోసం జీపు జాతా మం గళవారం పెనుకొండకు చేరుకుంది. నిర్వహించిన సమా వేశంలో హరీ, రమేష్, పెద్దన్న, సతీ ష్, మహేష్, తి ప్పన్న, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలను రద్దు చేయాలి

పెనుకొండ టౌన్ : పెనుకొండ పట్టణం అర్బన్ కాలనీలో కేటాయించిన ఎన్టీఆర్ గృహనిర్మాణాలను రద్దు చేయాలని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో దుద్దేబండ సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీలు రామ్మోహన్‌రెడ్డి, ఫారూక్ అహ్మద్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

ఇంకుడు గుంతలు తప్పనిసరి


సమావేశంలో మాట్లాడుతున్న ఏడీ సత్యనారాయణ

పెనుకొండ : పండ్లతోటల పెంచే రైతులు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఉద్యానవనశాఖ ఏ డీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక ఏడీ కార్యాలయంలో పండ్లతోటలు పెంచే రైతులకు ఇంకుడు గుంతల నిర్మాణాలపై పవర్ పాయింట్ ప్రజెంటే షన్ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం 50శాతం సబ్సిడీ అందిస్తుంద న్నారు. 20/20/3 కొలతలతో నిర్మించుకునే గుంతలకు రూ.1.50లక్షలు ఖర్చు అవు తుందని అందులో రూ.75వేలు సబ్సిడీకింద అందజేయడం జరుగుతుంద న్నారు. సమావేశంలో హెచ్ఓ ధరణి, గో రంట్ల, పుట్టపర్తి, నల్లచెరువు, బుక్కప ట్నం, అమడగూరు మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం

సోమందేపల్లి : స్థానిక ఉన్నత పాఠశాలలో మంగళ వారం జాతీయ క్రీడా దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషగిరి రావు ఆధ్వ ర్యంలో విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. అనంతరం పరుగు పందెం, కబడ్డీ, కోకో, క్రీడ లు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మంలో పీడీ వన్నూర్ప, పీఈటీ శివకృష్ణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జాతీయ క్రీడాదినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

సీపీఎం జీపు జాతా

రొద్దం : మూడున్నర్ర తెలుగుదేశం పాలనలో అమలుకాని హామీ లపై జీపు జాతా నిర్వహిస్తున్నట్లు మండల సీపీఎం పార్టీ నాయకులు ముత్యాలప్ప పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జీపుజాతా కార్యక్రమంలో భాగంగా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రుణమాఫీ ఏకకాలంలో చేయాలని తదితర అంశాలపై ఈనెల 30న తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పెద్దన్న, డివిజన్ నాయకులు హరిగంగాధర్, రమేష్, స్థానిక నాయకులు ఫకృద్దీన్, నూరుల్లా, ప్రకాశ్, బూతప్ప తదితరులు పాల్గొన్నారు.

రుణాల కోసం ఇంటర్వ్యూలు

రొద్దం : మండలపరిషత్ కార్యాలయంలో కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వ హించినట్లు ఎంపీడీఓ జయచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని ఐదు బ్యాంక్‌లకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రొద్దం కెనరా బ్యాంక్ బీసీ 296మంది దరఖాస్తు చేసుకోగా 138మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థుల దరఖాస్తులు, ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి ఇంటర్వ్యూలు చేశా రు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్‌లు భాస్కర్, రమేష్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పెనుకొండ మండలానికి మంజూరైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూలు ప్రశాంతంగా ముగిసాయి. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శివశంకరప్ప, ఎస్‌బిఐ మేనేజర్ వెంకటేశులు, గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, ఆంధ్రబ్యాంక్, శెట్టిపల్లి ఎస్‌బిఐ మేనేజర్లు, జెడ్పీటీసీ నారాయణస్వామి, కమిటీ సభ్యులు కన్నాస్వామి, అంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంట ర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 220 యూనిట్లకు 2వేల మంది దరఖాస్తులు చేసుకోగా 1800 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

గోరంట్ల రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళ వారం జరిగిన రుణమేళా ఇంటర్వ్యూలకు 365 మంది అభ్యర్థులు హాజ రయ్యారు. గో రంట్ల మండలంలో వివిధ కార్పొరేషన్‌ల ద్వారా 2017-18 సంవత్సరానికిగాను ఆన్‌లైన్‌ద్వారా 1838మంది రుణాలకోసం దరఖాస్తు చే సుకున్నారు. మొత్తం 233యూనిట్లకు గాను 365మంది పోటీపడ్డారు. ఎంపీడీఓ ఆజాద్, ఎస్‌బిఐ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీజీపీ మేనేజర్ రమేష్, బ్యాంక్‌ల అధికారులు ఇంటర్వ్యూలు నిర్వ హించారు. మండల కన్వీనర్ సోమశేఖర్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

పెనుకొండ రూరల్ : మండల పరిధిలోని హరిపురం సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఐచర్ వాహనం ఢీకొని డ్రైవర్ శేఖర్ తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెంగళూరు నుంచి అనంతపురం వైపు ముందు వెళ్తున్న సిమెంట్ లారీని వెనుక ఐచర్ వాహనం ఢీకొంది. ప్రమాదంలో ఐచర్ డ్రైవర్ శేఖర్‌కు గాయాలయ్యాయి. హైవే అంబు లెన్స్‌లో పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

20 రోజులుగా తాగునీరు వృథా..

పుట్టపర్తిరూరల్: తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భజలాలు అడుగంటిపోయి ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ నగరపం చాయతీ పరిధిలోని పెద్దకమ్మవారిపల్లి బండవీధిలో దాదాపు 20 రోజులుగా జలపాతాన్ని ఆలపిస్తూ రాత్రింబవళ్లు నీరు వృథా అవుతున్నా నగరపంచాయతీ అధికారగణం దానిని చూసిన పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అక్కడ మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని కాలనీవాసులు కోరుతు న్నారు.

పేదలకు న్యాయం చేయండి : బీజేపీ


విలేకరులతో మాట్లాడుతున్న బీజేపీనాయకులు

పుట్టపర్తి: ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన పథకం, ఎన్టీఆర్ పక్కాగృహ కల్పన పథకంలో అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చూడాలని బీ జేపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో నాయ కులు జ్యోతి ప్రసాద్, కొండమరాజు, బాలగంగాధర్, నారాయణ, షోకే రామాంజినేయులు, రమేశ్, నారాయణ స్వామి విలేకరులతో మాట్లాడారు. అందరికీ ఇళ్లు పథకం కింద 1243 మంది లబ్ధిదారులను అధికారులు ఎంపిక చేశారన్నారు. అయితే ఇందులో ఎక్కువ మంది అనర్హులు ఉన్నారన్నారు. ఇంటింటికీ వెళ్లి అర్హులను గుర్తించి వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

పారిశుధ్యం మెరుగుకు చర్యలు అవసరం

కొత్తచెరువు:ప్రస్తుత వర్షాకాలంలో పారిశుధ్యాన్ని మెరుగు పరచడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వైద్యాధి కారి డాక్టర్ అజయ్‌కు మార్ రెడ్డి కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వాణీశ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం మంగళవారం జరిగింది. వైద్యాధికారి మాట్లాడు తూ లార్వాలను నివారించడానికి పారిశుధ్య చర్యలు తప్పనిసరి అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే ప్రత్యామ్నాయ పంటల విత్తనాల ను వంద శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తున్నా ఏఓ సతీశ్‌బాబు తెలిపారు. వివిధశాఖల అధికారులు నివేదికలు వినిపించారు. కార్య క్రమంలో ఎంపీడీఓ రఘు నాథ గుప్తా, తహసీల్దార్ వసంతకుమార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా సామగ్రి విరాళం


పాఠశాలకు ఆటవస్తువులు అందిస్తున్న సాయిభక్తులు

పుట్టపర్తిరూరల్: నగరపంచాయతీ పరిధిలోని కమ్మవారిపల్లి ప్రాథమిక పాఠశాల, తారకరామానగర్‌లోని ప్రాథమికపాఠశాల, అంగన్‌వాడి సెంటర్లకు ఆటవ స్తువులు, పలకలను సాయిభక్తులు విరాళంగా ఇచ్చారు. మంగళవారం సత్యసాయి జనరల్ ఆస్పత్రి వైద్యుడు మహేశ్, ఆయన కుమారుడు లెఫ్టినెంట్ కల్నల్ మనులు సుమారు రూ.20 వేల విలువైన క్రికెట్ కిట్‌లు, షటిల్ బ్యాట్లు, కార్క్‌లు, చిన్నారులకు పలకలు, పంపిణీ చేశారు. చిన్నా రులకు ఆటల్లో తర్ఫీదు ఇవ్వాలని ఉపాధ్యా యులను కోరారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ సమన్వ యకర్త డాక్టర్ రాజా, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్ పాల్గొన్నారు.

నిమజ్జనం నిర్విఘ్నంగా సాగాలి

అనంతపురం కార్పొరేషన్ : వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్విఘ్నంగా సాగేలా చూడాలని కమీషనర్ మూర్తి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన శింగనమల చెరువు ప్రాంతంతో పాటు నగరంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. నిమజ్జనంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

తెలుగుభాష ఖ్యాతిని మరువద్దు

పాఠశాల, డిగ్రీ కళాశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవం



పుట్టపర్తి జరిగిన తెలుగుభాషా దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు. బుక్కపట్నంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్

పుట్టపర్తి: దేశభాషల్లో తెలుగుభా షకు ప్రత్యేక ఉందని, మాతృభాష అయిన తెలుగును మరవకుండా ప్రే మించి ఆచరించాలని పలువురు వక్త లు పేర్కొన్నారు. మంగళవారం య నమలపల్లి ఉన్నతపాఠశాలలో గిడు గు రామ్మూర్తి జయంతిని జరిపారు. ఐక్య రాజ్య సమితి నివేదిక ప్రకారం 2025 నాటికి తెలుగుభాష అంతరిం చబోతోందని, ఇది తెలుగుభాష కు తీవ్ర నష్టమ న్నారు. తెలుగుభాషకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల న్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు నెట్టికంఠయ్య, తెలుగుపండితులు హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీరాములు, షబానా, నాగా నందం, ఉపాధ్యాయులు ప్రసాద్,మల్లికార్జున,గంగప్ప, నాగభూ షణ పాల్గొన్నారు.

బుక్కపట్నంలో: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళ వారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యాపకులు మాట్లాడుతూమాతృభాష అయిన తెలుగు ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరు తెలుగు భాషను అభివృద్ధి పరచడానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు రామన్న, ఓబిలేశు, జనార్ధన్‌నా యుడు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు: తెలుగుభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాల, డీఈడీ క ళాశాల విద్యార్థులు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.


ఓబుళదేవరచెరువులో విద్యార్థుల ర్యాలీ

ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో కరస్పాండెంట్ మస్తాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తెలుగుభాషాభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరమణ, చంద్రమోహన్, సాదిక్, శ్రీనివాసులు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తిరూరల్: తెలుగుభాషాభివృద్ధికి విశేష కృషి చేసిన గిడుగు రామ్మూర్తి జయంతిని పురష్కరించుకుని మండలంలోని పెడబల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు మాతృభాషా దినోత్సవం జరుపుకున్నారు.పెడబల్లి జడ్పీపాఠశాల హెచ్ ఎం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తెలుగుభాషకు ఎంతో గొప్ప దన్నారు. రామ్మూర్తి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రికార్డుల నవీకరణకు చురుగ్గా ఏర్పాట్లు

ఓబులదేవరచెరువు: త్వరలో పర్యటించనున్న కేంద్రబృందానికి సమ ర్పించేందుకు ఉపాధి పనులకు సంబంధించి పనుల రికార్డుల నవీకర ణలో అధికారులు బిజీగా ఉన్నారు. మండలంలో జరిగిన ఉపాధి పనుల తీరు పరిశీలనకు త్వరలో కేంద్రబృందం రానున్న నేప థ్యంలో అధికారు లు అప్రమత్తమయ్యారు. అందుకు సంబంధించి 2014-15, 2015-16, 2016-17 వరకు ఉపాధి పనులకు సంబంధించి నిధుల కేటా యింపు పనులు, మెటీరియల్ తదితర అంశాలను కేంద్ర బృందం తనిఖీ చేయనుంది. దీంతో ఎంపీడీఓ నాగరాజు, ఏపీఓ మంజుళ తదితరులు పర్యవేక్షణలో 13 పంచాయతీలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నారు. ఈప్రక్రియ ఈ నెలాఖరులోగా పూర్తయ్యేలా చర్యలు చేపడు తున్నారు. ఇప్పటికే 50 శాతం క్షేత్రసహాయకుల వారిగా రికార్డులు పరిశీలించారు.మిగతా 50 శాతం పరిశీలించి సిద్దంచేసేందుకు ఏర్పాట్లు చురుగ్గాచేస్తున్నారు.

బలవంతపు భూసేకరణ వద్దు


విలేకరులతో మాట్లాడుతున్న పాళ్యం నారాయణస్వామి

పుట్టపర్తి: ప్రభుత్వ అవసరాలకు భూసేకరణలో బలవంతపు చర్యలు కాకుండా, భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహా రం అందించే భూసేకరణ చేపట్టాలని సీపీఐ జిల్లా సహాయక కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సాయి ఆరామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరిశ్ర మలు, హంద్రీనీవా కాలువ కోసం భూసేకరణలో రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మూడేళ్లుగా కాలువ పనులు జరుగుతున్నా ఇంకా పూర్తి కాలేదని, త్వరగా పూర్తీ చేసి సాగు, తాగునీరు అందించాలన్నారు. మున్సిపాలిటీ ల లో ఉపాధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు, ప్రజల కష్టాలు తెలుసుకుని వెంటనే సహా యక చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఆంజనేయులు, షెక్షావలి, చాంద్‌బాషా, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోసం పోస్టర్ల విడుదల

ఓబుళదేవరచెరువు: సీపీఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న విజయవాడలో జరుగు మిలియన్‌మార్చ్ సభను జయప్రదంచే యాలని కోరుతూ మంగళవారం స్థానిక ఎంఆర్సీ కార్యాలయం వద్ద పోస్టర్లను ఎంఈఓ లలిత విడుదల చేశారు. ఈసందర్భంగా ఏపీసీపీఎస్ఈఏ నాయకులు షబ్బీర్, రామ్‌కుమార్ మద్దతు తెలపగా ఏపీటీఎఫ్(హెచ్) నాయకులు గౌసులాజం, సుధాకర్, గోవిందు, నరేష్, రామకృష్ణ తదితరులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా 2004 సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన ఉద్యో గులకు నూతన పెన్షన్ విదానాన్ని అమలు పరచారు. వాటిని రద్దుపరుస్తూ పాత పెన్షన్ విదానాన్ని కొనసాగించాలని కోరుతూ తలపెట్టిన మిలియన్‌మార్చ్‌ను జయప్రమాదం చేయాలని కోరారు. బుధవారం అంబేద్కర్ కూడలిలో శాంతిర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

విత్తనాల కోసం ఇక్కట్లు

ఓబుళదేవరచెరువు : ప్రత్యామ్నాయ విత్తనాల కోసం మహిళా రైతులు ఇక్కట్లు పడ్డారు. మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాయలంలో సర్వర్ మొరాయిం చడంతో మహిళా రైతులు గంటల తరబడి నిలబడిల్సి వచ్చింది. విత్తనాల పంపిణీ మొదలవడంతో తోపులాట జరిగి సైడ్‌వాల్ ధ్వం సం అయిం ది. అయితే విత్తన పంపిణీ జరిగింది .


ప్రత్యామ్నాయ విత్తనాల కోసం ఎగబడుతున్న మహిళా రైతులు

రేపు సీఐటీయూ ధర్నా

కొత్తచెరువు: రైతుసమస్యల పరిష్కారం కోసం 31వ తేదీన తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు సీఐటీయూ నా యకులు లక్ష్మీనారాయణ, గౌస్‌లాజం, వీరనారప్ప తదితరులు తెలి పారు. మంగళవారం ఆటోజాతా నిర్వహించారు. ఈసందర్భంగా నా యకులు మాట్లాడుతూ వరుస కరువుతో నష్టపోతున్న రైతులకు భృతి రూ.5 వేలు చెల్లించాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు జయరాం, వెంకటేశు, చిన్నయ్య తది తరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు

బుక్కపట్నం:సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా మంగళవారం జానకంపల్లి గ్రామంలో డాక్టర్ సునిల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. నలుగురిని మెరుగైన వైద్యం కోసం అనం తపురం ప్రభుత్వ ఆస్పత్రికి రెఫర్ చేసి నట్టు డాక్టర్ తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : ఎం కొత్తపల్లిలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 10 మందిని జ్వర పీడితులుగా గుర్తించారు. ఎంపీహెచ్ఈఓ దేవ్లానాయక్, లాలే నాయక్, రసూల్, మలేరియా సిబ్బందిశశిధర్, లోకేశ్వ ర్‌రెడ్డి, ఏఎన్ఎం నాగవేణి పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

సీపీఎం జీపు జాతా

పుట్టపర్తి: రైతులకు అందాల్సిన ఇన్‌పుట్, పంటనష్ట పరిహారం, బీమా ను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ డిమాండ్ చేశారు. రైతులు, ప్రజాసమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం జీపుజాతా నిర్వహించారు. ఈ నెల 31న అన్ని మండల కేంద్రాల్లో రైతు, ప్రజాసమ స్యలపై ధర్నా నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు లక్ష్మీనారాయణ, గౌస్‌లాజం పాల్గొన్నారు.

బుక్కపట్నంలో: స్థానిక తేరుకూడలి వద్ద సీపీఎం ఆధ్వర్యంలో మం గళవారం జీపు జాతా నిర్వహించారు. సీపీఎం జిల్లా నాయకులు రామకృష్ణ, లక్ష్మీనారాయణలు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం కరువు నివార ణ చర్యలను చేపట్టడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గౌస్‌లాజం, అంజి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నిమజ్జనోత్సవం

బుక్కపట్నం: మండల కేంద్రంలో మంగళవారంతో వినాయక విగ్రహాల నిమ జ్జనం ముగిసింది. స్థానిక ఎస్సీ కాలనీల్లోని వినాయక ప్రతిమలకు ఐదురోజుల పాటు ప్రత్యేక పూజలు చేసి మంగళవారం సా యంత్రం ప్రత్యేక అలంకరణలతో మేళతా ళాల మధ్య చెరువులో నిమజ్జనం చేశారు.


117 మంది రైతులకు విత్తన పంపిణీ

బొమ్మనహాళ్ : మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం 117 మంది రైతులకు విత్తన పంపిణీ నిర్వహించినట్లు ఏఓ అహమ్మద్ బాషా తెలిపారు. 72మందికి 14.4క్వింటాళ్ల ఉలవలు, 30 మందికి 2.4క్వింటాళ్ల పెసలు, 15మంది రైతులకు 3.75 క్వింటాళ్ల అలసందలు పంపిణీ చేసినట్లు ఏఓ తెలిపారు. బుధవారం ఏలంజి, ఉంతకల్లు గ్రామాలకు విత్తన పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటనారాయణ, ఎంపీఈఓలు ఇలియాజ్, అనిల్, అవినాష్, ధనుశ్రీ, నాగరత్న, రైతులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ localguide

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు బుధవారం అనంతపురంలో ఉంటారు.



రాయదుర్గం : **మధు :** వివేకం
కేబీ ప్యాలెస్ : జయ జానకి నాయక
ఎస్‌వీ సినిమాక్స్ : లై
కణేకల్లు – **శ్రీ చిక్కణ్ణేశ్వర :** ఫిదా
ఉద్దేహాళ్ : **తాజ్ :** జయ జానకి నాయక

విద్యుత్ సమస్యలపై సభ్యుల ధ్వజం



సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

బొమ్మనహాళ్ : గ్రామాల్లో విద్యుత్ తీగలు కిందగా వేలాడుతూ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని సభ్యులు ధ్వజమెత్తారు. మంగళవారం బొమ్మనహాళ్ ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. బండూరు, గోవిందవాడ, ఏలంజి ఎంపీటీసీలు, ఉప్పరహాళ్, ఉద్దేహాళ్, బొమ్మనహాళ్ల సర్పంచ్‌లు భారతి, వేమన్న, పార్వతి, నాగరాజు, మారుతి, శ్రీమతిలు సమావేశంలో వివిధ సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. ప్రధానంగా విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని, విద్యుత్ సరఫరా సమయాలు తెలపకుండా నిరంతరం కోతలు విధిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం నిర్మించుకున్న ఇళ్లను పూర్తిచేసుకుని వచ్చేనెల గృహప్రవేశం కార్యక్రమంలోగా లబ్ధిదారులందరూ కొత్త ఇళ్లలోకి చేరుకోవాలని, ఇంకా 425ఇళ్లు మంజూరైనట్లు హౌసింగ్ ఏఈ వెంకటేశులు తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ కొండయ్య, తహసీల్దార్ శివయ్య, సీడీపీఓ పార్వతి, ఏపీఎం రియాజ్‌బేగ్, ఎంపీడీఓ గంగన్న, వీఓ సుమన్, ఎంపీపీ పార్వతి, మాజీ జడ్పీటీసీ మల్లికార్జున, కె. రామదాసు, ఎంఈఓ భీమప్ప, ఏఈలు సుధాకర్, లక్ష్మీనారాయణ, ఈసీ మునెప్ప, ఏఈఓ వెంకటరమణ, సర్పంచ్‌లు గోవిందరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యలు పట్టని సభ్యులు

మూడు నెలకు ఒకసారి మండల కేంద్రంలో నిర్వహించే సర్వసభ్య సమావేశానికి పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు డుమ్మా కొడుతున్నారు. ప్రస్తుతం జరిగిన సభకు కూడా ఉంతకల్లు, బొల్లనగుడ్డం, గోలేహాళ్, సింగేపల్లి, కొలగానహళ్లి, బండూరు, కల్లుహాళ, హరేసముద్రం, దర్గాహొన్నూరు సర్పంచ్‌లతో పాటు జడ్పీటీసీ, మండల ఉపాధ్యక్షులు, నేమకల్లు, కురవల్లి, గోవిందవాడ, లింగనహాళ్, గోనేహాళ్, దర్గాహొన్నూరు-1, 2 ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు.

1న ప్యానల్ కమిటీ సమావేశం

రాయదుర్గంటౌన్ : అనంతపురంలోని మున్సిపల్ రీజనల్ ఆర్డీ కార్యాలయంలో సెప్టెంబర్1 నిర్వహిస్తున్న ప్యానల్ కమిటీ సమావేశానికి హాజరుకానున్నట్లు మున్సిపల్ ఛైర్మెన్ ఎం జ్యోతి తెలిపారు. పురపాలక సంఘం కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బీ. శైలజాను సినీయర్ అకౌంటెంట్‌గా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేసే అంశంపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. జూనియర్ అకౌంటెంట్ శైలజ సైతం తన సర్వీస్ రిజిష్టర్‌తో పాటు రికార్డు షీట్‌తో 11.30 గంటలకు మున్సిపల్ ఆర్డీ కార్యాలయంలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుందన్నారు.




రాయదుర్గం పట్టణంలో గణనాథులను ఊరేగిస్తున్న భక్తులు



ఉంతకల్లులో విగ్రహాల ఊరేగింపు

ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

రాయదుర్గంటౌన్ : పట్టణంలో మంగళవారం వినాయక చవితి వేడుకలు ముగిశాయి. వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ఐదవ రోజు అత్యంత భక్తిశ్రద్ధల నడుమ భక్తులు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ప్రధాన రహదారుల్లో మేళతాళాల నడుమ, డప్పులు వాయిస్తూ ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ, టపాసులు పేల్చుతూ, నృత్యాలు చేస్తూ వినాయక విగ్రహాలను ఊరేగించారు. వినాయక విగ్రహాలతో పాటు యువకులు ప్రదర్శించిన విచి త్ర వేషాధారణలు ప్రజలను ఆకట్టుకున్నాయి. యువకులు గణపతిబప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకెళ్లారు. హెచ్చెల్సీ తాగునీటి పథకం ఫిల్టరేషన్ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన నీటి గుంతలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. మరి కొందరు పట్టణంలోని వివిధ తోటల్లో వినాయకు న్ని నిమజ్జనం చశారు. వినాయక సర్కిల్‌లోని లడ్డూను వ్యాపారి జీ.వి. శ్రీనివాసులు రూ.23100 వేలం పాటలో సొంతం చేసుకున్నారు. వినాయక సర్కిల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, కార్యదర్శి కొండాపురం శ్రీనివాసులు ఆధ్వర్యములో వేలం పాట నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్‌ఐ మహానంది ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బొమ్మనహాళ్‌లో.. ఉంతకల్లులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని మంగళవారం ఘనంగా నిమజ్జనం చేశారు. స్థానిక గౌరిదేవి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ఐదు రోజుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఉంతకల్లు యూత్ సభ్యులు, గణేష్ మిత్రమండలి సభ్యులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన వాహనంలో వినాయక విగ్రహాన్ని ఉంచి గ్రామ వీధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, తాషా డ్రమ్‌లతోను యువకులు నృత్య కేరింతలతో బాణాసంచాను పేలుస్తూ, రంగోలి ఆడుతూ నిమజ్జనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు స్వామి వారికి టెంకాయలు, తీపి పదార్థాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్థానిక ఊరువంకలో నిమజ్జనం గావించారు. ఎస్‌ఐ శ్రీరామ్ శ్రీనివాస్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కణేకల్లులో.. మండలంలో మంగళవారం గణేష నిమజ్జనం ఘనంగా జరిగింది. ప్రధానంగా పట్టణంలో పలు వీధుల్లో కొలువుదీరిన గణనాథులను భక్తులు భారీ ఊరేగింపుల మధ్య నిమజ్జనం గావించారు. పట్టణంలోని చిక్కణ్ణేశ్వరస్వామి దేవాలయం, ఉరవకొండ రోడ్డు, కాణిపాకం, సిద్దప్పగుడి, దిగువగేరి, రామనగర్ తదితర ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను వేలాది మంది భక్తులు ఊరేగించారు. భక్తులు డప్పులు వాయిస్తూ.. నృత్యాలు చేస్తూ గణనాథులను ఆనందోత్సవాల మధ్య సాగనంపారు. వేదావతి హగరివద్ద ఉన్న వర్షపు నీటిలో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేశారు.

మాతృభాషను గౌరవించాలి

రాయదుర్గం రూరల్ : మాతృభాషను ప్రతి ఒక్క విద్యార్థీ గౌరవించాలని కేటీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీ కళావతి పేర్కొన్నారు. మంగళవారం ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో పిడుగు రామ్మూర్తి పండితుల జయంతిని, క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళావతి మాట్లాడుతూ.. ఇతర భాషలపై మక్కువ చూపకుండా మాతృభాషను కాపాడుకోవడం ఎంతైనా అవసరమ న్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని ప్రతిఒక్క విద్యార్థి గుర్తించాలన్నారు. మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బసవప్రసాద్ ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవం, క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలుర ఉన్నత పాఠశాలలో...
మన తెలుగుభాష గొప్పదని, మన భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కవులు చిలకూరి దీవెన, రామకృష్ణ, కాలువ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్‌బాబు ఆధ్వర్యంలో 'తెలుగుభాష దినోత్సవం, క్రీడా దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు విచ్చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగుభాషా ప్రావిణ్యంపై వ్యాసరచన, వృక్రత్వ పోటీలను నిర్వహిం చి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు హేమాద్రయ్య, నాగరా జు, విద్యార్థులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో... తెలుగు భాషా సంస్కృతిని మరవరాదని ప్రాధానోపాధ్యాయులు ఈశ్వర గౌడ్ చెప్పారు. మంగళవారం ఉద్దేహాళ్ ప్రాధాన పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా తెలుగు భాష కోవిదులు గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు శారు. తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ రచనా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితులు సుధాకర్ ప్రశాంతి, ఉమామహేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిండ్రులు పాల్గొన్నారు.




రాయదుర్గంలో బహుమతుల ప్రదానం, ఉద్దేహాళ్‌లో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



ఉపసర్పంచ్ పదవికి రాజీనామా

బొమ్మనహాళ్ : గోవిందవాడ పంచాయతీ ఉపసర్పంచ్ పదవికి జూల వన్నమ్మ రాజీనామా చేశారు. ఈ మేరకు మంగళవారం బొమ్మనహాళ్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గంగన్నకు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. 2014 పంచాయతీ ఎన్నికల్లో జూల వన్నమ్మ 12వ వార్డు సభ్యులుగా ఎన్నిక కాగా, పంచాయతీ సభ్యుల తీర్మానంతో ఉప సర్పంచ్‌గా ఎన్నికైంది. ప్రస్తుతం జూల వన్నమ్మ ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఉపసర్పంచ్ విధులు నిర్వర్తించలేని కారణంగా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ రాజీనామా పత్రాన్ని డీపీఓకు సమర్పించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ కొండన్న, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

← రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న ఉప సర్పంచ్ వన్నమ్మ

నంద్యాల విజయం పార్టీకి మరింత బలం : టీడీపీ

ఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతో పార్టీకి మరింత బలం చేకూరిందని మంగళవారం మండల టీడీపీ కన్వీనర్ నూరి పేర్కొన్నారు. టీడీపీ చేసిన అభివృద్ధి, భూమా కుటుంబం ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలతోనే నంద్యాల ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందడం నంద్యాల చరిత్రలోనే మొదటిసారని తెలిపారు. అభివృద్ధికి ప్రజలు ఎప్పుడూ అండగా ఉంటారని వైసీపీ నాయకులు తెలుసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా టీడీపీనే గెలుస్తుందన్నారు. మంత్రి పరిటాల సునీత ప్రత్యేక చొరవతో అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

రాప్తాడు: రేషన్ షాపుల్లో ప్రతి నెలా అందించే నిత్యావసర వస్తువులు సక్రమంగా పంపిణీ చేయాలని డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వరమ్మ తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ షాపు డీలర్లతో సమావేశం నిర్వహించారు. తూకాల్లో మోసాలకు పాల్పడకుండా బియ్యం పంపిణీ చేయాలన్నారు. ప్రతి నెలా సకాలంలో డీడీలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ శారద, డీలర్లు కిష్ట, శంకర్, ధనుంజయ, మల్లి తదితరులు పాల్గొన్నారు.

నేడు సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ హుండీ లెక్కింపు

ఆత్మకూరు: మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో బుధవారం స్వామివారి హుండీ లెక్కిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి సుధామణి తెలిపారు. మూడు నెలల హుండీని లెక్కించి ఈ మొత్తాన్ని దేవాదాయ శాఖకు జమచేస్తున్నట్లు తెలిపారు. శ్రావణ మాస పూజలు అత్యంత వైభవంగా నెలరోజుల పాటు నిర్వహించినట్లు తెలిపారు.

బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన

అనంతపురం సప్తగిరిసర్కిల్: బాల్య వివాహాల నిరోధక చట్టంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అన్వర్ హుస్సేన్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు సదస్సు జరుగుతుందన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని అన్నిశాఖల అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలని కోరారు.

కేజీబీవీ పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవం

ఆత్మకూరు: స్థానిక కేజీబీవీ పాఠశాలలో బుధవారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఓ లలిత మాట్లాడుతూ తెలుగు భాష విశిష్టతను విద్యార్థులకు వివరించారు. తెలుగులోనే అన్ని కార్యకలాపాలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెలుగు నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ సబ్ జూనియర్స్ సాఫ్ట్‌బాల్ విన్నర్‌గా వరలక్ష్మి

రామగిరి: మండలంలోని కుంటిమద్ది ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని వరలక్ష్మి నేషనల్ సబ్ జూనియర్స్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో విన్నర్‌గా నిలిచినట్టు హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, పీఈటీ నరేశ్ తెలిపారు. సుద్దకుంటపల్లికి చెందిన వరలక్ష్మి రాష్ట్రస్థాయికి ఎంపికై శిక్షణ పొందినట్టు చెప్పారు. ఈనెల 8,9,10 తేదీల్లో నెల్లూరులో జరిగిన సబ్ జూనియర్స్ పోటీల్లో పాల్గొని విన్నర్‌గా నిలిచిందన్నారు. విద్యార్థినిని ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

నేడు కమ్యూనిటీ, అంగన్‌వాడీ భవనాల ప్రారంభోత్సవం

కనగానపల్లి: మండలంలోని ముక్తాపురంలో నూతన అంగన్‌వాడీ భవనం, కమ్యూనిటీ హాల్‌ను మంత్రులు బుధవారం ప్రారంభిస్తున్నట్టు సర్పంచ్ సూర్యశేఖర్‌రెడ్డి తెలిపారు. ఇన్‌చార్జి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, గృహనిర్మాణశాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత హాజరవుతున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ ఫైలాన్ వద్ద దివంగత నేత పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తారన్నారు. మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

సీపీఎం జీపు జాతా

కనగానపల్లి: ప్రతి గ్రామంలో ప్రజా, రైతు సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. సీపీఎం జీపుజాతాలో భాగంగా మంగళవారం మండలంలోని చంద్రాచర్ల, మామిళ్లపల్లిలో వారు పర్యటించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు కదిరప్ప, లింగన్న, రామాంజినేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డీపీఓ

కనగానపల్లి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని డీపీఓ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా కనగానపల్లిలో మంగళవారం ఆయన పర్యటించారు. అపరిశుభ్ర ప్రాంతాలను గుర్తించి సిబ్బందిచే శుభ్రం చేయించారు. చెత్తాచెదారం, మట్టిదిబ్బలు జనావాసాలకు దూరంగా వేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ మమతాదేవి, కార్యదర్శి కిష్ట తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న డీపీఓ సుధాకర్ రెడ్డి

వైభవంగా గణేష్ నిమజ్జనం

రాప్తాడు: మండలంలోని ప్రసన్నాయపల్లి పంచాయతీ పరిధిలోని చిన్మయనగర్‌లో గత ఐదురోజులుగా కొలువుదీరిన వినాయక విగ్రహాలను మంగళవారం నిమజ్జనం చేశారు. సాయంత్రం విగ్రహాలను ట్రాక్టర్లలో వీధుల గుండా ఊరేగించారు. యువకులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పు వాయిద్యాల నడుమ చిందులు వేస్తూ రంగులు చల్లుకున్నారు. అనంతరం వినాయక విగ్రహాలను నిమజ్జనానికి శింగనమల చెరువుకు తరలించారు. ఎస్ఐ ధరణిబాబు బందోబస్తు నిర్వహించారు.

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం రూరల్ మండలంలోని సిండికేట్ నగర్, పాములరాయి, పాపంపేట, నారాయణపురం, తపోవనం, రాయల్‌నగర్, కక్కలపల్లి, స్టాలిన్ నగర్‌లో వినాయక నిమజ్జన వేడుకలను యువతీ యువకులు, గ్రామస్థులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ కేరింతల్లో మునిగితేలారు. విగ్రహాలను తరలించే వాహనాలను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. యువకులు, చిన్నారులు వేడుకల్లో సందడి చేశారు.





రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల్లో నిమజ్జనానికి ఊరేగుతున్న వినాయక విగ్రహాలు, యువకుల కోలాహలం

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : సీనియర్ జడ్జి



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి

చెన్నేకొత్తపల్లి: చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ధర్మవరం సీనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి, జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి పేర్కొన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో మంగళవారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జిలు మాట్లాడుతూ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవడం వల్ల సమస్యలు సులువుగా పరిష్కరించుకోవడానికి వీలవుతుందన్నారు. మహిళలు నేటికీ చట్టాలపై అవగాహన లేక ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, మండల పరిషత్ సూపరింటెండెంట్ మీనాకుమారి, ఆర్ఐలు హరిప్రసాద్, చంద్రశేఖర్, వీఆర్ఓ నజీర్, ధర్మవరం బార్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు మండలంలో మంత్రుల పర్యటన

రామగిరి: రాప్తాడు నియోజకవర్గంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొననున్నట్లు టీడీపీ నేతలు పేర్కొన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉమామహేశ్వరరావు, మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత బుధవారం ఉదయం అప్పర్‌పెన్నార్‌డ్యాంను పరిశీలిస్తారన్నారు. కొత్తగేరిలో వాటర్‌ప్లాంటును ప్రారంభిస్తారన్నారు. అనంతరం పరిటాల ఘాట్‌ను సందర్శించి నివాళులర్పించి అక్కడే అల్పాహారం చేస్తారన్నారు. అనంతరం ఆర్.కొత్తపల్లిలో సీసీరోడ్డు, కమ్యూనిటీ భవన ప్రారంభోత్సవం, రామగిరి, కంచికుంటలో అంగన్‌వాడీ భవనాల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారన్నారు. నసనకోట-ముత్యాలంపల్లి మధ్య వేసిన తారు రోడ్డును ప్రారంభించి, చివరగా రామగిరిలో రూ.50 లక్షలతో నిర్మించిన కార్మిక భవనాన్ని ప్రారంభించి సమావేశంలో పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలందరూ తరలిరావాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామ్మూర్తినాయుడు, మండల ఉపాధ్యక్షుడు పరంధామయాదవ్, ప్రధానకార్యదర్శి పేపర్ శీనా, అంజనేయులు, అక్కులప్ప, పీఆర్ డీఈ నారాయణస్వామి, జేఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎరా ఇంటర్నేషన్ స్కూల్లో ఘనంగా స్పోర్ట్స్ డే

అనంతపురం సప్తగిరిసర్కిల్: క్రీడలతోనే ఆరోగ్యమని ఎరా ఇంటర్నేషన్ స్కూల్ చైర్మన్ అరుణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎరా ఇంటర్నేషన్ స్కూల్లో స్పోర్ట్స్ డే ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ అరుణ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై ప్రముఖ హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి క్రీడలను ప్రారంభించారు. విద్యార్థులు, విద్యార్థినీలు వివిధ క్రీడల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడలు శారీరక ధృడత్వాన్ని పెంచడంలో ఎంతో ఉపకరిస్తాయన్నారు. పాఠశాలల్లో చదువుతోపాటూ క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో రీజనల్ ఇన్‌చార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, ఆపరేషన్ హెడ్ కుశల్‌కుమార్, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

రాప్తాడు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు విద్యతోపాటూ జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని సాఫ్ట్‌బాల్ స్టేట్ సెక్రటరీ వెంకటేశ్ తెలిపారు. జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కోకో, వాలీబాల్, షాట్‌పుట్, లాంగ్‌జంప్, పరుగుపందెం తదితర క్రీడాపోటీలు నిర్వహించారు.

రామగిరి: మండలంలోని పేరూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజారెడ్డి, ఎస్ఐ శేఖర్, పీడీ వెంకటేశు, ఉపాధ్యాయులు భాస్కర్, నాగరత్న పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

చెన్నేకొత్తపల్లి: తీవ్ర వర్షాభావంతో రైతులు అల్లాడుతున్నారని, వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం, రైతుసంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఇన్‌పుట్ సబ్సిడీ అందని రైతులకు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్ నాగరాజుకు అందించారు. కార్యక్రమంలో నాయకులు లింగన్న, రామకృష్ణ, తిమ్మారెడ్డి, ఆదినారాయణ, నాగిరెడ్డి పాల్గొన్నారు.

రైతులు, కూలీల సమస్యలు పరిష్కరించాలి

రాప్తాడు: రైతులు, కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. కరువు నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ సీపీఎం నాయకులు మంగళవారం స్థానిక బస్టాండ్ వద్ద జీపుజాతా చేపట్టారు. పంటనష్ట పరిహారం, బీమా సొమ్ము సకాలంలో అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రామాంజినేయులు, కదిరప్ప, రామయ్య, పోతులయ్య పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్‌కు తరలిరండి

రామగిరి: సీపీఎస్ విధానం రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించే మిలియన్ మార్చ్‌కు మండలంలోని పించన్ వర్తించని ఉద్యోగులందరూ తరలిరావాలని ఏపీ కాంట్రిబ్యూటరీ పింఛన్ ఉద్యోగుల సంఘం ధర్మవరం డివిజన్ కార్యదర్శి వెంకటశివారెడ్డి, మండలాధ్యక్షుడు గంగాధర్ కోరారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మిలియన్ మార్చ్ పోస్టర్లు విడుదల చేశారు. విజయవాడలో భారీ ర్యాలీ, బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆదినారాయణ, సీఎస్‌డీటీ నాగరాజు, ఏఎస్ఓ సుభాషిణి, వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

నేడు పరిటాల ట్రస్టు ఆధ్వర్యంలో గర్భకోశ క్యాన్సర్ నివారణ క్యాంపు

చెన్నేకొత్తపల్లి: ప్రతినెలా క్రమం తప్పకుండా ప్రసూతి కేసులను సక్రమంగా నిర్వహించాలని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ యుగంధర్ పేర్కొన్నారు. మండలంలోని నాగసముద్రం గేటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. గతనెలలో ఆస్పత్రిలో జరిగిన ప్రసూతి కేసుల గురించి ఆరా తీశారు. 24 గంటలూ సిబ్బంది ఆస్పత్రిలో ఉండాలన్నారు.కార్యక్రమంలో డాక్టర్ నారాయణస్వామినాయక్ పాల్గొన్నారు. కాగా ఈనెల 31న చెన్నేకొత్తపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో పరిటాల ట్రస్టు ఆధ్వర్యంలో గర్భకోశ క్యాన్సర్ నివారణకు క్యాంపు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ యుగంధర్ తెలిపారు. పరిటాల ట్రస్టు ఏర్పాటు చేసిన ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

అసంపూర్ణ నిర్మాణాలకు నిధుల విడుదల

కనగానపల్లి: బలహీనవర్గాల గృహనిర్మాణ పథకం కింద గతంలో మంజూరై అసంపూర్ణంగా ఉన్న గృహనిర్మాణాలకు ప్రత్యేక నిధులు మంజూరైనట్లు హౌసింగ్ ఈఈ నాగేశు బాబు పేర్కొన్నారు. మామిళ్లపల్లి, ముక్తాపురం గ్రామంలో నిలిచిపోయిన గృహాలను డీఈ మహబూబ్‌బాషాతో కలిసి మంగళవారం పరిశీలించారు.

ఈక్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలి

గార్లదిన్నె: ఖరీఫ్‌లో సాగుచేసిన పంట వివరాలు తప్పని సరిగా ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని వ్యసాయ అధికారి శ్రీనాథ్‌రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఖరీఫ్ సాగులో వర్షాధారం కింద సాగు చేసిన వేరునగ పంటను ఎంపీఈఓలతో ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. అదేవిధంగా ప్రత్యామ్నాయ విత్తనాలు సాగుచేసిన రైతులు కూడా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు.

నిమజ్జనంలో జాగ్రత్తలు తీసుకోండి : జేసీ

శింగనమల: మంగళవారం శింగనమల చెరువులో వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం జరగాలని, ఎలాంటి ఘర్షణలు జరగకూడదని పలు జాగ్రత్తలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ రమామణి తెలిపారు. మంగళవారం శింగనమల చెరువు నిమజ్జన ప్రాంతాన్ని ఆమెతో పాటు ఆర్డీఓ మలోలా, ఇరిగేషన్ డీఈలు, ట్రాన్స్‌కో ఎస్‌సీ, డీఈలు , డిఎస్పీ మల్లికార్జున వర్మ పరిశీలించారు. జేసీ రమామణి మాట్లాడుతూ.... అనంతపురం నుంచి వచ్చే వినాయక విగ్రహాలకోసం మూడు క్రైన్లు ఏర్పాటు చేశామని, నిమజ్జనం సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా వాహనాలను వన్‌వేలో పంపాలని, విద్యుత్ తీగలు తగలకుండా, అంతరాయం ఏర్పడకుండా చూడాలన్నారు. కాగా మధ్యాహ్నం ఒంటి గంట నుంచే విగ్రహాలు నిమజ్జనానికి వచ్చాయి.



శింగనమల చెరువు వద్ద జేసీ, నిమజ్జనం చేస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గార్లదిన్నె: మండల పరిధిలోని కల్లూరు గ్రామం వద్ద 44వ జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైనట్లు జమెదార్ సత్యానారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... ధర్మవరానికి చెందిన విజయకుమార్ ధర్మవరం తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి విజయకుమార్ గుత్తి నుంచి ద్విచక్ర వాహనంలో ధర్మవరానికి బయలుదేరాడు. కొప్పలకొండ గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఎగువపల్లి వద్ద పెట్రోల్ బంకులో డీజీల్ వేయించుకుని ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో విజయకుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఏఎస్‌ఐ శేషగిర్రి, జమెదార్ సత్యానారాయణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదంలో గాయపడిన విజయకుమార్‌ను చికిత్స నిమిత్తం హైవే అంబులెన్స్ వాహనంలో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

తప్పిన పెనుప్రమాదం

గార్లదిన్నె: మండల పరిదిలోని కల్లూరు గ్రామంలో మంగళవారం రాత్రి గ్యాస్‌సిలిండర్ అంటుకుని పెనుప్రమాదం తప్పింది. వివరాలు మేరకు... కల్లూరు గ్రామానికి చెందిన హోటల్ నడుపుకుంటు జీవనం సాగించేవారు. మంగళవారం రాత్రి ఇంట్లో వంటచేస్తుండగా ప్రమాదశాత్తు గ్యాస్ సిలిండర్‌కు నిప్పంటుంది. దీంతో వెంటనే సిలిండర్‌ను ఆర్పివేశారు. అదే విధంగా ప్రమాదం జరగకుండా అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. ముందస్తు జాగ్రత్తగా విద్యుత్ సరఫరాను నిలిపేశారు. అదే విధంగా అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. అయితే అప్పటికే నిప్పంటుకున్న సిలిండర్‌రు అర్పివేయడంతో చుట్టుపక్కల వారు ఊపిరి పీల్చుకున్నారు.

వినాయక నిమజ్జనానికి భారీ బందోబస్తు

బుక్కరాయసముద్రం : ఈ ఏడాది హెచ్చెల్సీ కాలువలో నీరు లేక పోవడంతో అనంతపురంలోని వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడానికి శింగనమల చెరువును ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అనంతపురం నుంచి వచ్చే వినాయక విగ్రహాల వాహనాలు ఏలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండటానికి అనంతపురం పాతవూరు నుంచి బుక్కరాయసముద్రం మీదగా ఓపెన్‌ఎయిర్‌జైలు, రెడ్డిపల్లి, రోటరీపురం, కొర్రపాడు, శింగనమల చెరువు వరుకు రోడ్డు కూడలిలో పోలీసులును అనంతపురం డీఎస్పీ మల్లిఖార్జున వర్మ ఆధ్వర్యంలో సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఎస్‌ఐ సుధాకర్ యాదవ్‌లు గట్టి బందోబస్తు నిర్వహించారు. వీటితో పాటు అనంతపురం - తాడిపత్రి ప్రధాన రహదారిపైన ఉన్న విద్యుత్ తీగలను మంగళవారం ఉదయం ట్రాన్స్‌కో అధికారులు తొలిగించారు. ప్రమాదకరమైన ప్రదేశాల్లో విద్యుత్ లైట్లును పోలీసులు ఏర్పాటు చేయడం జరిగింది. వీటితో పాటు మార్గమధ్యలో తాగునీటి సదుపాయం కల్పించడం జరిగింది.

రేపు కాపులకు రుణమేళా

బుక్కరాయసముద్రం : మండలంలోని కాపు రుణాలకు సంబంధించి ఈనెల 31న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రదీప్ తెలిపారు. దరుఖాస్తు చేసుకున్న వారు స్థానిక ఎంపీడీఓ కార్యాలయానికి హజరు కావాలన్నారు. వీటితో పాటు 5న ఎస్సీ, ఎస్టీ రాయితీ రుణమేళా, మైనార్టీలకు రుణమేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున దరుఖాస్తు చేసుకున్న వారు హజరు కావాలన్నారు.

ప్రశాంతంగా బీసీ రాయితీ రుణమేళా

బుక్కరాయసముద్రం : రాష్ట్ర ప్రభుత్వం బీసీలు అభివృద్ధి కోసం అమలు చేస్తున్న బీసీ రాయితీ రుణమేళా ఇంటర్వ్యూలు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండలానికి మంజూరైయిన 60 యూనిట్లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రామనికి ఎంపీడీఓ ప్రదీప్, బీకేఎస్ స్టేట్‌బ్యాంక్ , అనంతప్రగతి గ్రామీణ బ్యాంక్, ఏడీబీ , ఆంధ్రాబ్యాంక్, సిండికేట్ బ్యాంక్ సిబ్బంది హజరైయ్యారు. 60 యూనిట్లుకు 117 మంది హజరైనట్లు ఎంపీడీఓ తెలిపారు.

రేపు పంచాయతీ రూముల వేలం

గార్లదిన్నె: గార్లదిన్నె పంచాయతీ రూములను గురువారం వేలం వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ముత్యాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గార్లదిన్నె పంచాయతీ రూములను మూడు సంవత్సరాలు ఒక్కసారి వేలం వేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది 31న వేలం పాటు నిర్వహిస్తున్నామన్నారు. పంచాయతీ రూములను మొత్తం 10 ఉండగా అందులో ఒక రూమును ఎస్సీకి, 9 రూములను ఎవరైన వేలం పాటు పాడుకోవచ్చని అన్నారు. వేలం పాటపాడదల్చిన వారు రూ.1000 ఎంట్రీ ఫీజు చెల్లించాలని, రూ.20వేలు డిపాజిట్ చేయాలని తెలిపారు. వేలం పాటలో రూము దక్కించుకున్న వారు మూడు నెలలకు సంబంధించిన అద్దె ముందె చెల్లించాల్సి ఉందన్నారు. ఆసక్తి గలవారు మధ్యాహ్నం ఒంటి గంటలోపు ఎంట్రీ ఫీజు, రూ.20వేలు డిపాజిట్ చేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9440742066 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

పోలీసుల అదుపులో మట్కాబీటరు

యల్లనూరు : మండలంలోని కోడిముర్తి గ్రామానికి చెందిన మట్కాబీటరును యల్లనూరు ఎస్‌ఐ శ్రీనివాసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. మట్కా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారనే సమాచారం రావడంతో కోడిముర్తి గ్రామంలో ఇతన్ని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తీసుకొచ్చి విచారిస్తున్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల కోసం ఉదయం నుంచే క్యూ

శింగనమల: మండలంలో ప్రత్యామ్నాయ విత్తనాలకు భారీ డిమాండ్ ఉంది. పంపిణీ కేంద్రం వద్దకు ఉదయం 9 గంటలకే క్యూలో బారులు తీరారు. అయితే సర్వర్ మోరాయించడంతో విత్తన పంపిణీకి అంతరాయం కలిగింది. శింగనమలలో మంగళవారం స్థాని క ఏఓ కార్యాలయం వద్ద వందశాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనాలు ఉలవలు, అలసందలు, జొన్నలు ,పెసులు ఇవ్వడం జరుగుతోంది. వర్షాలు రావడంతో పంపిణీ కేంద్రం వద్ద రైతు లు భారీగా వచ్చారు. అధికారులు సాయం త్రం వరకూ అందరికి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ సత్యనారాయ ణ, ఏఈఓ శైలజ, ఎంపీఈఓలు రైతులు పాల్గొన్నారు.



శింగనమలలో ఉదయం 9 గంటలకే క్యూలో కూర్చున్న మహిళా రైతులు

గార్లదిన్నెలో... వర్షధారం కింద సాగుచేసేందుకు ప్రభుత్వం రైతులకు ఉచితంగా పంపిణీ చేసే ప్రత్యామ్నాయ విత్తనాలు మంగళవారం 200 మందికి 55 క్వింటాలు అందజేసినట్లు వ్యవసాయ అధికారి శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని జంబులదిన్నె, ఓబుళపురం గ్రామాల రైతులకు వీటిని పంపిణీ చేశామన్నారు. దీంతో ప్రత్యామ్నాయ విత్తనాల కోసం ఆ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు వచ్చారన్నారు.

ఎన్టీఆర్ పక్కాగృహాలను వేగవంతం చేయండి

హౌసింగ్ అధికారులతో విప్ యామినీబాల సమీక్ష

బుక్కరాయసముద్రం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ పక్కాగృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ అధికారులుకు విప్ యామినీబాల సూచించారు. మంగళవారం అనంతపురంలోని స్థానిక విప్ కార్యాలయంలో హౌసింగ్ డీఈ, నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన ఏఈలుతో విప్ యామినీబాల హౌసింగ్ నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లు పూర్తి చేశారని , ఎందుకు ఆలస్యం అవుతోందని డీఈ, ఏఈలు మండలాల వారిగా సమీక్షా చేపట్టడం జరిగింది. గత ఏడాది, ఈ ఏడాది మంజూరైన పక్కాగృహాలు ఏ స్టేజ్‌లో ఉన్నాయని, ఎప్పుటి లోగా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. మంజూరైన 2400 పక్కాగృహాలు సెప్టెంబర్ చివరి మాసం కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. అలసత్వం చేయవద్దని ఏఈలకు సూచించా రు. లబ్ధిదారులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు.



అధికారులతో విప్ యామినీబాల సమావేశం

మరుగుదొడ్లు పూర్తిచేయండి

పుట్లూరు : మండలంలోని కడవకల్లులో నిర్మాణంలోఉన్న మరుగుదొడ్లను మంగళవారం ఈఓఆర్‌డీ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను వెంటనే పూర్తిచేయాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. పూర్తయిన వెంటనే బిల్లులు చెల్లిస్తామన్నారు. ఏమైనా సమస్యలుంటే ముందుగా తమకు తెలియచేయాలన్నారు. బిల్లులకు ఎవరైనా డబ్బులు అడిగితే తమకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

గార్లదిన్నె: మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని తహసీల్దార్ గోపాల్‌రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని కేశవాపురంలో తహసీల్దార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఆర్‌డబ్ల్యూఎస్, స్వచ్ఛభారత్, ఎన్‌ఆర్‌జీఎస్ ద్వారా మరుగుదొడ్లు మంజురు చేసిందన్నారు. ఒక్కోక్క మరుగుదొడ్డికి రూ. 15వేలు చొప్పున అందచేస్తారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా నిర్మించుకోవాలని సూచించారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ

శింగనమల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం మందుల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు సక్రమంగా జరుగుతున్నాయా... లేదా.. వైద్యులు సక్రమంగా విధులకు వస్తున్నారా.. లేదా అని విచారణ చేశారు. ఆస్పత్రిలో మరమ్మతులు జరుగుతున్న కారణంగా ఆపరేషన్లు జరగలేదని, త్వరలో పూర్తయిన తరువాత ఆపరేషన్లు జరుగుతాయని డాక్టర్ క్రిష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీ వెంకటేశ్ పాల్గొన్నారు.



ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌ఓ

దోమల నివారణకు మందుల పిచికారి

యల్లనూరు : మండల కేంద్రంలో మంగళవారం దోమల నివారణకు మందులు పిచికారి చేయించినట్లు సర్పంచ్ ఓబులేసు తెలిపారు. పాతపేట కొత్తపేట, బీసీ కాలనీ, మెయిన్ బజార్‌లలో మురికికాలువల్లో లార్వాలను అరికట్టడానికి క్రిమిసంహారక మందును పిచికారి చేశారు. ఆయన వెంట ఈఓఆర్‌డీ శివాజీరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ జబ్బార్ ఉన్నారు.

కొనసాగుతున్న వినాయక విగ్రహాల నిమజ్జనం

శింగనమల: శింగనమల చెరువులో జరుగుతున్న వినాయక నిమజ్జనం మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారు జాము వరకూ నిమజ్జనం కొనసాగుతుంది. అధికారులు శింగనమల చెరువులో నిమజ్జనం కోసం నాలుగు క్రైన్లు ఏర్పాటుచేసి విగ్రహాలను నిమజ్జనం చేయడానికి ఉపయోగించారు. అలాగే విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో 400ఓల్ట్‌తో కరెంట్ సౌకర్యం కల్పించారు. దాదాపు 1200 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. శింగనమల ఆర్యవైశ్య ఆధ్వర్యంలో, అలాగే వైసీపీ శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జ్ జొన్నగడ్డల పద్మావతి ఆధ్వర్యంలో అన్నదానం, వాటర్ ప్యాకెట్లు అందజేశారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం





తాడిపత్రి డిగ్రీ కళాశాలలో, సాధన కోచింగ్ సెంటర్‌లో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిరూరల్ : మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ నారాయణస్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మాట్లాడే అన్ని భాషల్లోకి తెలుగు భాష ముఖ్యమైందన్నారు. ప్రభుత్వం పరిపాలనా వ్యవహారాలన్నీ తెలుగు భాషలో నిర్వహించినపుడే ప్రజలకు పరిపాలన చేరువవుతుందన్నారు. తెలుగు అధ్యాపకులు వంకం భాస్కర్ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారికా భాషోద్యమానికి, సవర భాషకు చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పుల్లారెడ్డి, వెంకటరాముడు, నవనీశ్వర్‌రెడ్డి, రామక్రిష్ణ, మధుబాబు, శ్రీనివాసులు, ప్రదీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్ : దేశభాషలందు మన తెలుగు భాష అమృతం వంటిదని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక క్రిష్ణాపురం జీరో రోడ్డులోని సాధన కోచింగ్ సెంటర్ నందు ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సరస్వతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుర్రప్ప హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సేవాసంస్థ అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీరంగయ్య, కోచింగ్‌సెంటర్ నిర్వాహకులు బాబు, శ్రీనివాసులు, బాలరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్

localguide



తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోట-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-15, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-30, మొటిక్కాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : ఆనందో బ్రహ్మ (సెల్ ఫోన్ :08558222772), లక్ష్మీనారాయణ : జయ జానకీ నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: వీఐపీ2 (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: అర్జున్‌రెడ్డి (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: వివేకం

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.150, స్కిన్‌లెస్ చికెన్ : 170, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 340 హెచ్‌పీ గ్యాస్ : 330

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ప్రజలకు అందుబాటులో ఉండరు.

వినాయక లడ్డూ వేలం



లడ్డుతో వేలందారులు

తాడిపత్రిటౌన్ : సంజీవనగర్‌రోడ్డులో ఉన్న శ్రీగాయత్రి మాత దేవాలయంలో మంగళవారం వినాయక లడ్డూను వేలం వేశారు. వేలంలో పుట్లూరు మండలం మడ్డిపల్లికి చెందిన పెద్దనారాయణరెడ్డి, సుబ్బలక్ష్మిదేవి, రామచంద్రారెడ్డిలు రూ.22,500లకు ఆ లడ్డును దక్కించుకున్నారు. క్రిష్ణాపురం 8వ రోడ్డులో ఆర్గనైజర్లు రంగనాథయాదవ్, సింహా శ్రీరంగల ఆధ్వర్యంలో లడ్డూను వేలం వేశారు. రత్నమ్మ, నందలు రూ.37వేలకు లడ్డును సొంతం చేసుకున్నారు.

రైతు సదస్సు జయప్రదం చేయండి : సీపీఐ

గార్లదిన్నె: ఈ నెల 31న గార్లదిన్నెలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు సదస్సును జయప్రదం చేయాలని శింగనమల నియోజకర్గం సీపీఐ కార్యదర్శి గోపాల్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని గార్లదిన్నె, మర్తాడు, కోటంక, ముకుందాపురం, కొత్తపల్లి, యర్రగుంట్లు, సంజీవపురం తదితర గ్రామాల్లో సీపీఐ నాయకులు పర్యటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణస్వామి, ప్రసాద్, మండల కార్యదర్శి రాజశేఖర్ శెట్టి, రాముడు, రమేష్‌రెడ్డి, వెంకటరాముడు, తిరుపతయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



బాక్స్‌లను పంపిణీ చేస్తున్న హెచ్ఓ శైలజా

బుక్కరాయసముద్రం : రాష్ట్ర ప్రభుత్వం పండ్లతోటల రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానశాఖాధికారి శైలజా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఉద్యానశాఖ కార్యాల యంలో టమోటా రైతులకు సబ్సిడీ కింద మంజూరైన బాక్స్‌లను పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పండ్లతోటలకు సంబంధించి వివిధ పంటలకు అనేక సబ్సిడీ విత్తనాలు, పంటలు ఎరువులతో పాటు అనేక పథకాలను సబ్సిడీ కింద రైతులకు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఎమైన సందేహాలంటే కార్యాలయానికి వచ్చి తెలుసుకోవచ్చని సూచించారు. ఒక టమోటా బాక్స్ రూ.250 అయితే సబ్సిడీ కింద రూ.125లకే పంపిణీ చేసినట్లు తెలిపారు.

శాస్త్రీయ సాగుతో మంచి ఫలితాలు

- జేఎన్టీయూ ఆచార్యులు, మాజీ రిజిస్ట్రార్ హేమ చంద్రారెడ్డి
- రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా సంకల్పంతో సాకారం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పలువురు ప్రముఖులు

బుక్కరాయసముద్రం : రైతులు వ్యవసాయాన్ని మూస ధోరణిలో కాకుండా శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల సలహాలతో సాగు చేయాలని జేఎన్టీయూ ఆచార్యులు, మాజీ రిజిస్ట్రార్ హేమ చంద్రారెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో క్విట్ ఇండియా ఉద్యమం జరిగి 75 సంవత్సరాలైన సందర్భంగా సంకల్పంతో సాకారం అనే కార్యక్ర మాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్యఅతిథులుగా జేఎన్టీయూ ఆచార్యులతో పాటు నంద్యాల వ్యవసాయ పరిశోదన కేంద్రం సహాయ సంచాలకులు గోపాల్‌రెడ్డి, జేడీఏ శ్రీరామమూర్తి, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రవీంద్రానాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ... వ్యవసాయంలో అనేక పెను మార్పులు తీసుకుని రావాల్సిందన్నారు. ఈ రంగంలో శాస్త్రవేత్తలు నూతన పరిశోదనలు చేసి నూతన వంగడాలను రైతులకు అందించా లన్నారు. అప్పుడే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందన్నారు. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ఏటా వేరుశనగ పంట సాగు చేసి నష్ట పోతున్నారన్నారు. ఒక్కసారి పంట మార్పు చేసి రైతులు ప్రయోగం చేయాలన్నారు. సేంద్రీయ ఎరువులు వేయాలని సూచించారు. జేడీఏ శ్రీరామమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులకు సలహాలు అందించడానికి ప్రభుత్వం మండలానికి పది మంది ఎంపీ ఈఓలను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంకల్పంతో సాకారంపై రైతులతో ప్రతిజ్ఞ చేయించా రు. ఈ కార్యక్రమంలో కేవీకే ప్రధాన శాస్త్రవేత్త లక్ష్మిరెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర, శాస్త్రవేత్తలు , నారాయణస్వామి, రాధిక ,మాదవి, జాన్ సుదీర్, , సంపత్ కూమార్, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రీడాకారిణికి సన్మానం



రాధికను సన్మానిస్తున్న దృశ్యం

పుట్లూరు : మండలంలోని కడవకల్లు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి జే రాధికను మంగళవారం అమ్మానాన్న సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సొసైటీ అధ్యక్షుడు సాలవేముల బాబు మాట్లాడుతూ భారత్ తరపున సింగపూర్, చైనా, అమెరికా దేశాలతో మన తెలుగింటి ఆడబిడ్డ ఆడడం గర్వించదగ్గ విషయమన్నారు. పెద్దపప్పూరు మండలానికి చెందిన రాధిక బాలికలకు ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. రాధిక పేరిట ఉన్న జేఆర్ ఇండియా సాఫ్ట్‌బాల్ సెలెబ్రేషన్స్‌లో ఏటా 10 మంది క్రీడాకారులను సన్మానిస్తామన్నారు. ఈ ఆటను ప్రోత్సహించేందుకు కృషిచేస్తామని తెలిపారు. అనంతరం రాధికతో పాటు పలువురు క్రీడాకారులను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, పీఈటీ పక్కీరప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఊతకర్రల పంపిణీ



ఊతకర్రలను అందిస్తున్న భోగతి

యల్లనూరు : మండలంలోని వెన్నపూసపల్లి గ్రామంలో 100 మంది వృద్ధులకు చేతికర్రలను మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ భోగతి నారాయణరెడ్డి అందించారు. గ్రామంలో లక్షుమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు క్రిష్ణారెడ్డి, వారి అన్నదమ్ములు వీటిని అందించినట్లు భోగతి తెలిపారు. వృద్ధులకు ఇలాంటివి ఉచితంగా ఇవ్వడం వారి ఉదార స్వభావానికి నిదర్శనమని తెలిపారు.

ఘనంగా టీడీపీ వేడుకలు



కేట్ కట్‌చేస్తున్న టీడీపీ నాయకులు

పుట్లూరు : నంద్యాలలో టీడీపీ గెలవడంతో మండలంలోని రామలింగాయపల్లిలో మంగళవారం ఆ పార్టీ నాయకులు కేక్ కట్‌చేసి పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. టీడీపీ నాయకుడు శివయ్యనాయుడు మాట్లాడుతూ.. 2019 ఎన్నికలకు నంద్యాల ఉప ఎన్నిక నాంది పలికిందన్నారు. ఊహించని స్థాయిలో మెజార్టీ రావడం అభివృద్ధికి మరోమారు పట్టం కట్టారన్నారు. భారీ మెజార్టీతో గెలుస్తుందని జేసీ సోదరులు ముందే చెప్పారన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా టీడీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, శ్రీరాములు, రామాంజినేయులు, శ్రీనివాసులనాయుడు, దామోదర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తాపడి ఇద్దరికి గాయాలు

పెద్దవడుగూరు : మండలంలోని చింతలచెరువు గ్రామసమీపంలో ఆటో బోల్తాపడిన సంఘటనలో కండ్లగూడూరు గ్రామానికి చెందిన రాజారెడ్డి, రామాంజినేయులు తీవ్రంగా గాయపడ్డారు. పొలంలో టమోటా పంటను సాగుచేసేందుకు చింతలచెరువు గ్రామంలోని ఒక రైతు వద్ద టమోటా నారను తీసుకునేందుకు ఆటోలో వెళుతుండగా అకస్మాత్తుగా కుక్క అడ్డు రావడంతో ఆటో బోల్తాపడింది. గాయపడిన వారిని పెద్దవడుగూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించారు.

పట్టు రాయితీ పంపిణీలో అర్హులకు అన్యాయం


తహసీల్దార్‌తో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

యాడికి : చేనేత కార్మికులకు మంజూ రు చేసే పట్టురాయితీలో అర్హులకు అ న్యాయం జరిగిందని సీపీఐ నాయకులు ఆరోపించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్‌కు వారు అర్హులకు పట్టురాయితీ అందించాలని వినతిపత్రం అందచేశారు. పట్టురాయితీలో గతంలో 200 మంది అనర్హులుగా తీసివేసిన విషయం విదితమే. అయితే ప్రత్యేక అధికారిని నియమించి అనర్హులను తిరిగి విచారణ చేయించారు. విచారణ చేసిన వారు అడ్రస్‌లు కనుక్కోలేక అర్హులైన చేనేత కార్మికులు వలసలు వెళ్లారని సర్వే రిపోర్టు రాసి ఉన్నతాధికారులకు పంపడంతో అర్హులైన చేనేత కార్మికులకు పట్టురాయితీ అందకుండా పోతోందన్నారు. కనుక తిరిగి విచారణ చేయించి అర్హులైన చేనేత కార్మికులకు పట్టురాయితీ అందేలా చూడాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్, నబిరసూల్, ఓబులయ్య, చేనేతకార్మికులు శివశంకర్, శివన్న, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్‌చేసి వేధిస్తున్నాడని ఫిర్యాదు

యాడికి : మండల కేంద్రంలోని లాలెప్పతోట కాలనీకి చెందిన ఓ మహిళకు శేఖర్ అనే ఆకతాయి తరచూ ఫోన్‌చేసి వేధిస్తున్నాడని బాధిత మహిళ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శేఖర్ ప్రతిరోజు ఆ మహిళకు ఫోన్‌చేసి దుర్భాషలాడుతూ వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసిందన్నారు. ఆకతాయి కోసం గాలించగా పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ


బయోమెట్రిక్ ద్వారా విత్తన పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడిపత్రిరూరల్ : స్థానిక వ్యవసా య కార్యాలయంలో మంగళవారం ప్రత్యామ్నాయ విత్తనాలైన పచ్చజొ న్నలు, పెసలు, అలసందలు, ఉలవ లు, కొర్రలు, సజ్జలను వందశాతం సబ్సిడీతో రైతులకు అందిస్తున్నామని ఇన్‌చార్జ్ ఏడీఏ రవీంద్ర తెలిపారు. మంగళవారం నాటికి 374 మంది రైతులు 33.45క్వింటాళ్ల విత్తనాలను తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే బుధవారం జంబులపాడు, తలారిచెరువు, ఊరుచింతల, సీతారామాపురం రెవెన్యూ గ్రామాలతో పాటు ఇంతవరకు తీసుకోని ఇతర గ్రామాల రైతులకు కూడా విత్తనపంపిణీ జరుగుతుందని తెలిపారు.

యూనిఫాం పంపిణీ

పెద్దవడుగూరు : మండలంలోని చిత్రచేడు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూ ల్ కమిటీ వైస్‌చైర్మన్ లక్ష్మిదేవి యూనిఫాం పంపిణీ చేశారు. ప్రభు త్వ బడులకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం దుస్తులు, పుస్తకాలు, నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని సూచించారు. మొత్తం 110మంది విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డేనియల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

శింగనమల: మండలంలో 2016-17 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులు, పింఛన్లు, మరుగుదొడ్ల నిర్మాణాలపై సామాజిక తనిఖీ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. మండలంలోని 18 పంచాయతీల్లో మంగళవారం నుంచి ఉపాధి హామీ పనులు చేసిన కూలీల ఇంటివద్దకు వెళ్ళి విచారణ చేపట్టారు.

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం




ఊరేగింపును ప్రారంభిస్తున్న డీఎస్పీ, తహసీల్దార్, గణనాథుల ఊరేగింపు, రంగులు చల్లుకొంటున్న యువకులు

తాడిపత్రిటౌన్ : పట్టణంలో వినాయక నిమజ్జనం పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య మంగళవారం ఘనంగా జరిగింది. ముందుగా నిమజ్జన కార్యక్రమాన్ని వైయస్సార్ సర్కిల్ వద్ద డీఎస్పీ చిదానందరెడ్డి, తహసీల్దార్ యల్లమ్మ టెంకాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ నాయకులు డీఎస్పీ, తహసీల్దార్, సీఐలను సన్మానించి జ్ఞాపికలను అందచేశారు. దాదాపు 180 విగ్రహాలు పట్టణ పోలీస్‌స్టేషన్ సర్కిల్‌కు చేరుకున్నాయి. అక్కడి నుంచి సీబీ రోడ్డు, మెయిన్‌బజార్, అశోక్‌పిల్లర్, గాంధీకట్టల మీదుగా డప్పుల వాయిద్యాల నడుమ ఊరేగించారు. ఊరేగింపులో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో రేలా రే రేలా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో గాయనీ గాయకులు జానపద గీతాలతో అలరించారు. ఊరేగింపులో పలు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులు అల్పాహారం, వాటర్ ప్యాకెట్లను ఉచితంగా అందించాయి. వివిధ భంగిమల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపును తిలకించేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. భవనాలు, రోడ్ల మధ్య డివైడర్లు ఎక్కి చూసేందుకు ఎగబడ్డారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సీసీ కెమెరాల ద్వారా ఊరేగింపును పోలీసులు పర్యవేక్షించారు.

సిబ్బందితో డీఎస్పీ సమావేశం

ఊరేగింపుకు ముందు ఉదయం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ పోలీసులతో సమావేశమయ్యారు. ఊరేగింపులో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై పోలీసు సిబ్బందికి పలు సూచనలిచ్చారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చేపట్టాలన్నారు.

తాడిపత్రిరూరల్‌లో... మండలంలోని గన్నెవారిపల్లికాలనీలో మంగళవారం సర్పంచ్ చింబిలి వెంకటరమణ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహిం చారు. భక్తులు రంగులు చల్లుకొని బాణా సంచా కాల్చారు. డప్పులతో కాలనీలోని పురవీధుల్లో తిప్పారు. భక్తులు స్వామివారికి టెంకాయలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్లారు.




ఊరేగింపులో జానపద గేయాలు ఆలపిస్తున్న గాయకులు, పోలీసులకు సూచనలిస్తున్న డీఎస్పీ, గన్నెవారిపల్లికాలనీలో ఊరేగింపు

కదరగుట్టపల్లిలో 104 వైద్యసేవలు

పెద్దవడుగూరు : మండలంలోని కదరగుట్టపల్లి గ్రామంలో 104 వైద్యసేవలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులు పంపిణీ చేశారు. గ్రామాలకు వచ్చే 104 వైద్యసేవలను ప్రజలు వినియోగించుకోవాలని వైద్యసిబ్బంది దేవానంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది విజయ్‌కుమార్, జయలక్ష్మి పాల్గొన్నారు.

నోటుపుస్తకాల పంపిణీ

పెద్దపప్పూరు : మండలంలోని పెద్దఎక్కలూరు గ్రామంలో మంగళవారం టీఎన్‌ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాలలో 160మంది విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ మాధవ హాజరయ్యారు. అనంతరం ఆయన విద్యార్థులకు పుస్తకాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, సర్పంచ్ శంకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కుళ్లాయప్ప, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రెడిట్ క్యాంపు ఇంటర్వ్యూలకు విశేష స్పందన

యాడికి : స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో మంగళవారం నిర్వహించిన క్రెడిట్ క్యాంపు ఇంటర్వ్యూలకు పెద్దఎత్తున దరఖాస్తుదారులు హాజరయ్యారు. మొత్తం 101యూనిట్లు ఉండగా, వాటికోసం దాదాపు 800మంది దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. రాయలచెరువు స్టేట్ బ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, చీమలవాగుపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, తాడిపత్రి ఆంధ్రాబ్యాంకు పరిధిలోని వారికి మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. రుణాలు పొందిన లబ్ధిదారులు యూనిట్‌ను స్థాపించి సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ ఇంటర్వ్యూల్లో ఎంపీపీ రంగయ్య, ఎంపీడీఓ యోగానందరెడ్డి, చీమలవాగుపల్లి ఏపీజీబీ ఫీల్డుఆఫీసర్ రమేష్, రాయలచెరువు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఫీల్డుఆఫీసర్ మురళి, ఎస్‌బీఐ ఫీల్డు ఆఫీసర్ శ్రీనివాస రాజు, ఈఓఆర్‌డీ నాగమ్మ, కార్యదర్శులు ధన లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ పురుషోత్తం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు గ్రామం వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రమేష్‌రెడ్డి (40) అనే లారీ ట్రాన్స్‌పోర్ట్ ఓనర్ మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.... రమేష్‌రెడ్డి పని నిమిత్త ద్విచక్ర వాహనంలో గుత్తికి వెళ్ళి వస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనం వెళుతురులో రోడ్డుపై నడిచివెళ్తున్న నారాయణస్వామి అనే వ్యకి కనిపించక అతన్ని ఢీకొన్నాడు. దీంతో ఇరువురికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం వీరిద్దరిని గుత్తి ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రమేష్‌రెడ్డి మృతి చెందాడు. నారాయణస్వామి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ఆస్పత్రికి తరలించారు.